ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**బుధవారము, ఫిబ్రవరి 27, 2002**

**11శా. స. VII స. వాల్యూం -- II సంబరు -- 1**

**శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 8**

*WEDNESDAY, THE 27th FEBRUARY, 2002*

11 L.A. VII S. VOL-- II No. - 1
8 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( ఏడవ సమావేశము : ఏడవరోజు )
## బుధవారము, ఫిబ్రవరి 27, 2002
## సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయసూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. సభాకార్యక్రమము
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

7. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

    1. వరంగల్ జిల్లాలోని కొన్ని దేవాలయాల పునరుద్ధరణకు సంబంధించి
    2. హైదరాబాద్–సికింద్రాబాద్ జంట నగరాలలోని మసీదులను పోలీసు సిబ్బంది తనిఖీ చేయుటను గురించి.

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    రాష్ట్రంలో పట్టణ పేదలకోసం వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన అమలు గురించి

-------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER : Question No. 67 (4321) is postponed at the request of the Member. Now, Question No.4237.

## చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించుట

ప్రశ్న నం **.68(4237)**

SRI NOMULA NARASIMHAIAH (Nakrekal) - Madam Speaker, will the Minister for Handlooms and textiles be pleased to state :

a) the number of the handloom workers who had committed suicides from the past 2 years, for want of employment ; and
b) the steps taken by the Government to prevent the same ?

MINISTER FOR HANDLOOMS AND TEXTILES ( SRI PADALA BHOOMANNA) :
Madam Speaker,

a) 16 suicidal deaths of Handloom Workers were reported from different districts during the past 2 years, due to various reasons.
b) the Government have taen a number of steps to improve the conditions of Handloom Weavers in the State. The details are placed on the Table of the House.(Annesure-1)

అధ్యక్షా, గవర్నమెంట్ రెండు సంవత్సరాల నుంచి బాకీ ఏదైతే వుందో The Government had released an amount of Rs.25.80 crores to clear the backlog dues of the APCO to the primary societies upto 31-3-2001. అంటే ప్రభుత్వం వీవర్స్‌ను ఆదుకొనడానికి షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ మెజర్స్ తీసుకున్నది. దానిలో ఆప్కో రెండుసంవత్సరాల నుంచి ఎదైతే బాకీ వుందో దానిని ప్రైమరీ వీవర్స్ సొసైటీలకు అందించడం జరిగింది. ఇప్పుడయితే మొత్తం వీవర్స్ పేమెంట్ ఎప్పుడూ లేని విధంగా అప్‌డేట్ చేయడం జరిగింది. అదే విధంగా వీవర్స్‌ను ఆదుకొనడానికి మొట్టమొదటిసారిగా The Government have sanctioned Rs.25,000/- old age pension to the weavers. Production orders for Rs.30.00 crores were prepared by APCO and orders were placed with 420 societies for fresh supplies. Orders for Rs.19.66 crores were received so far by APCO from different departments. గ్రాస్ సేల్స్ దీనికి కారణం, గత సంవత్సరంతో పోల్చినట్లయితే 240 శాతం సేల్స్ ఇన్‌క్రీజ్ అయ్యాయి. అదే విధంగా లాంగ్ టెర్మ్ మెజర్‌గా ఇదివరకు అయితే ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జీలు ఎక్కువ, ఆదాయం తక్కువ. ప్రతి సంవత్సరం రూ 6 కోట్లు ఆప్కో నష్టాలతో నడుస్తున్నది. దాని కారణంగా ప్రైమరీ వీవర్స్ కోపరేటివ్ సొసైటీలతో ఏ విధంగా క్లాత్ సరఫరా చేస్తుందో దానిని అమ్ముకొని శాలరీలో ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. కానీ దాన్ని రీస్ట్రక్చర్ చేస్తూ ఆప్కో శాశ్వత మెజర్స్‌గా విఆర్ఎస్ కింద 538 మంది ఎంప్లాయీస్‌ను రూ 11 కోట్లు పెట్టే విధంగా చర్యలు చేపట్టింది. అదే విధంగా ఈ ఆప్కోను రీస్ట్రక్చర్ చేయడానికి రూ. 40.50 కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ కింద దీనదయాల్ హత్‌కర్గ్ ప్రోత్సాహ యోజన క్రింద ప్రొపోజల్స్ పంపడం జరిగింది. ఇప్పటి వరకు ఎప్పుడూ లేని విధంగా ఆప్కో లాభాల దిశలో నడుస్తున్నది. అలాగే సిరిసిల్లాలో మనం చూసినట్లయితే కొన్ని క్రైసిస్ ఏర్పడిన కారణంగా అక్కడ కూడా లాంగ్, షార్ట్ టర్మ్ మెజర్స్ మనం తీసుకొన్నాము. భారత దేశంలో మొట్ట మొదటిసారిగా టారిఫ్ రేట్ పవర్ లూమ్ వర్కర్స్‌ను ఆదుకొనడానికి 87 శాతం పెర్ యూనిట్ చేయడం జరిగింది. అదే విధంగా అక్కడ ఎన్.టి.సి. యూనిట్ తక్కువ ఒక యార్న్ సప్లై చేయడం జరిగింది. అలాగే సిరిసిల్లాలో షార్ట్ టైమ్ మెజర్స్ కింద రేషన్ కార్డులు, విడో పెన్షన్ కార్డులు ఇవ్వడానికి చర్యలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తమకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రశ్నకు సంబంధించి వాస్తవాలను ఒప్పుకొనడానికి సిద్ధంగా లేకపోతే ఎలా? వారి వద్ద లెక్కలు లేకపోతే నా వద్ద వున్నాయి. ఇస్తాను. 16 మంది చచ్చి పోయారని, దానికి వేరు వేరు కారణాలని అన్నారు. ఇది సభను తప్పుదోవ పట్టించడం కాదా? 150 మంది సంవత్సరంన్నర కాలంలో చచ్చిపోవడం జరిగింది. కావాలంటే మీరు సిరిసిల్లా, కరీంనగర్ ఒకసారి తిరిగి వచ్చినట్లయితే తెలుస్తుంది. మంత్రి గారు 'ఎ' ప్రశ్నకు

ఉపాధి లేకపోవడం వల్ల  రెండు సంవత్సరాలోఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందనీ, ఎంతమందని అడితే 16 మంది మాత్రమే వివిధ కారణాల వల్ల అని అంటున్నారు.  ఈ ఆత్మహత్యలు, ప్రభుత్వ విధానాల వైఫల్యం వలన అని ఒప్పుకోవడం లేదు. అలాగే తీసుకునే చర్యల గురించి చెప్పడం లేదు.  ఇది చాలా దయనీయమైన విషయం . ఒక విషయం చెప్పాలి. ప్రాథమిక సంఘం 31.3.2000 వరకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 25 కోట్లు చెల్లించారని అంటున్నారు.  దీనిలో ఒక విషయం నేత కార్మికుల గురించి , వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.  వీరు అమ్మకాలతో  చెల్లించింది రూ. 26 కోట్లు. పైలెట్ ప్రాజెక్ట్ స్కీముకు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిచ్చిందా, మీరు యిచ్చారా తెలియజేయండి. మరొక విషయం – మూడు సంవత్సరాల దాకా బకాయిలు యివ్వనందువల్ల ఏ సంఘాల వద్ద ఖరీదు చేశారో వారు వడ్డీ భారంతో అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మళ్లీ వారు నేత కార్మికులు రంగులు, రసాయనాలు, ఇతర వస్తువులను యివ్వకపోవడం మూలంగా వారు దుస్థితిలో వుండి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం నిజం కాదా?

మరొక విషయం, మీరు చెపుతున్నట్లు ఇప్పటికే 1429 రకాల వస్తువులను మనం దిగుమతి చేసుకుంటే, సుమారుగా 400 ఈ వస్త్రాలకు సంబంధించినవి ఉన్నాయి.  ఈ 400 వస్త్రాలకు సంబంధించి సింథటిక్ , పాలియస్టర్ వస్త్రాలు మరీ చీప్ రేటుకు వస్తున్నాయి. వీటికి దిగుమతి సుంకం లేదు.  ఈ ప్రయత్నం ఏమయినా చేశారా? ఇది నియంత్రించబడితే చేనేత కార్మికుడు నేసినబట్ట కొనడానికి అవకాశం వుంటుంది. అసలు విషయం మరచిపోయారు. అది ఎంత బాధాకరమంటే, మార్కెటింగ్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ యిస్తున్నారు.  దీని విషయం ఎక్కడా చెప్పలేదు. గతంలో ఉన్న దానిని యివ్వడానికి సిద్ధంగా వున్నారా? లేకపోతే ఇప్పటికే దేశ వ్యాప్తంగా 415లో 96 ని ఇప్పటికే మూసి వేశాము.  ఇంకో 90 మూసి వేయడానికి సిద్ధంగా వున్నాయి. వీటిని మనం మూసి వేస్తున్నామా? తమరి ద్వారా అడిగేది మీరు చేపట్టిన చర్యల వల్ల ఆత్మహత్యలు ఆగక పోగా  చేనేత కార్మికులకు పనిదొరకడం లేదు. మీరు పేమెంట్స్ ఇవ్వకపోవడం వల్లనే మీ సొసైటిలు ఆప్కో బట్టను ఇవ్వకపోవడం వల్ల సొసైటీలు మూసి వేయవలసి వస్తోంది. మీ విక్రయశాలలో సరకులు ఏమాత్రం లేవు, మీరు వీటిని మూసి వేయడానికిరంగం సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇది వాస్తవం అవునా కాదా, క్యాటగారికల్‌గా చెప్పమనండి.

శ్రీ పడాల భూమన్న :- అధ్యక్షా, వారి ప్రశ్నలో హ్యాండ్‌లూం వీవర్స్ ఎవరైతే ఉన్నారో వారి ఆత్మహత్యల గురించి అడిగారు.  మొత్తం భారత దేశంలో హ్యాండ్‌లూం వీవర్స్ ఎవరైతే ఉన్నారో వారు పవర్‌లూమ్స్ గుడ్డతో పోటీకి తట్టుకోలేక పోతున్నారు.  అదే విధంగా ఇదివరకటి పవర్‌లూమ్స్‌తో ఇప్పుడు మోడరన్ షటిల్‌లెస్ లూమ్స్, ఎయిర్ జెట్ లూమ్స్ వచ్చాయి దీని నుంచి 8, 10 శాతం ప్రొడక్టివిటీ వస్తున్నది.  ఈ కారణాల వల్ల మొత్తం భారత దేశంలో ఇదే పరిస్థితి వుంది . మీకు ఈ విషయమై తమిళనాడు హ్యాండ్‌లూమ్ మినిస్టర్ గారు చెప్పింది వినిపిస్తాను.

Madam Speaker, in Tamilnadu, the Textiles and Handloom Minister had stated I "am sure that all of you would agree with me that the handloom sector is presently passing through a very critical phase and it is being confronted with acute competition not only from powerlooms and organised mill sector but also from the globalisation of the market. "

ఉ.8.40

శ్రీ పి. భూమన్న:అధ్యక్షా, అదే మాదిరిగా మధ్యప్రదేశ్ టెక్స్‌టైల్ మంత్రిగారు చెప్పింది చదివి వినిపిస్తాను.
మల్టీఫైబర్ అగ్రిమెంటు డిసెంబరు, 2004 నాటితో అంతమవుతుంది.  డబ్ల్యుటిఒ రెజ్యూమ్ అమలులోకి వస్తుంది. దాని కారణంగానే హ్యాండ్‌లూమ్ పోటీని తట్టుకోవాలని ఉద్దేశ్యంతో దూరదృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు లేబర్ ఇన్‌సెంటీవ్ ఒరియంటెడ్ రెడిమేడ్ గార్మెట్సు మీద దృష్టి సారించి ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గుండ్లపోచంపల్లిలో అపెరల్ ఎక్స్‌పోర్టు పార్కును ఒపెన్ చేశారు.  రాష్ట్రంలో మొత్తం 15 ఈ ప్రకారంగా దీర్ఘకాల ప్రణాళికలో

26 లక్షల మందికి ఉపాధి కల్పించే విధంగా వీవర్సుకు ఎక్కువ అవకాశం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. 2000 నేషనల్ టెక్స్‌టైల్ పాలసీ క్రింద గార్మెంట్సు మీద ఎక్కువ శ్రద్ధ వహించాము. 2004 తరువాత పోటీతత్వం పెరుగుతుంది. ఇంటర్‌నేషనల్ మార్కెట్ పోటీ తట్టుకోకపోతే విదేశాల నుంచి వచ్చి మన దగ్గర డంపు అయ్యే అవకాశం ఉన్నది. కాబట్టి దూరదృష్టితో హ్యాండ్‌లూమ్ వీవర్సును ఆదుకొనే విధంగా వారి స్కిల్‌ను డెవలప్‌చేసి పవర్‌లూమ్స్‌ను మోడరనైజ్ చేసే విధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం .హనుమంతరావు(మంగళగిరి) :అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తూ చేనేత కార్మికులు ఈ రెండు సంవత్సరాల నుంచి వారి లెక్కల ప్రకారం చనిపోయిన వారి సంఖ్య 16 మంది అని చెప్పారు. అది వాస్తవం కాదు. చేనేత కార్మికులకు పనిలేక వారికి ఉండేటటువంటి ఇబ్బందులు సంవత్సరాల తరబడి సరైన ఆహారం లేక తినీ, తినక చనిపోతున్న మాట వాస్తవం కాదా? వాళ్లకి పనిలేదు. ప్రభుత్వ సహకారం ఏమాత్రం లేదు . చేనేత కార్మికులకు ప్రతి సంవత్సరం బడ్జెటు కేటాయించినప్పటికి చాలా పరిమితమైన కేటాయింపులు ఆప్కోవారి జీతబత్యాలు వాటికే తప్ప , ఒక్క రూపాయి కూడా చేనేత కార్మికులకు ఉపయోగపడడం లేదు. 25 వేల మంది చేనేత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్సు ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. 25 వేల మందికి రెండు సార్లు మాత్రమే పెన్షన్సు ఇవ్వడం జరిగింది. 6 నెలల నుంచి పెన్షన్సు ఇంతవరకు చెల్లించినటువంటి దాఖలాలు లేవు. గ్రామాల్లో చాలా చోట్ల మా దృష్టికి వచ్చింది. ప్రభుత్వం ఆప్కోలో వీఆర్‌ఎస్ , షో రూమ్సు ఎత్తి వేసిన తరువాత ప్రయిమరీ సొసైటీస్‌లో నిలవ వున్న వస్త్రాలు అమ్ముకోవడం కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చెల్లించినటువంటి డబ్బు, అంతకుముందు చెల్లించవలసిన బకాయిలు, ప్రయిమరీ సొసైటీస్ రంగులు, రసాయినాలు, నూలు తదితరాలు తీసుకున్న తరువాత పని కల్పించలేక సొసీటీస్ అన్నీ కూడా నిర్వీర్యంగా ఉన్న మాట వాస్తవం కాదా? ప్రయివేటు రంగంలో ఉన్న మాస్టర్ వీవర్సు ఇంతవరకు 80 శాతం పని చూపిస్తున్నారు. ఈ నాడు వాళ్ల దగ్గర సరుకు నిలబడిపోయి తయారు అయిన వస్త్రాలు అమ్ముకోలేక కొన్ని కోట్ల రూపాయల సరుకు ప్రయివేటు రంగంలో ఉన్నది. చేనేత పరిశ్రమ వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వాళ్ల ప్రతి రోజు పని దేవులాడుకొనే పరిస్థితి కనిపిస్తావున్నది. చేనేత కార్మికులే కాకుండా ప్రతి ఒక్కరు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం కాదా? చేనేత కార్మికుడు చనిపోయినప్పుడు ఎంఆర్‌ఓ వచ్చి ఈయన వారు రోజుల నాడు బియ్యం తీసుకున్నాడు ఇది ఆకలి చావు కాదని చెబుతున్న మాట వాస్తవం కాదా? చనిపోయినటువంటి వ్యక్తి యొక్క భార్యా పిల్లలు ఏ రకంగా జీవిస్తున్నారో ఒకసారి ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ నాడు ఎమర్జెన్సీ పరిస్థితులలో చేనేత కార్మికుల దగ్గర ఉన్న సరుకును కొనుగోలు చేస్తే కొంత కాలం పాటు వాళ్లకి పని కల్పించడానికి వీలు అవుతుందని మంత్రిగారు పరిశీలన చేసి వాళ్లను ఆదుకోడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారో దయచేసి చెప్పాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం): అధ్యక్షా, గతంలో చీర నేసి అగ్గిపెట్టెలో పెట్టి బ్రిటీష్ రాణికి పంపించారని చెప్పి కథలుగా చెబుతూవుండే వారు. చేనేత కార్మి కులు జీవన పరిస్థితి చాలా దయనీయంగా వున్నది. వృద్ధాప్య పెన్షన్సు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మందికి ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. చీరాల, సిరిసిల్లలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో ఉన్న వారిని ప్రభుత్వంపట్టించుకోవడం లేదు. ఈ నాడు పెరుగుతున్న రేట్లను దృష్టిలో పెట్టుకొని పెన్షను కొంచెము పెంచాలి, పెన్షన్సు సంఖ్యను కూడా పెంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. బండారులంక, పుల్లెటికుర్రు ప్రాంతాలలో కూడా చేనేత కార్మికులు ఉన్నారు వీరిని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ(శ్రీకాకుళం) : అధ్యక్షా, ఆప్కో ప్రాథమిక సొసైటీ నుంచి ప్రొక్యూరు చేయాలని చెప్పి డబ్బులు ఇచ్చారు. ఆర్డర్సు ఇచ్చేటప్పుడు ఆప్కోస్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్సు ప్రయిమరీ సొసైటీస్‌కు ఇవ్వలేదు. తాను తాలుకు పొడవు 1,2 మీటర్సు తక్కువగా వుండి స్పెసిఫిక్ గా లేవు కాబట్టి వారు రిజక్టు చేశారు. జన్మభూమి కార్యక్రమంలో వాళ్లు నన్ను

అడిగితే 1,2 సార్లు కమీషనర్‌గారి దగ్గర సంవత్సరం నుంచి పర్స్యూ చేశాను. డిసిషన్ నేను తీసుకోలేను మంత్రిగారు తేసుకోవాలని చెప్పారు. డిసిషన్ తీసుకుంటారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, చేనేత కార్మికులు గత రెండు సంవత్సరాల నుంచి చనిపోతున్నారు వాటి నివారణకు ఏమి చర్యలు తీసుకుంటారు అంటే నొప్పి ఒక చోట వుంటే మందు ఒక చోట పెట్టినట్లు , నివారణకు ఏమి చర్యలు తీసుకొన్నారు అన్న దానికి స్పష్టంగా చెప్పలేదు. చాలా దయనీయ పరిస్థితిలో చేనేత కార్మికులు ఉన్నారు. వేతనాలు, పెన్షన్సు ఇచ్చే దాంట్లో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికి ఎంతోమంది చనిపోయినప్పటికి వాటి నివారణకు ఏమి చర్యలు తీసుకొన్నది వివరాలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు (బుగ్గారం): అధ్యక్షా, మా కరీంమ్‌నగర్ జిల్లాలో వీవర్సు ఎక్కువగా ఉన్నారు. ప్రత్యేకంగా సిరిసిల్ల ప్రాంతంలో అత్యధికంగా ఉన్నారు. ఆ మధ్య అక్కడ ఆత్మహత్య చేసుకొన్నప్పుడు ఆ ప్రాంతానికి నేను వెళ్లినప్పుడు వాళ్ల పరిస్థితి చూస్తే చాలా దయనీయంగా వున్నది. అక్కడ యజమానికి 100 పవర్ లూమ్స్ వుంటే వీళ్లు అందరూ వెళ్లి లేబర్‌లాగా అక్కడ పనిచేస్తున్నారు. గ్రామాలలో చేనేత వస్త్రాలకు ధర లేనందున ప్రత్యేకంగా బట్ట అమ్మడం లేదు. దానివల్ల లేబరగానే వుండి పోతున్నారు. ఈ మధ్య ప్రభుత్వ పరంగా వృద్ధాప్య పెన్షన్సు ఇచ్చారు అయినా వాళ్ల పరిస్థితి బాగాలేదు. ప్రభుత్వ పరంగా ప్రత్యేకంగా ఆలోచన చేస్తే తప్పా వాళ్లకి గత్యంతరం లేదు. స్పినింగ్ మిల్సులో లేటెస్టు టెక్నాలజీ పెట్టారు అది కూడా నడవడం లేదు. వాళ్ల పరిస్థితి మెరుగుపర్చడానికి ప్రభుత్వ పరంగా ఏమి చర్యలు తీసుకుంటారు వివరంగా చెప్పాలి, అదే విధంగా కరీంమ్‌నగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు, వారి వివరాలు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.
ఉ.8.50

శ్రీ పడాల భూమన్న: గౌరవసభ్యులు ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ 6 నెలలనుండి ఇ వ్వలేదని చెప్పారు. జనవరి 2, 2002 నాడు 6 నెలలనుండి పెండింగ్‌లో ఉన్న ఈ ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ కొరకు రూ.50 లక్షలు రిలీజ్ చేయటం జరిగింది. రూ.75 చాలా తక్కువని, దానిని పెంచాలని గౌరవసభ్యులు చెప్పారు. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. దానిని రూ.250 చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇదివరకే ప్రపోజల్స్ పంపించాము. రూ.250 ఫ్యామిలీ పెన్షన్‌గా ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. 20, 30 సంవత్సరాలనుండి కోఆపరేటివ్ బోర్డ్ క్రింద ఉన్న వీవర్స్‌ను మనం ఆదుకుంటూ వచ్చాము. భారతదేశ స్థాయిలో తీసుకున్నట్లయితే కోఆపరేటివ్ సెక్టార్‌లో 20% నుండి 25% మందిని మాత్రమే ఆదుకోవటం జరుగుతోంది. మొట్టమొదటిసారిగా దీన్‌దయాళ్ హత్కార్గ్ ప్రోత్సాహన్ యోజన స్కీమ్ క్రింద అవుట్‌సైడ్ కోఆపరేటివ్ ఫోల్డ్‌లో ఉన్న వారికి కూడా సహాయం చేయటం కోసం రూ.690 కోట్లతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు 50:50 భాగస్వామ్యంతో వారిని ఆదుకోవటానికి ప్రయత్నిస్తున్నది. ఈ స్కీమ్ ద్వారా అవుట్‌సైడ్ కోఆపరేటివ్ ఫోల్డ్‌లో ఉన్న వీవర్స్‌ను కూడా ఆదుకునేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని మరొకసారి మనవిచేస్తున్నాను. అప్పల సూర్యనారాయణగారు ప్రస్తావించిన సమస్యను పరిశీలించి దానికి సరైన పద్ధతిలో పరిష్కారం కోసం కృషిచేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను వివరంగా అడిగాను. మీరు మూసివేయటంవల్ల బకాయిల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని, అందువల్ల సొసైటీలకు సుమారు రూ.6 కోట్ల మేరకు వడ్డీ పడిందని, బ్యాంకులు వారిని వదిలిపెట్టటంలేదని చెప్పాను. ఆ భారం మోయలేక వారు మీకు బట్ట సప్లై చేయటంలేదు. ఈ విషయంలో మీరు ఏమి ఆలోచించారంటే దానికి సమాధానం లేదు. నేత కార్మికులకు సంబంధించిన దిగుమతులు అనేకరకాలుగా వస్తున్నాయి. వాటిని నియంత్రించటానికి ఏమిచేస్తున్నారు? అందువల్లనే నేత కార్మికులబట్ట అమ్ముడుపోవటంలేదు. కరీంనగర్ జిల్లాలో సుమారు 100 మంది వరకు చనిపోయారు. అందులో సిరిసిల్లలోనే సుమారు 20 మంది ఉన్నారు. ఈ మూడు సబ్జక్ట్స్‌గురించి నేను స్పెసిఫిక్‌గా అడిగాను.

తిన్నది అరగక నేత కార్మికులు చనిపోతున్నట్లు మంత్రిగారు చెబుతుంటే ఏమనాలో నాకు అర్థంకావటంలేదు. తిండి లేక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారుగాని తిన్నది అరగక కాదు. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రాల గురించి మేము అడగలేదు. ఒక ఎ.పి. లెజిస్లేటర్‌గా ఎ.పి.లో జరుగుతున్న ఆత్మహత్యలగురించి ప్రస్తావించి వాటిని ఎట్లా రూపుమాపుతారని అడిగితే సరైన సమాధానం చెప్పకుండా మంత్రిగారు దండకం చదివితే ఎట్లా?

శ్రీ పడాల భూమన్న: అధ్యక్షా, ప్రశ్న హ్యాండ్లూమ్ వీవర్స్‌కు సంబంధించినది. వారు సపరేట్‌గా ఆప్‌టెక్స్ గురించి మాట్లాడారు. ఆప్‌టెక్స్ సపరేట్ ఇష్యూ. ఎందుకంటే ఇది ప్రశ్నా సమయం కాబట్టి పాలసీకి సంబంధించిన విషయాలు మాట్లాడితే సమయం సరిపోదు. దానిని డిబేట్ రూపంలో చర్చించాల్సి ఉన్నది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అటువంటప్పుడు ఆప్కోగురించి ఎందుకు వ్రాశారు?

శ్రీ పడాల భూమన్న: ఆప్‌టెక్స్ గురించి చెప్పాలంటే వారు 90% బోంబే డయింగ్ క్లాత్ తీసుకువెళ్లి అమ్మారు. వారు ఏవిధంగా హ్యాండ్లూమ్ వీవర్స్‌ను ఆదుకున్నారు? 4, 5 సంవత్సరాలనుండిఆప్‌టెక్స్‌వారు మిల్లు క్లాత్ మాత్రమే అమ్మారుగాని హ్యాండ్లూమ్ వీవర్స్‌చే నేయబడిన క్లాత్‌ను అమ్మలేదు. దానివల్ల నష్టం రావటం జరిగింది. రివైవ్ చేయటానికి అవకాశం లేదు కాబట్టి మూసివేస్తున్నాము. గౌరవసభ్యులు నరసింహయ్యగారు ఆప్‌టెక్స్‌గురించి మాట్లాడారు. 4, 5 సంవత్సరాలనుండి ఆప్‌టెక్స్‌వారు 90% మిల్లు క్లాత్ మాత్రమే అమ్మారుగాని హ్యాండ్లూమ్ వీవర్స్‌చే నేయబడిన క్లాత్‌ను అమ్మలేదు. ఏ ఆబ్జక్టివ్ కోసమైతే దీనిని ఏర్పాటుచేశారో ఆ ఆబ్జక్టివ్ ఫుల్‌ఫిల్ చేయటంలో ఇది పూర్తిగా వైఫల్యం చెందింది. అందుకొరకే దీన్‌దయాళ్ హత్కార్గ్ ప్రోత్సాహన్ యోజన స్కీమ్ క్రింద అవుట్‌సైడ్ కోఆపరేటివ్ ఫోల్డ్‌లో ఉన్న వారికి కూడా సహాయం చేయటం కోసం ప్రయత్నిస్తున్నాము. స్టేట్ లెవెల్లో మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ క్రింద ఒక ఫెడరేషన్ ఎస్టాబ్లిష్ చేయాలని సంకల్పించాము. దానిద్వారా అవుట్‌సైడ్ కోఆపరేటివ్ ఫోల్డ్‌లో ఉన్నవారికి రూ.690 కోట్లతో సహాయం అందచేసేవిధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు): మేడమ్, మంత్రిగారు ఇంత బాధ్యతారహితంగా సమాధానం చెప్పటం సరికాదు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా నేడు మన ఆంధ్రరాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు చాలా ఎక్కువ స్థాయిలో జరుగుతున్నాయి. ప్రభుత్వం ముందుకు వచ్చి దానిని వాలంటరీగా ఒప్పుకోవాలి. Question belongs to suicide of handloom weavers. చేనేత కార్మికులకు సంబంధించి అది రాదు, ఇది రాదు అనే అవకాశం లేదు. ఆప్టెక్స్ ఏ ఉద్దేశ్యంతో అయితే నెలకొల్పారో దానికి అనుగుణంగా అది పనిచేయటంలేదంటే అది ఎవరి బాధ్యత? మంత్రిగారి బాధ్యతా, మా బాధ్యతా? మంత్రిగారు ఆవిధంగా సమాధానం చెబుతున్నారంటే ఎంత బాధ్యతారహితంగా వారు సమాధానం చెబుతున్నారో అర్థంచేసుకోవచ్చు. తమిళనాడులో చెప్పిన సమాధానాన్నే మంత్రిగారు ఇక్కడ చదివారు. గత అసెంబ్లీలో కూడా దీనిగురించి అడిగాము. సెంట్రల్ గవర్నమెంట్ నూలు మీద ఇచ్చిన సబ్సిడీలో బాగా ఉపయోగించుకుంటున్న రాష్ట్రం తమిళనాడు. హయ్యస్ట్ చేనేత కార్మికులు మన రాష్ట్రంలో ఉంటున్నప్పటికీ సెంట్రల్ గవర్నమెంట్‌నుండి మనం చాలా తక్కువ సబ్సిడీ తీసుకుంటున్నాము. తమిళనాడు మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని మంత్రిగారు ఈ హౌస్‌లో చదవటం దురదృష్టకరం. హనుమంతరావుగారు మాట్లాడుతూ చేనేత కార్మికుల వద్ద ఉన్న పాత స్టాక్ విషయమై అడిగారు. మంగళగిరిలో 8మంది సూసైడ్ చేసుకున్నారు. వీరికి కాంపెన్‌సేషన్ ఇస్తున్నారా? వీరి కుటుంబాలను ఏవిధంగా ఆదుకుంటారు? సెంట్రల్ గవర్నమెంట్‌నుండి చేనేత కార్మికుల హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ కోసం సబ్సిడీ రిలీజ్ అయినది. మూడు సంవత్సరాలనుండి చేనేత కార్మికులకు వర్క్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఆ డబ్బును ఖజానలో పెట్టి వీరు వాడుకుంటున్నారు. చేనేత కార్మికులు వారివద్దనున్న కొద్దోగొప్పో డబ్బును పుస్తెలతో సహా ఖర్చుపెట్టుకున్నారు. కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన సబ్సిడీ ఎంత? ఎంత రిలీజ్ చేశారు? రిలీజ్ చేయకపోతే ఎప్పటిలోగా రిలీజ్

చేస్తారు? ఆత్మహత్యలు చేసుకున్నవారి కుటుంబాలను ఏరకంగా ఆదుకుంటారు? ఇకముందు ఆత్మహత్యలు జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారు? పాత స్టాక్‌ను కొనుగోలు చేపించటానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు?
ఉ.9.00

డా.ఎమ్.ఎస్.పార్థసారధి (కదిరి): అధ్యక్షా ముఖ్యంగా ఈసూయిసైడ్స్ ఆపడానికి వారికి తగిన ఉపాధి కల్పించడమొక్కటే మార్గం. పదకొండు రకాల వస్త్రాలను యంత్ర పరికరాలపై నేయకూడదని కేంద్ర నిర్ణయం వుంది. కాని అది మన రాష్ట్రంలో సరిగా అమలు కావడం లేదు. ఈ విషయమై ఆఫీసర్లను ఎంక్వైరీకి పంపించారు, వారు రిపోర్టు సరిగా నివేదించనందున సరైన నిర్ణయం జరగలేదు. కాబట్టి దాని కోసం ప్రత్యేకమైన టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేసి పదకొండు రకాల వస్త్రాలను యంత్ర పరికరాలపై నేయకుండా వుంటే కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి దొరుకుతుంది. కాబట్టి దీనిపై చర్య తీసుకుంటారా?

డా. జి.ఉమ(తెనాలి): అధ్యక్షా, ఈ సూయిసైడ్స్ జరగడానికి ప్రధాన కారణం ఉపాధి కల్పన లేకపోవడమే. కాబట్టి చేనేత కార్మికులకు ఉపాధి కల్పన ప్రాధాన్యత సంతరించుకున్న అంశం. మా గుంటూరు జిల్లాలో కూడా చేనేత కార్మికులు అధిక సంఖ్యలో వున్నారు. తెనాలి, రేపల్లె, మంగళగిరి ప్రాంతాలలో వీరు ఎక్కువగా వున్నారు. ఈ ఎపారెల్ పార్కుల ద్వారా పేద మహిళలకు ట్రెయినింగ్ ఇస్తామంటున్నారు కాబట్టి అటువంటి పార్కులను అక్కడ కూడా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

శ్రీనోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ఒకే ఒక విషయం స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఈ ప్రొక్యూర్‌మెంటుకు సంబంధించి 1993-94లో రూ. 125.7కోట్లు వుంటే అది 2000-2001కు రూ. 6.36కోట్లు మాత్రమే వుందంటే ఈ గొప్పతనాన్ని ఏవిధంగా చెప్పుకుంటారు? సిరిసిల్లలో 50మంది, దుబ్బాకలో 24మంది, నల్గొండలో 22 మంది, గుంటూరులో 24మంది, ప్రకాశం ఇతర జిల్లాల్లో 30 మంది కార్మికులు చనిపోయారు. వీరంతా చేనేత కార్మికులా, కాదా? వీరంతా ఆత్మహత్యలు చేసుకున్నారా? లేదా? చెప్ప మనండి.

డా. ఎం . తిప్పేస్వామి(పలమనేరు): మేడమ్ స్పీకర్, ఈ చేనేత కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలోని రేణిగుంట, పలమనేరు, నగరి, పుత్తూరు ప్రాంతాలలోని చేనేత కార్మికులు అటు సరైన ఉపాధి లేక, ఇటు ప్రభుత్వం నుంచి సహాయం లేక ప్రక్కన వున్న రాష్ట్రాలలో వ్యవసాయ కూలీలుగా పని చేయడానికి వలస పోతున్నారు, కాబట్టి ప్రభుత్వం వారికి సహాయం చేయాలి. మంత్రిగారు ఈ ప్రాథమిక సంఘాలకు 31.3.2001 వరకు రూ.25.80కోట్లు అందించామని చెప్పారు. కాని ఆ డబ్బు ఇంతవరకు అందలేదు. 1.4.2001 నుంచి 31.1.2002 వరకు ఈ ప్రాథమిక సంఘాలకు ఎంత డబ్బు ఇచ్చారు? ఈ డబ్బు రిలీజ్ అయిందా? లేదా? అదేవిధంగా ఈ చేనేత సంఘాలకు సంబంధించి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించారన్నారు. .......

మేడమ్ స్పీకర్: మీరు ఒకవేళ డీటెయిల్డ్‌గా డిస్కస్ చేయాలనుకుంటే వేరే ఫార్మ్‌లో రండి, ఇప్పటికే అర గంట అయిపోయింది. మొదటి ప్రశ్న కూడా పూర్తి కాలేదు, ఇంకా తొమ్మిది ప్రశ్నలు వున్నాయి. మరి వాటిని ఏమి చేయాలంటారు?

డా.ఎం . తిప్పేస్వామి: మేడమ్ స్పీకర్, ఈ మంత్రివర్గ ఉపసంఘం ఏమి రికమెండ్ చేసింది? వాటిని అమలు చేస్తారా? లేదా?

శ్రీ పడాల భూమన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు తమిళనాడులో ఎక్కువ సబ్సిడీని ఉపయోగించారని చెప్పారు. మన డెవలప్‌మెంటల్ స్కీమ్సు, ప్రాజెక్టు ప్యాకేజీలను ఒకసారి చూస్తే గత ఏడు సంవత్సరాలలో రూ. 21.68కోట్లు ,తమిళనాడు రూ. 11.70కోట్లు ఖర్చు పెట్టారు. అదేవిధంగా హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంటు సెక్టార్లు గాని, ప్రాజక్టు డైయింగ్ యూనిట్స్ గాని ఆంధ్రప్రదేశ్‌లో రూ. 18కోట్లు చేస్తే తమిళనాడులో రూ. 19కోట్లు అంటే కేవలం రూ.1కోటి మాత్రం ఎక్కువ చేశారు. ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ వీవర్స్ సెక్టారుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రూ. 6.16లక్షలు, తమిళనాడు రూ. 11 లక్షలు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో, దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా, మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిగారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. Andhra Prdadesh at a gist data based analysis ప్రకారం 1983లో మన రాష్ట్రంలో 3.24లక్షల కోఆపరేటివ్ ఫోల్డ్ వీవర్స్, 2.5లక్షల అవుట్‌సైడ్ ఫోల్డ్ వీవర్స్ కలసి టోటల్‌గా 5.29లక్షల మంది వున్నారు. 1990లో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడు హ్యాండ్‌లూమ్ వీవర్స్ మొత్తం మూడు లక్షలలో దాదాపు రెండు లక్షల మందికి కుదింపబడ్డారు. అదే విధంగా ఇంకొక రెండు లక్షల మంది వృత్తిని విడిచిపెట్టి పోయారు. 1990 నుంచి ఇప్పటికి కోఆపరేటివ్ ఫోల్డ్‌లోకాని , అవుట్‌సైడ్ కోఆపరేటివ్ ఫోల్డ్‌లో గాని 2.12 లక్షల మంది మాత్రమే వున్నారు. హ్యాండ్‌లూమ్ వీవర్స్ అయిదు లక్షల మందికి గాను రెండు లక్షల మంది మాత్రమే ఉండడానికి కారణం గత ప్రభుత్వాలు అవకాశాలు కల్పించలేకపోయినందు వల్ల ఆ వృత్తిని విడిచిపెట్టేశారు. 1990-91ని blackest year for handloom weavers అని చెప్పవచ్చును. కృష్ణ, ప్రకాశం జిల్లాల్లో 150 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రిగారు multi fibre agreement అంతమై, 2004 తర్వాత డబ్ల్యుటిఓ అమలులోకి వస్తుంది కాబట్టి ఈ 11 ఆర్టికల్స్‌ను హ్యాండ్‌లూమ్‌లో నేయకుండా యంత్ర పరికరాలతో నేయవలసి వస్తుంది. గౌరవ సభ్యులు పార్థసారధిగారు చెప్పినట్లు ఈ 11 ఆర్టికల్స్‌ను ఎవ్వరూ కాపీ కొట్టకుండా, ఎవ్వరూ ప్రొడ్యూస్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మన దగ్గర 43వేల పవర్‌లూమ్స్ వుంటే, ప్రక్కన వున్న మహారాష్ట్రలో 7.50 లక్షలున్నాయి. దాదాపు మనతో జనాభాలో సమానంగా వున్న తమిళనాడు 3.50లక్షల పవర్‌లూమ్స్ వున్నాయి. హ్యాండ్‌లూమ్‌లో తయారుచేసిన వస్త్రమైనా ప్రాసెస్ చేసిన తర్వాత ఇంచుమించు పవర్‌లూమ్ బట్టతో సమానంగా వుంటుంది. అది పవర్‌లూమ్‌తో చేసిందా, హ్యాండ్‌లూమ్‌తో చేసిందా? అన్నది గుర్తు పట్టడం అసాధ్యం . 2004 తర్వాత డబ్ల్యుటిఓ అమలులోకి వస్తుంది కాబట్టి ఈ వస్త్రాలు విదేశాల నుంచి విరివిగా దిగుమతి అయ్యే అవకాశం వుంటుంది. అప్పుడు ఆ వస్త్రాల పోటీకి ఈ హ్యాండ్‌లూమ్స్ తట్టుకునే విధంగా మనం కూడా రెడీమేడ్ గార్మెంట్సుకు పోతున్నాం .

ఉ.9.10

రెడీమేడ్ గార్మెంట్సులో వీవర్స్‌కు ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇస్తూ వారికి ఉపాధి కల్పించే విధంగా, రాష్ట్రంలో 26 లక్షల మందికి ఉపాధి కల్పించే విధంగా అపారెల్ పార్కులను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వింటుంటే చాలా బాధగా వుంది. ఈరోజు అసెంబ్లీలో ఇచ్చిన సమాధానంలో 'Gross Sales of APCO in the three quarters of 2001-02 (April-December, 2001) marked a significant increase of 140% over the corresponding period of last year (Gross sales of Rs.28.03 crores in the three quarters of this year, as against Rs.11.65 crores last year.' గ్రాస్ సేల్స్ రూ. 28కోట్లని అంటారు. అధ్యక్షా, 1994-95లో ఆప్కో టర్నోవర్ రూ. 128కోట్లు. పోయిన సంవత్సరం ఆప్కో టర్నోవర్ రూ. 11.60కోట్లయితే ఈ సంవత్సరం దాని టర్నోవర్ రూ. 28కోట్లు వుందని, ఇది 140శాతం పెరుగుదల అని అంటారు. 1994-95లో ఆప్కో టర్నోవర్ రూ. 140కోట్లుంటే దాన్ని పోయిన సంవత్సరం రూ. 11.60కోట్లకు తగ్గించిన ఘనకీర్తి వీరిది. టర్నోవర్ రూ. 11.60 కోట్ల నుంచి రూ. 28కోట్లకు పెంచి 140శాతం పెంచామని వ్రాసుకున్నారు. ఇది న్యాయమా? అని

అడుగుతున్నాను. సమస్య ఎక్కడ వుంది, దాన్ని ఏవిధంగా పరిష్కారం చేయాలనే ఆలోచన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుందో లేదో తెలియజేయాలని కోరుతున్నాను. ఇంత నిస్సిగ్గుగా సభలో ఈ స్టేట్‌మెంటు పెట్టడం చాలా తప్పు. చేనేత కార్మికులకు ఇంత కంటె మేలైన ఉపాధి కల్పించే కార్యక్రమాలు ఏమైనా వుంటే చేయండి, we welcome it. అపెరెల్ పార్కులు, మరొకటి గాని పెట్టి, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌లో ఉపాధి కల్పించి ఈరోజు చేనేత కార్మికులు సంపాదిస్తున్న ఆదాయం కంటె మేలైన ఆదాయాలు వచ్చే విధంగా చేయగలిగినట్లయితే మేము దాన్ని స్వాగతిస్తాం . ఆవిధంగా జరగాలని కోరుకుంటున్నాం . సమస్యల్లా వాళ్లకు ప్రత్యామ్నాయ ఆదాయం వచ్చే లోపలే వాళ్లకున్న ఆదాయ వనరులు తీసేసి వాళ్లు బ్రతకడానికి అవకాశమే లేకుండా, వాళ్లు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణమవుతోంది ఈ ప్రభుత్వమన్నది మా బాధ .

1994-95లో ఆప్కో టర్నోవర్ రూ. 128కోట్లయితే, ఇంతకుముందు తమిళనాడు గురించి చెప్పారు కాబట్టి, అదే సంవత్సరంలో తమిళనాడు ఆప్కో టర్నోవర్ రూ. 120కోట్లే . అయితే ఈరోజు తమిళనాడు ఆప్కో టర్నోవర్ రూ. 280కోట్లు వుంది. అంటే రూ. 280కోట్లకు సరిపడ ఆప్కో వస్త్రాన్ని చేనేత కార్మికుల దగ్గర నేత నేయించి, కొని దాన్ని మళ్లీ రిబేటుకు మార్కెటింగులో ప్రజలకు అమ్ముతున్నారు. ఇక్కడేమో ఆప్కో షోరూములను మూసేస్తున్నారు. విఆర్ఎస్ పెట్టి ఉద్యోగులను, కార్మికులను రెట్రెంచ్ చేస్తున్నారు. ఇక వాళ్లు ఏవిధంగా బ్రతకగలుగుతారో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. మొత్తం మీద అసలు చేయవలసిందేమంటే, చేనేత కార్మికులకు నూలును తక్కువ రేట్లకు సప్లై చేయాలి, వాళ్లతో బట్ట నేయించే ఏర్పాట్లు చేయాలి, ఆ నేసిన బట్టను ఆప్కో కొనాలి. అవసరమైన మేరకు ఆప్కోకు సబ్సిడీలు ఇచ్చి కొన్న బట్టను రిబేటు ఇస్తూ మార్కెట్‌లో ప్రజలకు అమ్మాలి. మొత్తం మీద చేనేత కార్మికులను బ్రతికించే ఏర్పాట్లు చేయాలి. ఈవిధంగా ప్రభుత్వం చేస్తుందా? లేదా? తెలియజేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇటీవల నేను హిందూపూర్ ప్రాంతానికి వెళితే, అక్కడ చేనేత కార్మికులు ఇళ్లలో కేవలం ఒక బల్బును మాత్రమే వాడుతున్న విషయాన్ని గమనించడం జరిగింది. అయితే ఆ ఒక్క బల్బుకు సంబంధించిన కరెంటు బిల్లులను కూడా కట్టలేని ఇబ్బందికరమైన పరిస్థితి వుంది, ముప్పై, యాభై యూనిట్ల వరకు వినియోగం జరుగుతోంది, ఆమేరకు తమకు ఫ్రీగా కరెంటును ఇవ్వాలని అడుగుతున్నారు. Free power to the extent of one bulb i.e. 30 to 50 units, కనీసం ఆ మేరకైనా ఇవ్వగలుగుతారా? లేదా?

అధ్యక్షా, ఇక రెండవది చేనేత కార్మికులకు ఇన్సూరెన్స్ కవరేజ్ గురించి . కేంద్ర ప్రభుత్వం ఒక ఇన్సూరెన్స్ స్కీమును అమలు చేస్తోంది. ఈ చేనేత కార్మికులు ఎప్పుడూ మగ్గం దగ్గర చాలా ఎక్కువగా వుంటారు కాబట్టి వారికి శ్వాసకోశ సంబంధమైన జబ్బులు, టి.బి. ల లాంటివి వస్తుంటాయి, అటువంటి జబ్బులు వస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.3కోట్లు రిలీజ్ చేసింది. అయితే దానికి సమానమైన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ రిలీజ్ చేయలేదు. దీనికి సంబంధించిన కమీషనర్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాసినా ఎటువంటి స్పందన లేదు, ఇప్పటికైనా ఆ మొత్తాన్ని ఇస్తారా? ఆప్కో టర్నోవర్‌ను తమిళనాడు లెవెల్‌కు తీసుకరావడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? తమిళనాడు ఆప్కో టర్నోవర్ రూ. 280కోట్లయితే మన రాష్ట్ర ఆప్కో టర్నోవర్ రూ. 30కోట్లని చాలా గర్వంగా చెప్పుకుంటున్నారు. మీ ఆలోచనా విధానానికి ఏమి మాట్లాడాలో నాకు అర్థం కావడం లేదు. అవసరమైన మేరకు గతంలో ఏవిధంగా నైతే చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా రిబేటు మీద, తక్కువ రేట్లకు అమ్మించే ఏర్పాట్లు చేయబడ్డావో, అటువంటి స్కీమును కొనసాగిస్తారా? చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోకుండా వుండేందుకు ఇంకా ఏవైనా కార్యక్రమాలు చేపట్టగలుగుతారా? లేదా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పడాల భూమన్నః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, 93-94లోగాని, 92-93లో గాని ఆప్కో సేల్స్ రూ. 120కోట్లని చెప్పారు. నిజమే, అప్పుడు రూ. 120కోట్లు వుండేది. అప్పుడు చేనేత క్లాత్‌ను అమ్మే స్కీము వుండేది.

అయితే 1993-94లో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ చేనేత క్లాత్ స్కీమును డిస్‌కంటిన్యూ చేసి క్లోజ్ చేసిన తర్వాత.. .. .. ..

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఇది సీరియస్‌గా గమనించవలసిన విషయం . రూ. 120కోట్లు అప్పుడు సేల్స్ వుందని చెబుతున్నారు, అయితే ఎవరిని ఉద్ధరించారని అడుగుతున్నాను. ఏ వీవర్స్ అయితే 180 రోజుల కంటె ఎక్కువ పని చేస్తారో, ఎవరికైతే యాభై శాతం కంటె ఎక్కువ ఆదాయం ఈ వీవింగ్ ద్వారా వస్తుందో వాళ్లను thrift fund స్కీములో చేర్పించడం జరుగుతుంది. అయితే మూడు లక్షల మంది వీవర్స్ వుంటే కేవలం 25వేల మందినే thrift fund scheme క్రింద ఆనాడు మీరు చేర్చగలిగారు. ఎంతో మందికి ఈ స్కీము ద్వారా లబ్ధి చేకూరే అవకాశం వున్నప్పటికీ చాలా తక్కువ మందిని మాత్రమే ఈ స్కీములో చేర్పించారు. ఎంతమంది వీవర్స్‌కు ఉపయోగపడే విధంగా మీరు కార్యకలాపాలు చేపట్టారని అడుగుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను కొత్త విషయాలు చెప్పడం లేదు, పాత విషయాలనే చెబుతున్నాను. ప్రతిపక్షనాయకులు ఈవిషయాన్ని రెయిజ్ చేశారు కాబట్టే ఈ విషయం చెబుతున్నాను. హ్యాండ్‌లూమ్ క్లాత్ స్కీమును ఏవిధంగా దురుపయోగం చేశారు, ఎన్ని అవకతవకలు చేశారో ఒక సెంటెన్స్ చదివి వినిపిస్తాను. Handlooms for long have been the largest producer of cotton fabrics more than mills. In 1987 the loomage was 96.5% in Handlooms, 3.3% in Powerlooms and the rest is mills. The quantity of fabrics output - what I would like to say here is - the quantity sold has no relationship to output as a part of the powerloom output is passed on as handloom output which was confirmed in a study. హ్యాండ్‌లూమ్ క్లాత్ 6.46లక్షల మీటర్లు ఉత్పత్తి అయితే అమ్మింది 9లక్షల మీటర్లు. 1990 - 91లో ఎవరున్నారు అధికారంలో? ఎక్కడ ఇర్రెగ్యులారిటీస్ చోటు చేసుకున్నా, కరప్షన్ జరిగినా వెంటనే చర్యలు తీసుకుంటున్నాం . ఇది కంటిన్యుయస్ ప్రాసెస్. అవకతవకలు ఎవరి పీరియడ్‌లో జరిగినా తప్పే. జరుగుతున్న చేనేత కార్మికుల ఆత్మహత్యలకు పరిష్కారం ఏమంటే వారికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించాలి, ఆవిధంగా కల్పించడానికి రెడీమేడ్ గార్మెంట్స్ తయారు చేసే సంస్థలను, అపెరెల్ పార్కులను ఓపెన్ చేస్తున్నాం . ప్రతిపక్ష నాయకులకు మనవి చేసేదేమంటే, గుండ్ల పోచంపల్లిలో అపెరెల్ పార్కును ఓపెన్ చేశాం, దీనివల్ల ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. అక్కడ 30వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అదే మాదిరిగా 2005 సంవత్సరం నాటికి రాష్ట్రంలో మరో అయిదు అపారెల్ పార్కులు ఓపెన్ చేసి దాదాపు ఎనిమిది లక్షల మంది హ్యాడ్‌లూమ్ వీవర్స్‌కు, మహిళలకు ప్రత్యేకంగా ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సెంట్రల్ గవర్నమెంటు 2000 సంవత్సరంలో రెడీమేడ్ గార్మెంట్సును స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ స్టేటస్ నుంచి డీరిజర్వ్ చేసి దానికి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ విషయాన్ని చాలా దూరదృష్టితో ఆలోచించి మా ప్రభుత్వం 1991 లోనే గుండ్ల పోచంపల్లిలో అపెరెల్ పార్కును స్టార్ట్ చేయడానికి చర్యలు చేపట్టి ంది, ఆవిధంగా ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు నుంచి అంతరాయం)

ఉ.9.20

మేడమ్ స్పీకర్: ఇప్పటికే ఈ క్వశ్చన్‌పై మనం 45 నిమిషాలు డిస్‌కస్ చేశాం . What about the remaining questions? If you come in another form, I will allow. If you want to discuss this matter in detail, please come in another form, then I will allow you.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు ఏమి సమాధానం చెబుతున్నారో మాకు అర్థం కావడం లేదు. మా బాధను అర్థం చేసుకోండి అధ్యక్షా.

Madam Speaker: నర్సింహయ్యగారూ, మీ బాధను నేను అర్థం చేసుకున్నాను, కాని మిగతా క్వశ్చన్స్ విషయం ఏమిటి? If you come in another form, I will allow you to discuss it. Please, co-operate with the Chair.

శ్రీ ఎం . హనుమంతరావుః అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో, చేనేత కార్మికులను కాపాడడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటారో మంత్రిగారు చెప్పమనండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే వుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, అసెంబ్లీ అత్యున్నతమైన, ప్రధానమైన వేదిక. ఈ విషయం గురించి ఇక్కడ కాకపోతే ఎక్కడ చర్చిస్తాం . మంత్రిగారు చేనేత కార్మికుల ఆత్మహత్యలగురించి చెప్పకుండా వేరే విషయాలు చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారు ఇచ్చిన సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోతే వేరే ఫార్మ్‌లో రండి, తప్పకుండా ఎలౌ చేస్తాను.

శ్రీ ఎం. హనుమంతరావుః ప్రస్తుతం వున్న దుర్భరమైన పరిస్థితుల నుంచి చేనేత కార్మికులను ఏవిధంగా కాపాడుతారు? చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. 232 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఈ ఆత్మహత్యల పరంపం ఇంకా కొనసాగాల్సిందేనా? వారిని ఆదుకునే పరిస్థితి వుందా? లేదా?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారిని ప్రాపర్ ఆన్సర్ ఇవ్వమనండి. మా బాధ అర్థం చేసుకోండి, ప్రజల బాధలను అర్థం చేసుకోండి.

మేడమ్ స్పీకర్ః నరసింహయ్యగారూ, నీ బాధను అర్థం చేసుకున్నాను, అయితే ఇప్పటికే 45, 50 నిమిషాలు ఈ క్వశ్చన్ పై చర్చించాం, ఇక అయిదు నిమిషాలు మాత్రమే వుంది. మిగతా క్వశ్చన్స్ సంగతేమిటి? దయచేసి ఛైర్‌తో సహకరించండి.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ఇది చాలా ప్రధాన మైన విషయం . వివరంగా చర్చించాల్సిన అవసరం వుంది, దయచేసి ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి.

MADAM SPEAKER: I will postpone it. Postponed at the request of the Member. రాజశేఖర్ రెడ్డిగారూ, మీరేమి మాట్లాడతారు? క్వశ్చన్ నరసింహయ్య గారిది. వారేమో పోస్ట్‌పోన్ చేయమంటున్నారు, I postponed it.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః Madam, please allow us to register our protest. The proof of pudding lies in eating. ఏదేమైనా ఈ ప్రభుత్వం చెప్పిన చర్యల వల్ల పరిస్థితి పరిష్కారం కావడం లేదు. చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. ఎంత గట్టిగా అడిగినా, ఆప్కోకు సంబంధించిన టర్నోవర్, ఆప్కోకు సంబంధించిన కొనుగోళ్లు,

అమ్మకాలు తమిళనాడు ఆప్కో లెవెల్‌కు తీసుకొస్తారా? లేదా? అంటే ప్రభుత్వం దగ్గర జవాబు లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి తమిళనాడు తెచ్చుకోగలిగినంత సబ్సిడీ తెచ్చుకొంటారా? లేదా? అంటే దానికి ఈ ప్రభుత్వం దగ్గర జవాబు లేదు. ఇన్ని రకాలుగా చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, ఈప్రభుత్వం దగ్గర జవాబు లేదు కాబట్టి, ఈ ప్రభుత్వ నిర్లిప్త వైఖరికి మా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాం, నిరసన వ్యక్తం చేస్తున్నాం .

## విశ్వ విద్యాలయాలలో ట్యూషన్ ఫీజు, హాస్టలు వసతి చార్జీల పెంపు

ప్రశ్న నెం.69 (3968)

**సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, జి. చిన్నారెడ్డి, ఎస్. కిరణ్‌కుమార్ రెడ్డి, ఎం . బుద్ధప్రసాద్, డి. ప్రసాదరావు –** గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. విద్యాశాఖ వచ్చే విద్యా సంవత్సరం నుండి ట్యూషన్ ఫీజు, హాస్టలు వసతి ఛార్జీలు మున్నగు వాటిని 10 శాతం పెంచవలసిందిగా విశ్వవిద్యాలయాలను కోరిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే అందుకు గల కారణం ఏమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి(శ్రీ కరణం రామచంద్రరావు):**

అ. అవునండీ. తప్పనిసరిగా పెంచాల్సిన అవసరం లేదు. వనరుల పరిస్థితిని, పెరుగుతున్న ధరలను సమీక్షించి కనీసం పది శాతం మేరకు ఫీజును పెంచేందుకు చర్యలు తీసుకోవలసిందిగా విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లను కోరడమైంది. హాస్టలు వసతి ఛార్జీలు పెంచవలసిందిగా ప్రభుత్వం ఎట్టి ఉత్తర్వులు జారీ చేయలేదు.
ఆ. వినియోగ సామగ్రి, ఇతర అంశాల ధరలు పెరుగుతున్నందున విశ్వవిద్యాలయాలపై పడే భారాన్ని తగ్గించడానికి ఈవిధంగా కోరడం జరిగింది.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్నటువంటి 13 విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్‌లర్స్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి గ్రాంట్సు సరిపోవడం లేదు, ట్యూషన్ ఫీజులను కనీసం పది శాతం పెంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆవిధంగా పెంచడానికి ప్రభుత్వం కూడా అనుమతినిచ్చింది. మంత్రిగారు సమాధానం చెబుతూ, పెంచాం కాని కంపల్సరీ కాదని అంటే దానికి అర్థం ఏమిటో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఒక ప్రక్క ట్యూషన్ ఫీజును పదిశాతం పెంచాలని అనుమతిస్తూ, ఈనాడు విశ్వ విద్యాలయాల్లో 40శాతం వరకు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా వుంటే వాటిని భర్తీ చేయడానికి మాత్రం ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు. దాదాపు రూ. 260కోట్లు ఈ సాలరీస్‌కనీ, డియర్‌నెస్ అలవెన్స్‌కనీ కేటాయిస్తే, 40శాతం పోస్టులు ఖాళీగా వున్నాయి కాబట్టి ఆ మొత్తం ఎమౌంటులో డబ్బులు మిగిలిపోతున్నాయి. ఈ పదిశాతం ట్యూషన్ ఫీజు పెంచడం వల్ల దాదాపు వంద కోట్ల రూపాయలు అదనంగా యూనివర్సిటీలకు ఆదాయం రాబోతోంది. ప్రస్తుతం వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకుని ఫీజులను పెంచడానికి ఇచ్చిన అనుమతిని వాపసు తీసుకోవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను. ఫీజులను పెంచడానికి ప్రధాన కారణమేమని అడిగితే వైస్ ఛాన్స్‌లర్స్ చెప్పిందేమంటే, ఈనాడు వాటర్ ట్యాక్స్, కరెంటు ఛార్జీలు విపరీతంగా పెరిగాయి, అందువల్ల పెంచవలసిన అగత్యం ఏర్పడిందని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ వాటర్ గాని, ఎలక్ట్రిసిటీ గాని

యూనివర్సిటీలకు సబ్సిడీ రేట్లపై ఇవ్వాలని, పదిశాతం వరకు ఫీజులను పెంచాలని ఇచ్చిన అనుమతిని విత్‌డ్రా చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఖాళీగా వున్న ఈ 40శాతం పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలి.

ఈనాడు సోషల్ వెల్ఫేర్ క్రింద ఎస్.సి., ఎస్.టి. స్టూడెంట్స్‌కు మెస్ బిల్లుకు సంబంధించి నెలకు రూ. 600లు ప్రభుత్వం ఇస్తోంది. పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో వుంచుకుని మెస్ బిల్లు రూ. 600 కంటె ఎక్కువ వస్తే గతంలో వుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డిఫరెన్షియల్ ఎమౌంటును అకాడమిక్ ఇయర్ లోపల అడ్జస్ట్ చేయడాన్ని అమలు చేసింది. కాని ఈనాడు కొన్ని చోట్ల ఈ డిఫరెన్షియల్ ఎమౌంటును కట్టలేని ఎస్.సి., ఎస్.టి. స్టూడెంట్సును పరీక్షలకు కూర్చోవడానికి అనుమతించడం లేదు. కాబట్టి దీని విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ. 9.30

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు): మేడమ్ స్పీకర్, ప్రైవేట్, గవర్నమెంట్ కాలేజీలకు రెండింటికీ ఫీజులు ఇంక్రీజ్ చెయ్యడానికి అడిగారా? హాస్టల్ ఎకామ్‌డేషన్ ఛార్జిలను పెంచడం లేదని అన్నారు. దానిలో మెస్ ఛార్జిలు కూడా కలిసి ఉన్నాయా? ఫీజులు 10 శాతం పెంచాలని ప్రపోజల్ అడిగారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఇ.బి.సి, మైనారిటీలకు ఇస్తున్న స్కాలర్‌షిప్స్‌లో కూడా ఆ మేరకు పెంచుతున్నారా? 911 మండలాలను డ్రౌట్ క్రింద డిక్లేర్ చేశారు. చదువుకునే స్టూడెంట్స్‌కి అక్కడ ఫీజులు మాఫీ చేస్తారా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: మేడమ్, ఈ ప్రభుత్వంలో చదువుకోవాలనుకోవడమే నేరం అవుతోంది. అప్లికేషన్‌కు ఫీజు పెంచారు, కూర్చోవాలంటే ఫీజు, నిలబడాలంటే ఫీజు, ఈ రకంగా పెంచారమ్మా.

మేడమ్ స్పీకర్: ప్రశ్న అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అదే అడుగుతున్నానమ్మా. కాలేజీలో చేరాలంటే ఫీజులు. అన్నీ ఫీజులకు సంబంధించే చెబుతున్నాను. వేరే కాదమ్మా.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు: ఆయన స్వంత కాలేజీలో ఏ రకంగా వసూలు చేస్తున్నారో చెప్పమనండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : చెబుతాను. ఇంకెవరయినా అడిగితే చెప్పనేమో కానీ ఇండస్ట్రీస్ మంత్రిగారు కదా? దానికయినా ఖచ్చితంగా చెబుతాను.

పాసయినా ఫీజు కట్టాలి. ఫేలయినా కట్టాలి. డిగ్రీకి, ఇంటర్మీడియెట్‌కు .. .

(అంతరాయం)

ఎగ్జామినేషన్ ఫీజు, మైగ్రేషన్ ఫీజు కట్టాలి. కాన్వొకేషన్‌కు, రీఅడ్మిషన్‌కు కట్టాలి. ఈ ఫీజులన్నీ 10 శాతం నుండి 200 శాతం వరకూ పెంచుతున్నారు.డిగ్రీ, పీ.జి కోర్సులకు మైగ్రేషన్ సర్టిఫికేట్ కావాలంటే ఖచ్చితంగా యూనివర్సిటీలకు పోవాలి. జనరల్‌గా కాలేజీలకు

అవి రావడం లేదు. వాటి కోసం విద్యార్థులే వెళ్లాలి. వెయ్యి ప్రయాసలు పడాలి. యూనివర్సిటీలకు భారం పడుతుందనే ఉద్దేశంతో ఫీజులు పెంచుకోమన్నారు. కానీ పేద విద్యార్థులకు పడే భారం ఎవరు మాయాలి? ప్రభుత్వం మోయవలసిన అవసరం ఉందా, లేదా? ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థులకు సైతం ఎగ్జెంప్షన్ లేదు. రియంబర్స్‌మెంట్ లేదు. పి.జి కోర్సులలో బయోటెక్ కోర్సులకు సంబంధించి లక్షలాది రూపాయల ఫీజు ఉంటుంది. వాటిని తగ్గించే అవకాశం ఉందా? ముఖ్యంగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులు ఉండే కాలేజీలకు ఫీజులు తగ్గిస్తారా? వారికి రియంబర్స్‌మెంట్ ఏమయినా ఇస్తారా? ఏనుగుకు మేత, ఏనుగు మోత అనే విషయం అర్థం అవుతోంది.

మేడమ్ స్పీకర్ః లక్ష్మణ్ గారూ, అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు నా గురించి చెప్పారు. చెప్పనివ్వండి.

మేడమ్ స్పీకర్ః వారికి మైక్ ఇవ్వలేదు కదా? కూర్చోండి.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)ః మేడమ్, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని యూనివర్సిటీలకు ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్‌లో కోత పెట్టడం వల్ల అదనంగా 10 శాతం ట్యూషన్ ఫీజులు కలెక్ట్ చేసుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. వాస్తవంగా ఈ యూనివర్సిటీలు సెల్ఫ్ రిలయెంట్‌గా ఉండాలని సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులకు పర్మిషన్ ఇచ్చారు. దాని ద్వారా రూరల్ స్టూడెంట్‌కు ప్రత్యేకంగా హయ్యర్ స్టడీస్‌కు వచ్చే సరికి మెరిట్ స్టూడెంట్స్‌కు కూడా వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులలో వీకర్ సెక్షన్ స్టూడెంట్స్‌కు, రూరల్ స్టూడెంట్స్‌కు మెరిట్ ఆధారంగా ఫీజులు తగ్గించి, చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందా?

శ్రీ కరణం రామచంద్ర రావుః మేడమ్ స్పీకర్, ఫీజులన్నీ 1964లో పెట్టినవి. 1977 వరకూ ఏవీ పెంచలేదు. 1977 తరువాత ఆయా యూనివర్సిటీలలో ఉండే ఆర్థిక వనరులను సమీక్షించుకుని అవసరమయితే 10 శాతానికి మించకుండా పెంచుకోమని ఆదేశాలు జారీ చేసిన మాట వాస్తవమే. కానీ ఈ నాడు పెంచిన ఫీజులను చూస్తే, 1964 నుంచి 1997 వరకూ ఉస్మానియా యూనివర్సిటీలో రు. 400 ఉంటే ఇప్పుడు 2001లో రు. 650 మాత్రమే ఉంది. అంటే ఇన్ని సంవత్సరాలలో రు. 250 మాత్రమే పెంచడం జరిగింది. ఫీజులు అధికంగా ఉన్నాయి అనే మాట సరైనది కాదని మనవి చేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి మొత్తం ఫీజులు గవర్నమెంట్ ద్వారా రియంబర్స్‌మెంట్ చెయ్యడం జరుగుతుంది. హాస్టల్ ఛార్జెస్‌ను కూడా అక్కడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఆ రియంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వ పరంగానే ఎస్.సి, ఎస్.టిలకు ఇవ్వడం జరుగుతుంది. పేద విద్యార్థుల మీద భారం వెయ్యడమనేది అసలే లేదు. సెల్ఫ్ ఫై నాన్సింగ్ కోర్సులలో ఫీజులను ఎస్.సి, ఎస్.టిలకు రియంబర్స్ చెయ్యడం జరుగుతుంది. అదనంగా క్రొత్తగా పెంచినది లేదు. ఎంత ఖర్చయితే అంత కడుతున్నారు.

మేడమ్ స్పీకర్ః నౌ సింగిల్ సప్లిమెంటరీస్. క్వశ్చన్ నెం.4284.

## రాష్ట్రంలో ఐ.టి.డి.ఎ. లకు నిధులు

ప్రశ్న నెం. 70(4284)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు (ఎల్లవరం)– గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలో 9 సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే 2001–2002, 2002–2003 సంవత్సరాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పద్ధతి ప్రకారం నిధులుసమకూర్చాయి?
ఇ. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఇతర కార్యాల కోసం ఖర్చు చేసిన విషయం వాస్తవమేనా?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం. మణికుమారి)**

అ. అవునండీ.
ఆ. రాష్ట్రమొత్తం జనాభాకు, జిల్లా ఎస్.టి జనాభాకు గత దామాషాలో నిధులు సమకూర్చడమయింది.
ఇ. లేదండీ. దీనిని 275 ఆర్టికల్ (1) తీసుకుని హాస్టల్ బిల్డింగ్స్, ఎకామ్‌డేషన్ కల్పించడం, గిరిజన ప్రాంతా లలో గల గ్రామాలలో బి.టి రోడ్స్ వెయ్యడానికి నిధులు విడుదల చెయ్యడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు ఇస్తున్నాము. ఎటువంటి ఇబ్బందీ లేకుండా –ఐ.టి.డి.ఎ ల ద్వారా అందరికీ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు: అధ్యక్షా, రాష్ట్రంలో ఐ.టి.డి.ఎలకు కేంద్ర ప్రభుత్వం నిధులు వస్తున్నాయా అంటే అవును అని చెప్పారు. 1999–00, 2000–01, 2000–02 – ఈ మూడు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 9 ఐ.టి.డి.ఎలకు ఎన్ని నిధులు ఇచ్చింది? దానికి మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఎంత విడుదల చేసింది? స్పెషల్ సెంట్రల్ స్కీము క్రింది కేంద్ర ప్రభుత్వం బిటి రోడ్స్‌కు, మెటల్ రోడ్స్‌కు, ఆశ్రమ పాఠశాలల భవన నిర్మాణాలకు నిధులు కేటాయించడం జరుగుతుంది. 275 ఆర్టికల్‌లో కొన్ని పనులు మంజూరు చేశారు. రిజర్వాయర్ పనులు, ఆశ్రమ పాఠశాలలకు నిధులు మంజూరు చేసి టెండర్స్ పిలిచారు. పిలిచిన తరువాత పనులు మొదలు పెట్టారు. నిధులు మాత్రం విడుదల చెయ్యలేదు. ఈ నిధులు ఏమయినాయి? గతంలో కూడా 1999 నుంచీ ఎస్.ఎ క్రింద రు. 14.53 కోట్లు, 275 ఆర్టికల్ క్రింద ఆశ్రమ పాఠశాలల భవన నిర్మాణానికి రు. 7.16 కోట్లు విడుదల అయినాయి. వాటిని ఆ పనులకు సక్రమంగా ఖర్చు చేశారా? దేనికయినా ఇచ్చారా?టెండర్స్ ద్వారా పనులు మొదలు పెట్టిన తరువాత నిధులు ఎందుకు ఇవ్వలేదనేది స్పష్టంగా చెప్పాలి.
ఉ.9.40

శ్రీమతి మం . మణికుమారి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు సీతంశెట్టి వేంకటేశ్వరరావుగారు అడిగిన దానికి, 1999–2000 సం . లో 44 కోట్ల రూ.లు కేంద్ర ప్రభుత్వం నుండి రావడం జరిగింది. 2000–01లో 46 కోట్ల రూ.లు, 2001–02లో 95 కోట్ల రూ.లు కేంద్ర ప్రభుత్వం నుండి రావడం జరిగింది. అదే విధంగా ఆర్టికల్ 275(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రంలోని 9 ఐటిడిఏ లకు వచ్చిన నిధులు ఈ విధంగా ఉన్నాయి. సీతంపేటకు 69 లక్షల రూ.లు, పార్వతీపురానికి 69 లక్షల రూ.లు పాడేరుకు 120 లక్షల రూ.లు, రంపచోడవరానికి 69 లక్షల రూ.లు, కె.ఆర్.పురానికి 19 లక్షల రూ.లు, భద్రాచలానికి 125 లక్షల రూ.లు, ఏటూరునాగారానికి 69 లక్షల రూ.లు, ఉట్నూరుకు 113 లక్షల రూ.లు, శ్రీశైలానికి 69 లక్షల రూ.లు పంపణీ చేయడమయింది. అదే విధంగా ఐటిడిఏల పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలకు అదనపు భవనాలు, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ నిర్మించడం , రోడ్లు వేయడానికి సంబంధించి పంపించే ప్రపోజల్స్ అన్నింటిని ఆర్టికల్ 275(1) ప్రకారం ఆమోదించి, ఈ సంవత్సరం టేకప్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించుటకు ప్రాజెక్టు

ప్రశ్న నం .71(4188)

సర్వశ్రీ కె.రేవతిపతి (టెక్కలి), శ్రీమతి పిన్నింటి వరలక్ష్మీ (విశాఖపట్నం), శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీ ఎన్.స్వామిదాస్ (తిరువూరు)– ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే ప్రభావాన్ని కనీస స్థాయిలో ఉంచడానికి కోస్తా జిల్లాల్లో ఒక ప్రాజెక్టును ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?
ఆ. ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు, ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ కల్పిచడంతోపాటు, మంచినీటిని, విద్యుత్ ఉత్పాదనను సమకూర్చే విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, రాష్ట్రంలో పైన పేర్కొన్న ప్రాజెక్టును ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ వై.రామకృష్ణుడు):–**

అ. అవునండీ. కోస్తా జిల్లాల్లో ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని కనీస స్థాయికి తీసుకువచ్చేందుకు, ప్రపంచ బ్యాంకు సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఒక ప్రమాద ఉపశమన , అత్యవసర తుఫాన్ రికవరీ ప్రాజెక్టును చేయడం జరుగుతున్నది.
ఆ. లేదండీ
ఇ. ఈ ప్రాజెక్టును 2002 జూలై నాటికి పూర్తి చేయాలని ఉద్దేశించడమయింది.

శ్రీ సీతంశెట్టి వేంకటేశ్వరరావు :– అధ్యక్షా, కోస్తా జిల్లాల్లో ప్రకృతి వైపరీత్యాలు రాకుండా అడ్డుకునేందుకు ఒక ప్రాజెక్టును నిర్మిస్తామన్నారు. ఈ నిర్మాణ పనిని ఎప్పుడు చేపట్టారు? దీనికి గాను ఎంత మొత్తం కేటాయించారు? ఇంతవరకు ఎంత ఖర్చుపెట్టారు? 2002 జూలైనాటికి పూర్తి చేయడానికి గాను కేటాయించిన నిధులెంత? వీటన్నింటి గురించి సవివరంగా తెలుపవలసిందిగా మీ ద్వారా గౌ.మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు :– అధ్యక్షా, ఈ ప్రాజెక్టును 1997వ సం .లో మొదలుపెట్టడం జరిగింది. ప్రాజెక్టు కాస్ట్ 897 కోట్ల 10 లక్షల రూ.లు. ఇప్పటివరకు రిలీజ్ చేసింది 762 కోట్ల 45 లక్షల రూ.లు. ఇప్పటి వరకు ఖర్చు చేసింది 720 కోట్ల 36 లక్షల రూ.లు. ఈ ప్రాజెక్టును జూలై 31వ తేదీకల్లా కంప్లీట్ చేయాలని ప్రభుత్వ నిర్ణయం .

## కర్నూలు జిల్లా నంద్యాల డివిజన్‌లో వరదల కారణంగా భూముల ముంపు

ప్రశ్న నం. 72(3855)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌ. భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. కర్నూలు జిల్లా, నంద్యాల డివిజన్‌లోని కుందు నది గట్ల వెంబడి గల పొలాల్లో వేసిన విలువైన పంటలు భారీ వర్షాల వల్ల ప్రతి ఏడాదీ వస్తున్న వరదల కారణంగా ముంపుకు గురవుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. కొన్ని గ్రామాలు అక్కడక్కడ మునిగిపోతున్న మాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, భవిష్యత్తులో అట్టి వైపరీత్యాల నుండి పరిరక్షించడానికి , రైతులకు సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):-**

అ. అవునండీ. కొన్ని సంవత్సరాలలో అరగాణి ప్రాంతంలో వర్షపాతం అధికంగా వున్నప్పుడు ఈ విధంగా జరుగుతుంది.
ఆ. అవునండీ.
ఇ. నదీ గర్భంలో ఆక్రమణలు తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్లందరినీ ప్రభుత్వం ఆదేశించింది. కాలానుగుణంగా సహాయ నియమాలననుసరించి రెవిన్యూ శాఖ నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- థ్యాంక్సమ్మా! మొదటి, రెండు ప్రశ్నలకు మంత్రిగారు ఒప్పుకున్నారు. అయితే మూడవ ప్రశ్నకు చెప్పిన సమాధానం చాల హాస్యాస్పదంగా, బాధాకరంగా ఉంది. లక్షలు, కోట్ల రూపాయాల్లో నష్టం జరుగుతుంటే, కేవలం రెండు, మూడు వందల రూపాయాల మాత్రమే నష్టపరిహారంగా చెల్లిస్తున్నారంటే, ఎంత అన్యాయామో చూడమ్మా! మీరే ఆలోచన చేయండమ్మా! కుందు నదీకి వరదలు వచ్చిన ప్రతిసారీ, ముఖ్యంగా కోయిలకుంట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కోయిలకుంట్ల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాల్లోని 29 గ్రామాలు అపారంగా నష్టానికి గురవుతూ ఉన్నాయి. ఆ ఊర్ల పేర్లన్నీ చదివితే చాల టైమ్ పడుతుందమ్మా, కావాలంటే మీకు ఆ లిస్ట్‌పంపుతాను .....

మేడమ్ స్పీకర్ :పంపించండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- గత ఏడు సంవత్సరాల్లో కుందు నదికి ఆరుసార్లు వరదలు వచ్చాయి. 1994 అక్టోబర్,5 వతేదీన, 1996లో అక్టోబరు 2న, 1998లో అక్టోబరు 15వ తేదీన, 2000 ఆగష్టు 22వ తేదీన, 2001 సంవత్సరంలో రెండుసార్లు-- సెప్టెంబరు 19 మరియు అక్టోబరు 11వ తేదీన వరదలు రావడం వల్ల మొత్తం ఆ ప్రాంతమంతా జలమయం అయి, గ్రామాలు మునిగిపోతే, కేవలం మీరు రెండు, మూడొందల రూపాయాలు మాత్రమే నష్టపరిహారం చెల్లించారు. ఇది ధర్మంగా ఉందా ఒకసారి ఆలోచన చేయండమ్మా! ఈ విధంగా వర్షా కాలంలో వరదలు రావడం , వేసవి కాలంలో అయితే పశువులకు, మనుష్యులకు కూడ త్రాగడానికి నీరు కూడ దొరకదు. ఈ విధంగా రెండు రకాలుగా ఆ ప్రాంత రైతులు, ప్రజానీకం కష్టాలు పడుతుంటే, మంత్రిగారు చాల సులభంగా సమాధానం చెపుతున్నారు. నేను మీ ద్వారా మంత్రిగారిని స్పష్టంగా మూడు ప్రశ్నలు అడగదలచుకున్నాను. ఒకటి, కుందు నదీ పరివాహక ప్రాంతాన్ని ప్రభుత్వం సర్వే చేయించి, అనువైన చోట, అక్కడ, ఇక్కడ అని కాకుండా, ఎక్కడ అనువుగా ఉందని ప్రభుత్వం భావిస్తే అక్కడ ఒక రిజర్వాయర్‌ను నిర్మించే ప్రతిపాదన ఏదైన ఉందా? రెండవది, వరదలను శాశ్వతంగా అరికట్టడానికి ముంపుకు గురయ్యే ప్రతి గ్రామ సమీపంలో వరద నీరు కుందు నదిలోకి ప్రవహించే సమీపంలో లోతు చేసి, ఫ్లడ్ ప్రొటెక్షన్ బ్యాంక్స్ ఎర్త్ బ్యాంక్ గా గాని, లేదా కాంక్రీట్ వాల్ మాదిరిగా గాని నిర్మించే ప్రతిపాదన ఏదైన ఉందా? మూడవది, తీరప్రాంతంలో ముంపుకు గురయ్యే పొలాలన్నింటిని, ప్రభుత్వానికి, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా, ఇద్దరి మధ్య ఒక అంగీకారం కుదిరిన తరువాత, ప్రభుత్వమే తీసుకొని, పోరంబోకు భూమిగా చిత్రీంచి అక్కడ ఏదైన సోషల్ ఫారెస్ట్రీ డెవలప్ చేసి, వరదలు రాకుండా ఏమైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, కుందు నదికి ప్రధానంగా 1997, 2000 సంవత్సరాల్లో అత్యధికంగా వరదలు వచ్చాయి. రెండు, మూడు రోజులు అధికంగా కురిసిన భారీ వర్షాల వల్ల మాత్రమే ఈ వరదలు వస్తున్నాయని గమనించడం జరిగింది. మొత్తం 20 సంవత్సరాల డేటా కూడ నా దగ్గర ఉంది. సర్వసాధారణంగా, కుందు నదికి ఇరువైపులా ఉన్న 23 గ్రామాలు ఈ ముంపుకు గురవుతున్న మాట వాస్తవమే. అయితే ముంపుకు గురయ్యే పొలాలకు గాని, ఇళ్లకు గాని గైడ్‌లైన్స్ ప్రకారం కాంపన్‌సేషన్ ప్రభుత్వం పే చేస్తున్నది. గౌ.సభ్యులు మూడు ప్రశ్నలు లేవనెత్తారు. కుందు నదికి సంబంధించి ఒక సమగ్రమైన సర్వే జరిపించి, రిజర్వాయర్ నిర్మించమని అడిగారు. అట్లాగే ఫ్లడ్ ప్రొటెక్షన్ బ్యాంక్స్ నిర్మాణం చేయమన్నారు. అదే విధంగా రిజర్వాయర్ నిర్మాణ సందర్భంగా ల్యాండ్ అక్విజిషన్ గురించి చెప్పారు. కుందు నదికి సంబంధించి రిజర్వాయర్ నిర్మాణానికి గాను తప్పకుండా ఒక సమగ్ర సర్వే చేయించడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొంటామని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.9.50

## ప్రజా ప్రతినిధుల కొరకు ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు

ప్రశ్న నెం .73(4221)

సర్వశ్రీ ఎ.వి.సూర్యనారాయణరాజు(రాజోలు), ఎన్.స్వామిదాస్, ఆర్.పి. భాంజ్‌దేవ్(సాలూరు) – గౌ. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులపై చర్య తీసుకోవడానికి రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం ఏ కారణంపైనైనా గ్రామ సర్పంచులపై చర్య తీసుకొను అధికారం జిల్లా కలెక్టరుకు ఉన్నదను విషయం వాస్తవమేనా?

ఇ. జిల్లా కలెక్టరు తీసుకున్న నిర్ణయాలపై రాష్ట్ర భ్రుత్వానికి అప్పీలు చేసుకునే అవకాశాన్ని సర్పంచులకు ఆ చట్టం వీలు కల్పిస్తున్న విషయం వాస్తవమేనా?

ఈ. అయితే , ప్రత్యేక ట్రిబ్యునల్ చట్టం ఎన్నికయిన ప్రతినిధులకు సమకూరుస్తున్న సదుపాయాలు ఏమిటి?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి ):-**

అ. ఈ విషయం పరిశీలనలో ఉంది.

ఆ. అవునండీ

ఇ. అవునండీ.

ఈ. ఈ విషయాలు పరిశీలనలో ఉన్నాయి

శ్రీ ఎ.వి. సూర్యనారాయణ రాజు :- అధ్యక్షా, స్థానిక ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవడానికి గాను ప్రత్యేకమైన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అయితే స్థానిక ప్రజాప్రతినిధులు అంటే సర్పంచులు, ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి. మెంబర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు ఈ ట్రిబ్యునల్ పరిధిలోకి వస్తారా? స్థానిక ప్రజాప్రతినిధులపై చర్య

తీసుకొనే అధికారం కలెక్టరుకు ఉన్నప్పుడు, కలెక్టరు తీసుకున్న చర్య మీద ప్రభుత్వానికి స్థానిక ప్రజా ప్రతినిధులు అప్పీలు చేసుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు. అటువంటి కేసులు ఏ మేరకు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి? వచ్చిన కేసుల మీద ఏమి చర్య తీసుకున్నారు? గ్రామ స్వరాజ్యానికి పట్టుగొమ్మలైన గ్రామ పంచాయితీ సర్పంచుల పనితీరు విషయంలో కలెక్టరు గాని, ప్రభుత్వం గాని చర్య తీసుకుంటే, ఏ కారణాల మీద చర్య తీసుకొంటారు?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి :- అధ్యక్షా, స్థానిక సంస్థల్లో సర్పంచ్‌గారి మీద ఏ రకమైన చర్య తీసుకోవాలని అనుకొన్నా, ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్‌కే అధికారం ఉంది. దానిపైన అప్పీలు చేసుకుంటే కమీషనర్‌కు చేసుకోవచ్చు . రివిజన్ పిటీషన్ గవర్న్‌మెంట్‌కు పెట్టుకోవచ్చు.. కాని మండల పరిషత్ , జిల్లా పరిషత్‌ల ఛైర్మన్లపై ఏదైన చర్య తీసుకోవాలంటే, గవర్నమెంటే తీసుకోవాలి. గవర్నమెంట్ నిర్ణయం తీసుకుంటుంది. రెండవది, ఇంతవరకు రాష్ట్రంలో ఇలాంటి కేసులు 1168 రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్టర్ చేయడం జరిగింది. అందులో ఇప్పటి వరకు పంచాయితీరాజ్ యాక్ట్ ప్రకారం 486 మంది మీద చర్య తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఆర్.ఆర్. యాక్ట్ ప్రకారం 131 మంది మీద చర్య తీసుకొని రికవరీ చేయడం జరిగింది. అదే విధంగా 170 మందిని ప్రాసిక్యూట్ చేయడం అయింది.

## హాస్టల్ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల సరఫరాలో అవకతవకలు

ప్రశ్న నం. 74(3849)

డా. కె. లక్ష్మణ్ – గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. తూర్పుగోదావరి , శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టలు విద్యార్థులకు ఉద్దేశించిన ఉచిత నోటు పుస్తకాల సరఫరాకు సంబంధించిన పనిని టెండర్ల నియమావళికి విరుద్ధంగా బ్లాక్‌లిస్ట్‌లో చేర్చిన ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించిన విషయం వాస్తవమేనా?
ఆ. పై దుర్వినియోగముతో సంబంధమున్న అధికారులను సస్పెండ్ చేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. లేనట్లయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్.పుష్పరాజ్):-**

అ. లేదండీ
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.కె. లక్ష్మణ్ :- మేడమ్ స్పీకర్, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు కావలసిన నోట్ పుస్తకాలను ఆనవాయితీగా ఎస్.టి.సి. ద్వారా పంపిణీ చేయబడుతుంది. కాని ఈ సంవత్సరం తూర్పు గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం

జిల్లాలకు సంబంధించి  దాదాపు 30 లక్షల విలువ చేసే నాలుగున్నర లక్షల పుస్తకాలను పంపిణీ చేసే పనిని ఆ జిల్లాల కలెక్టర్లు మహిళలకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో    మహిళా ప్రాంగణాలకు అప్పజెప్పారు.  అయితే అధికారులు మహిళా ప్రాంగణాలకు పుస్తకాల తయారీ పనిని అప్పగించకుండా, ప్రయివేట్ కంట్రాక్టర్లతో కుమ్మక్కై, వారికే నోట్ పుస్తకాల తయారీ పనిని అప్పగించి, కేవలం మహిళా ప్రాంగణాలకు సంబంధించిన  లేబుల్స్ ను నోటు పుస్తకాల మీద అంటించి, వారి ద్వారా సరఫరా చేయడం మాత్రమే జరిగింది.  ఇందులో చేతులు మారాయి. డబ్బుల దుర్వినియోగం జరిగింది.  తూర్పు గోదావరి జిల్లాలో రు. 12 లక్షల  విలువైన 1 లక్షా 70 వేల పుస్తకాలు, శ్రీకాకుళం జిల్లాలో రు.8 లక్షల  విలువ చేసే 6 లక్షల 6 వేల పుస్తకాలను ఈ విధంగా బయటి వ్యక్తుల ద్వారా ప్రింట్ చేయించి సరఫరా చేశారు.  తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరులోని డి. ఎం . ను  సస్పెండ్ చేయడం జరిగింది.  అది వాస్తవమా కాదా?  కాకపోతే ఏ కారణం మీద ఆ అధికారిని సస్పెండ్ చేశారు?  పర్చేజింగ్ కమిటీ ఆమోదం లేకుండా ప్రయివేట్ సంస్థలకు నోట్ పుస్తకాల తయారీ అప్పగించారా ? లేకపోతే,  ప్రయివేట్ ఏజెన్సీలతో కుమ్మక్కై చేశారా?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సంబంధించి  విద్యార్థులకు కావలసిన నోట్ పుస్తకాలను ఎస్.టి.సి. ద్వారా అందచేయడం  జరుగుతుంది.  అది కూడ గవర్నమెంట్ ఏజెన్సీ కాబట్టి ఎలాంటి టెండర్లు పిలవవలసిన అవసరం లేదు. రెండవది ఏమిటంటే, ఈ నాలుగు జిల్లాలకు సంబంధించి అక్కడ ఉన్నటువంటి మహిళా ప్రాంగణాల్లోని  మహిళలకు ఉపాధి కల్పిస్తూ, అక్కడ ఉన్నటువంటి ప్రొడక్షన్-కమ్ ట్రైనింగ్  సెంటర్స్‌ను పటిష్టపరిచే దిశగా, ప్రోత్సహించే దిశగా పర్చేజింగ్ కమిటీల యొక్కఆమోదంతో  ఆ నాలుగు జిల్లాల కలెక్టర్లు  ఒక నిర్ణయం తీసుకుని,  మహిళా ప్రాంగణాలకు ఆ పనిని అప్పగించడం జరిగింది.  అయితే గౌరవ సభ్యులకు నేను మనవి చేసేదేమిటంటే, వారు లేవనెత్తిన అంశాలు వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు సంబంధించినవి.  ఇటువంటి ప్రశ్నే ఆ డిపార్టుమెంట్ తరపున వేయబడింది. గౌ.సభ్యుల పేర్లు కూడ ఆ క్వశ్చన్‌లో ఉన్నాయి.

MADAM SPEAKER: Shall I postpone the question?

DR.K.LAXMAN: I have no objection.

MADAM SPEAKER: Question No.74(3849) is postponed at the request of the Member.

## రెవిన్యూ చట్టాల సరళీకరణ

ప్రశ్న నెం .75 (4165 – ఎస్)

Sri Gadde Babu Rao - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that steps have been taken to simplify the Revenue Acts which are more than 200 in number;
b) Whether it is a fact that Subramanyam Committee has been appointed to look into the said matter;
c) Whether it is also a fact that Act No.190 has been passed by the 10th Legislative Assembly;
d) If so, whether the said Act has been brought into force; and
e) If not, the reasons therefor

**MINISTER FOR REVENUE( SRI P.ASHOKGAJAPATHI RAJU):**

a) Yes, Madam.
b) Yes, Madam.
c) Yes, Madam.
d) No, Madam.
e) The Bill has been sent to President of India for consent. It is awaited.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, పురాతన రెవెన్యూ చట్టాలను మార్చి, సరళీకృతం చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని మొదలు పెట్టడం జరిగింది. 200 కంటె ఎక్కువుగా ఉన్న రెవెన్యూ చట్టాల సంఖ్యను తగ్గించి, సరళీకృతం చేయడానికి చర్యలు తీసుకొన్నారా అంటే అవును అన్నారు. అంటే 200 కంటే ఎక్కువుగా ఉన్నాయన్నమాట. అయితే సరళీకృతం చేశాక వాటన్నింటిని తగ్గించడం జరిగిందా? రెండవది, సుబ్రహ్మణ్యం కమిటీ నియమించిన మాట వాస్తమన్నారు. ఆ కమిటీని ఎప్పుడు నియమించారు? వారు రిపోర్టును ఎప్పుడు ఇచ్చారు? మూడవది, 10వ శాసనసభలో 190 చట్టాలకు సంబంధించి ఒక బిల్లును ఆమోదించడం జరిగింది. అయితే ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కొరకు పంపించామన్నారు. ఎప్పుడు పంపించారు? అక్కడ నుండి ఇంకా రాకపోతే, త్వరగా రావడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? తీసుకోకపోతే, ఎప్పటిలోగా తీసుకొంటారు?

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు :- అధ్యక్షా, 25-3-1999వ తేదీన ~~ఈ~~ శాసనసభ ~~ఈ~~ బిల్లును ఆమోదించింది. ~~ఈ~~ బిల్లు ద్వారా మొత్తం 206 రెవెన్యూ చట్టాలను కన్‌సైజ్ చేసి, ఒక రెవెన్యూ మాన్యువల్‌గా తయారుచేయడమయింది. రెవెన్యూ చట్టాలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల చట్టాలున్నాయి. ఆంధ్ర ఏరియాలో 79 లెజిస్లేషన్స్, తెలంగాణా ఏరియాలో 34 లెజిస్లేషన్స్, మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికి 93 లెజిస్లేషన్స్ , మొత్తం 206 pieces of legislation were consolidated into one Revenue Manual. This was first sent to the President of India on 21-6-1999. On 5-7-1999, a wireless message was also given. The Government of India sought certain clarifications on 4-11-1999. Answers for those clarifications were sent on 22-2-2000. Then again, on 2-8-2000, the Government of India sought clarifications. On 30-12-2000, answers were sent to the Government of India. Again, on 20-12-2001, the Government of India sought for another clarification with regard to the same 9 points. As this has been going up and down, we have asked the Subramanyam Committee consisting of one Mr.Venkat Rao, Judicial Member, and his replies are awaited as of now. We are hopeful that the replies will come in another 10, 15 days. As soon as we get the replies on those 9 points, we will send clarifications sought for by the Government of India. Being an incorrigible optimist, I am very hopeful that the replies will come soon.

ఉ. 10.00

## అవనిగడ్డ నియోజక వర్గంలో శిథిలావస్థలోనున్న తుఫాను షెల్టర్లు

ప్రశ్న నెం.76 (3810-జె)

శ్రీ ఎం . బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ)- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. అవనిగడ్డ నియోజక వర్గంలో శిథిలావస్థలో వున్న తుఫాను షెల్టర్ల పునర్నిర్మాణానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఆ. ఊటగుండం, దిండి, పెదగౌడపాలెం, ఎదురుమొండిలలోని తుఫాను షెల్టర్లు ఏ స్థితిలో వున్నాయి?

ఇ. పాత షెల్టర్ల స్థానంలో క్రొత్త తుఫాను షెల్టర్లను నిర్మించడానికి నిధులు విడుదల చేశారా?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః

అ. అవనిగడ్డ నియోజక వర్గంలో వివిధ శాఖలు, సంస్థలు నిర్మించిన 71 తుఫాను షెల్టర్లు ఉన్నాయి. వాటిలో కృష్ణాపురం, ఊటగుండములలోనివి శిథిలావస్థల వున్నాయి. ఈ తుఫాను షెల్టర్లవు పునర్నిర్మాణం పరిశీలనలో వుంది.

ఆ. ఈ నాల్గింటిలో పైన పేర్కొన్నట్లుగా పునర్నిర్మాణం కోసం ఊటగుండం షెల్టర్ల పరిశీలనలో వున్నది. ఈ సంవత్సరం మిగిలిన 3 తుఫాను షెల్టర్ల నిర్వహణకుగాను రూ. 2.1 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమైంది.

ఇ. తుఫాను షెల్టర్ల నిర్వహణ కోసం కృష్ణా జిల్లాకు రూ. 22 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది. అయినప్పటికీ అవసరమయిన చోట్ల పునర్నిర్మాణన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరానికి ప్రతి సంవత్సరం తుఫాను తాకిడి వుంటుంది. 1030 కిలోమీటర్ల దూరం వుపన్న ఆంధ్ర కోస్తా తీరంలో కృష్ణా నదీ సాగర సంఘమమవుతున్న ప్రదేశంలో వున్న దివిసీమ అత్యంత ప్రమాదకర జోన్‌లో వున్నది. 1977 వ సంవత్సరం నవంబర్ నెలలో సంభవించిన ఉప్పెన, తుఫానులో దివి సీమలో 10,000 మంది చనిపోయి ఊర్లకు ఊర్లే కొట్టుకుపోయాయి. ఆ తరువాత భారత ప్రభుత్వం నియమించిన సైక్లోన్ డిస్ట్రస్ మిటిగేషన్ కమిటీ కోస్తా ఆంధ్రలో సముద్ర తీర గ్రామాలలో సైక్లోన్ షెల్టర్లను నిర్మించాలని సూచించింది. ఆ సూచనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి స్వచ్ఛంద సంస్థల సహకారంతో సైక్లోన్ షెల్టర్లను నిర్మించడం జరిగింది. అయితే వాటిలో రెడ్‌క్రాస్ నిధులతో రాష్ట్ర ప్రభుత్వర నిర్మించిన షెల్టర్లన్నీ కూడా శిథిలావస్థలో వున్నాయి. ప్రత్యేకంగా ఊటగుండం గ్రామం సముద్రపు ఒడ్డుకు ఆనుకుని వున్నందున ముందుగా తుఫాను తాకిడి ఆ గ్రామానికే వుంటుంది. ఆ గ్రామంలో వున్న సైక్లోన్ షెల్టర్ కూలిపోయింది. దానిని వెంటనే పునర్నిర్మించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇకపోతే నాగాలంక మండలం దిండిలో వున్న షెల్టర్ దాదాపు కూలిపోయింది. దానిని మరమ్మత్తు చేయలేరు. క్రొత్త షెల్టర్ నిర్మాణం తప్ప వేరే మార్గం లేదు. ఇదే సభలో వున్న గౌరవనీయ వెనుకబడిన తరగతుల శాఖామాత్యులు ఆ షెల్టర్‌ను చూశారు. విచారకరమైన విషయం ఏమిటంటే ఈ దిండి షెల్టర్ గురించి మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం అందించారు. దిండి షెల్టర్ పరిస్థితిపై సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ నుంచి తెప్పించి సభను తప్పు త్రోవ పంట్టించే విధంగా తప్పుడు సమాచారం ఇచ్చిన అధకారులపైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే పెదగౌడపాలెం, పాతప్పకాల్, ఎదురుమొండీలలో షెల్టర్స్ అధోగతిలో వున్నాయి. వాటిని వెంటనే పునర్నిర్మించాలని కోరుతున్నాను. ఇది మా ప్రాంతానికి సంబంధించిన చాలా ముఖ్యమైన సమస్య. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో జీరో అవర్‌లో ఈ విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. అలాగే గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి, పంచాయతీరాజ్ మంత్రిగారికి లేఖలు వ్రాసి ఈ విషయం వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అందువలన గౌరవ మంత్రిగారు దీని మీద సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, అవనిగడ్డ నియోజక వర్గంలో మొత్తం 71 షెల్టర్స్ నిర్మించాము. అందులో 2 మాత్రం శిథిలావస్థలో వున్నాయి. 12 మెయిన్‌టెనెన్స్ కోసం పెట్టాము. పునర్నిర్మాణ అవసరం వున్న వాటికి గౌరవసభ్యులు చెప్పినట్లు అక్కడ పరిస్థితిని బట్టి నిజంగా పునర్నిర్మాణం అవసరం అనుకుంటే పునర్నిర్మాణం కోసం కావలసిన నిధులను కేటాయిస్తాము. మిగతా వాటికి కొంత మెయిన్‌టెనెన్స్ చేస్తే బాగుపడతాయని చెప్పారు కాబట్టి వాటి మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్:- 76-ఎ (4542-ఎం. )స్వల్పవ్యవధి ప్రశ్నను మెంబర్ అభ్యర్థన మేరకు పోస్టుపోన్ చేస్తున్నాను.

## కృష్ణా జిల్లాలోని పులిగడ్డలోగల ప్రాచీనమైన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని పునరుద్దరించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 76 – బి( 4540–ఎక్స్.)

శ్రీ ఎం .బుద్ధ ప్రసాద్ – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని అనేక పురాతన దేవాలయాలు క్షీణ దశలో వున్న మాట వాస్తవమేనా?
ఆ. కృష్ణా జిల్లా పులిగడ్డలోని అత్యంత పరాతన ప్రాముఖ్యత గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఇటీవల దేవాదాయ శాఖ మంత్రిగారు సందర్శించినట్టి దేవాలయం కూడా శిధిలావస్థలో వున్న మాట కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, క్షీణ దశల్లో వున్న సదరు దేవాలయాన్ని పునరుద్ధరించడానికి తీసుకుంటున్న చర్య ఏమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి. శివరామరాజు)**

అ. కొన్ని దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం వుంది.
ఆ. అవునండీ.
ఇ. సర్వ శ్రేయేనిధి మార్గదర్శక సూత్రాల క్రింద ప్రజలు ముందుకు వచ్చినట్లయితే అవసరమైన చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్:– అధ్యక్ష, అవనిగడ్డ నియోజక వర్గం పులిగడ్డలో శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రాచీన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వున్నది. ప్రస్తుతం ఆ దేవాలయ పరిస్థితి అత్యంత దయనీయంగా వున్నది. ముఖ మంటపం, గాలి గోపురం కూలిపోయ్యే పరిస్థితిలో వున్నాయి. దేవాలయానికి ఎలాంటి ఆదాయం లేదు. గౌరవనీయ దేవాదాయ శాఖా మాత్యులు దండు శివరామరాజుగారు మా కోరిక మన్నించి ఇటీవల ఆ దేవాలయాన్ని సందర్శించి దేవాలయ పరిస్థితి గమనించి విచారం వ్యక్తం చేశారు. అందుకు గౌరవనీయ మంత్రిగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇకపోతే పులిగడ్డ శ్రీ కళ్యాన వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి దత్తత ఇచ్చి దేవాలయాన్ని అభివృద్ధి చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. దేవాలయ పరిస్థితిని వారు స్వయంగా చూశారు గనుక గౌరవనీయ మంత్రిగారు తప్పకుండా టిటిడికి అప్పగించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరారాజు:– అధ్యక్షా, నేను ఆ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది. అది పవిత్రమైన దేవాలయం. ఆ దేవాలయాన్ని ఇప్పుడు కట్టాలంటే కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గనుక దానిని రక్షించుకోవలసిన బాధ్యత ఇప్పుడు మన అందరి మీద వున్నది. అందుచేత సి.జి.ఎఫ్. నుంచి డబ్బు తీసుకుని రినవేట్ చేయాలంటే 40 శాతం కాంట్రిబ్యూషన్ కట్టవలసి వున్నది. 60 శాతం సర్వ శ్రేయోనిధి క్రింద ప్రజలు ముందుకు వస్తే ఈ గర్భగుడి, ముఖ మండపం, ధ్వజస్తంభం ఇలాంటివి చేసుకోవచ్చు. నిబంధనలు వున్నాయి. ఈ రినవేషన్‌కు సి.జి.ఎఫ్. ద్వారా ఇవ్వడం ఒక మార్గం . 1–2–2002న గౌరవ సభ్యులు కమీషనర్‌గారికి ఒక లెటర్ వ్రాస్తూ ఈ దేవాలయాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ బచ్చుపేట పేరిట మచిలీపట్టణానికి అడాప్ట్ చేయవలసిందిగా కోరడం జరిగింది. మొన్న మేము చూసినప్పుడు అది తిరుమల తిరుపతి దేవస్థానానికి దత్తత ఇవ్వడాకి ఆలోచించవలసిందిగా కోరారు. తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్య అటానమస్ బాడీ దానిని పరిశీలించి అంగీకరించవలసి వున్నది. ఈ బచ్చుపేట మచిలీపట్టణం దేవాలయానికి స్థోమత ఎలా వున్నది పరిశీలించవలసి వున్నది. గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారంగా దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసినా నిత్య పూజా కార్యక్రమాలు, ధూపదీప నైవేద్యాలు జరగాలి. దానికి కూడా అక్కడ

స్థోమత లేదు. అది కూడా ప్రజలు కొంచెము సహకరించినట్లయితే ఏదో ఒక పద్ధతిలో దానిని పునరుద్ధరించడానికి ప్రయత్నం చేద్దాము.

ఉ. 10.10

## సభాకార్యక్రమము

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, అసెంబ్లీ ప్రాంగణంలోకి ఔట్‌సైడర్స్ వచ్చి గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేసినట్లుగా పేపర్లలో వచ్చింది. సెక్యూరిటీ కోసం మా కార్లను కూడా చెక్ చేస్తూ వుంటారు. బయట వారు అసెంబ్లీ ప్రాంగణంలో ధర్నా చేయడానికి అనుమతి ఎట్లా యిచ్చారు? అమ్మా, మీరు అనుమతి యిచ్చారా? ఇంతకుముందు హౌస్ మొదలైనప్పుడు , బయటివారికి షూటింగ్స్ కొరకు అనుమతి యివ్వకూడదని అనుకున్నాము. అలాంటప్పుడు ధర్నా చేయడానికి బయటివారికి అనుమతి ఎలా యిచ్చారు? దీనికి సంబంధించి వివరణ యిస్తే బాగుంటుంది. ఎంఎల్ఏలకే సరియగు సెక్యూరిటీ లేదు.

MADAM SPEAKER: I will call all the floor leaders to my chambers.

## జీరో అవర్

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (రాపూరు): అధ్యక్షా, ఈ అంశం సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించినది. నెల్లూరు రూరల్ మండలంలోని ములుముడి గ్రామంలో పెద్ద చెరువు అనే చెరువు వుంది. ఆచెరువులోని ఒకటో నంబర్ తూము క్రింద పంటకాలువలు వున్నాయి. ఆ కాలువ పూర్తిగా హరిజన కుటుంబాలకు సంబంధించిన కాలువ. ఆకాలువపై యితర రైతులకు హక్కు లేదని అధికారులు చెప్పారు. కానీ భూస్వాములైన కలికి రమణారెడ్డి, ఆయన కుమారులు కలికి రవీంద్రారెడ్డి, కలికి శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తులు ఆ కాలువకు పైప్ లైన్ వేసి అనాథరైజ్డ్‌గా నీరు పారించడానికి ప్రయత్నం చేస్తే , ఆయొక్క హరిజనులు జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఆర్‌డివో ఎంక్వయిరీ చేశారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, రెవిన్యూ, సర్కిల్ యిన్‌స్పెక్టర్, వీరంతా పైప్ లైన్ అక్రమంగా వేసినట్లు భావించి దాన్ని తీసివేశారు. గత సంవత్సరం డిసెంబర్ 9 వ తేదీనాడు సంఘటన జరుగుతే, ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 వ తారీకు నాడు అక్కడున్న రూరల్ సర్కిల్ యిన్‌స్పెక్టర్, రూరల్ అసిస్టెంట్ సబ్ యిన్‌స్పెక్టర్, వీరిరువురూ పై అధికారుల యొక్క ఆదేశాలు లేకుండానే , హరిజనులకు వ్యతిరేకంగా తిరిగి అక్కడికి పైప్‌లైన్ వేశారు. అది అన్యాయం అని చెప్పడానికి, అడగడానికి వెళ్లిన దళిత మహిళలను నానా బూతులు తిట్టి, వారిపై పోలీసులు దౌర్జన్యం చేశారు. వారిని తరిమికొట్టి పోలీసులు భూస్వాములకు అండగా నిలిచారు. ఈ విషయాలన్నీ జిల్లా కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. కానీ యింతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పంటకాలువకు అడ్డకట్ట వేసి , పైప్ లైన్ ద్వారా నీటిని భూస్వాముల పొలాలకు పారిస్తున్నారు. 65 నుండి 100 దళిత కుటుంబాలకు చెందిన పొలాలకు సాగునీరు అందక యిబ్బంది కలుగుతున్నట్లుగా వారు చెప్పడం జరిగింది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు, ఆర్ అండ్ బి వారు రైతులకు హక్కులేదని, పైప్‌లైన్ వేయడానికి వీలులేదని చెప్పారు. పోలీసు శాఖవారు ఒక సారి భూస్వాములకు హక్కులేదని,

పైప్‌లైన్ వేయడానికి వీలులేదని చెప్పారు. రూరల్ సర్కిల్ యిన్‌స్పెక్టర్ శంకరరెడ్డి అనే వ్యక్తి, రూరల్ అసిస్టెంట్ సబ్ యిన్‌స్పెక్టర్, వీరిద్దరు భూస్వాములకు అండగా నిలిచి, దళితుల మీద దౌర్జన్యం చేయడం, వారిపై అక్రమ కేసులు బనాయించడానికి ప్రయిత్నించడం జరిగింది. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్‌తో సవివరంగా ఎంక్వయిరీ చేయించి , కలికి రమణారెడ్డి, ఆయన కుమారులు కలికి రవీంద్రారెడ్డి, కలికి శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తులపై దళితులపై దౌర్జన్యం చేసినందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దళితులు తమకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ పోలీసు స్టేషనుకు వెడితే, దళిత మహిళల పట్ల అసిస్టెంట్ సబ్ యిన్‌స్పెక్టర్ అనుచితంగా ప్రవర్తించి, వారిని నానా బూతులు తిట్టి , దౌర్జన్యం చేసి తరిమికొట్టడం జరిగింది. అంతే కాకుండా అక్రమంగా పైప్‌లైన్ వేయించడం జరిగింది. దళితులు యిచ్చిన రిప్రజెంటేషన్ తమ ద్వారా పంపుతున్నాను. హోం మినిష్టర్ గారికి కూడా యింతకుముందు రెండు పిటిషన్స్ యివ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్‌తో ఎంక్వయిరీ చేయించి , రూరల్ సర్కిల్ యిన్‌స్పెక్టర్ మరియు ఎయస్ఐ మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాన్నినోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది

శ్రీ జి . రామకృష్ణారెడ్డి(పెద్దపల్లి): అధ్యక్షా, ఇది ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అంశం . ఎండోమెంట్స్ మినిష్టర్ సభలో లేరు. దేవాదాయ శాఖలో తెలంగాణా జిల్లాలకు ఒక డెప్యూటీ కమిషనర్ ఆఫీసు వుంది. హైదరాబాదులో ఒక ఆఫీసు వుంది. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి గుంటూరు, కాకినాడలలో రెండు డెప్యూటీ కమిషనర్ ఆఫీసులు, కర్నూలులో ఒక డెప్యూటీకమిషనర్ ఆఫీసు వున్నాయి. 10 జిల్లాలకు సంబంధించిన దేవాలయాలకు సంబంధించి దేవాలయాల పునరుద్ధరణ, కొత్త దేవాలయాల నిర్మాణానికి సంబంధించి రు. 50 వేల వరకు గ్రాంట్ చేసే అధికారం జిల్లాకు సంబంధించిన అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్స్ పరిధిలో వుంది. రు. 5 లక్షల వరకు శాంక్షన్ చేసే అధికారం డెప్యూటీ కమిషనర్ పరిధిలో వుంది. హైదరాబాదులో ఒకే ఆఫీసు వున్న కారణంగా , తెలంగాణా ప్రాంతంలో కొత్త దేవాలయాలు కట్టాలన్నా, దేవాలయాలను పునరుద్ధరించాలన్నా చాలా యిబ్బందిగా వుంది. ప్రభుత్వం జీవో నం. 702/ 28/ *2001* ద్వారా వరంగల్‌లో 4 జిల్లాలకు సంబంధించిన డెప్యూటీ కమిషనర్ ఆఫీసు పెట్టాలని గత ఆగస్టులో ఆర్డర్స్ యిచ్చింది. కానీ యిప్పటివరకు అక్కడ ఆఫీసును ప్రారంభించలేదు. దీనివల్ల ఆయా జిల్లాల ప్రజలకు యిబ్బందులు ఏర్పడుతున్నాయి. దేవాలయాల పునరుద్ధరణ, కొత్త దేవాలయాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో వుంటున్నాయి. తెలంగాణాలో దేవాలయాల నిర్మాణానికి సంబంధించి అవకతవకలు జరగడమే కాకుండా సరియగు ఆదరణ లేకుండా వుంది. ఇవన్నీ విని చర్య తీసుకోవలసిన మంత్రిగారు సభలో లేరు. తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.జీరో అవర్‌లో మంత్రులు మేము చెప్పేది ఆలకించకుండా ముచ్చట్లు పెడుతున్నారు.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవసభ్యులు రెయిజ్ చేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా వరంగల్‌లో డెప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని నెలకొల్పవలసిందిగా వారు అడుగుతున్నారు. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తానని తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

جناب سید سجاد- میرے حلقہ کاروان میں پانی کی بہت زیادہ قلت ہے گرما کا موسم ہے- لوگ پانی کے ایک ایک خطرہ کیلئے ترس رہے ہیں- جیسے مراد نگر، مغل کا نالہ، کاکتیہ کالونی، ٹولی چوکی، بابو گھاٹ اور اکبر باغ وغیرہ میں پانی نہیں آرہا ہے- یہاں سے پانی کے ٹینکرس بھی نکال دیئے گئے- لوگ پانی کے ایک ایک بوندہ کیلئے ترس رہے ہیں- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ میرے حلقہ کیلئے پچاس لاکھ روپے گرانٹ دی جائے پانی کیلئے غریب عوام تڑپ رہی ہے- پانی کے انتظام کیلئے ہنگامی اقدامات کئے جائیں- غریب لوگ پانی حاصل کرنے کیلئے راتوں میں جاگ رہے ہیں اور دن میں کام کیلئے جارہے ہیں- راتوں میں جاگنے کے باوجود صرف انھیں پانی10 / 15 منٹ مل رہا ہے- میں متعلقہ منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ فوری پانی کا انتظام کیا جائے-

جناب این ایم فاروق- سجاد صاحب نے کہا ہے میں نوٹ کرلیا ہوں -پانی کی قلت کے تعلق سے شہر حیدرآباد وسکندرآباد کے ایم ایل ایز کی ایک میٹنگ طلب کرنے والا ہوں -

---

ఉ 10.20

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం ఉన్నత విద్యాశాఖ మంత్రి గారికి సంబంధించినది. 13 నెలల నుంచి జీతాలు లేని కంట్రాక్ట్ లెక్చరర్లకు సంబంధించిన సమస్య. ఈ త్రీ మ్యాన్ కమిటీకి సంబంధించిన రిపోర్టు ప్రకారం సుమారు 4500 మంది జూనియర్ లెక్చరర్స్ 3,000 ల మంది, డిగ్రీ కాలేజీకి సంబంధించి 1500 మందిని పోస్ట్ చేసిన తరువాత ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వలేదు. వారంతా నాలెడ్జ్ సొసైటీని ప్రమోట్ చేయవలసిన వారు. సరస్వతీ తల్లి బిడ్డలు. వారికి భోజనాలకు లేకపోతే ఎలా? అందుకోసం అనేక సార్లు రిప్రజెంట్ చేసినా ఏ రకమైన పరిష్కారం రావడం లేదు. దయచేసి మంత్రి గారు ప్రభుత్వం వైపు నుంచి ఈ విషయానికి సంబంధించి మేము రెగ్యులర్‌గా పెట్టలేము అందుచేత కంట్రాక్ట్ లెక్చరర్స్‌ని పెడుతున్నాము అంటున్నారు. ఒక నెల వేతనం రాకపోతేనే ఆందోళనగా ఉంటుంది. అలాటిది 13 నెలలు వేతనం లేకపోతే ఏ రకంగా వారు పని చేస్తారు? కనీసం కాన్షస్‌తో పని చేయడానికి వీలు పడదు. ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పాను కాని పెడచెవిన పెడుతున్నారు. కనీసం ఒక్కసారి కూడా ఆలోచన చేయడం లేదు. దయచేసి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

SRI Y. RAMA KRISHNUDU: Madam Speaker , it has been noted down and I will pass on the information to the concerned Minister.

శ్రీమతి పి. సుభద్ర (ఆసిఫాబాద్):- అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ అండ్ బర్నింగ్ ఇష్యూ. ఇది ఎనర్జీ మరియు కోల్ మినిస్టర్ గారికి సంబంధించింది. ఆదిలాబాద్ జిల్లా, అసిఫాబాద్ కాన్‌స్టిట్యుయన్సీలో బెల్లంపల్లిలో సింగరేణి కాలరీస్ ఉన్నాయి. ఎల్లందు తరువాత బెల్లంపల్లిలో ఈ మైన్స్ స్టార్ట్ అయ్యాయి. అక్కడ 5 మెగావాట్ల పవర్ జనరేట్ యూనిట్ ఉంది. అదే విధంగా 6 వేల పాప్యులేషన్ ఉంది. రెసిడెన్షియల్ క్వార్టర్స్ అన్ని ఫెసిలిటీస్‌తో ఉన్నాయి. రోడ్లు ఉన్నాయి. కోల్‌మైన్‌కు సంబంధించి స్టోర్స్ డిపార్ట్‌మెంట్, పక్కా బిల్డింగ్స్ కాంపౌండ్ వాల్స్ ఉన్నాయి. మెయిన్ రైల్వే రూట్ ఉంది. నేషనల్ హైవే 16 కూడా ఉంది. మెడికల్ కాలేజ్ శాంక్షన్ అయ్యి కన్‌స్ట్రక్షన్ ప్రోగ్రెస్‌లో ఉంది. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ఉంది. 150 బెడెడ్ హాస్పిటల్ ఉంది. డిగ్రీ కాలేజ్ ఉంది. 5 జూనియర్ కాలేజ్‌స్ ఉన్నాయి. అంత డెవలప్ చేసిన బెల్లంపల్లి పట్టణంలో ఈ మధ్యన సింగరేణి వారు అక్కడ

ఉన్నటువంటి పవర్ హౌస్‌ను స్టోర్స్‌ను, గ్యారేజ్‌ను వర్క్‌షాప్‌ను క్లోజ్ చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. మార్చి ఫస్ట్ నుంచి ఇది క్లోజ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆల్‌రెడీ పవర్ హౌస్ గేట్స్ మూసి అక్కడున్న వర్కర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ ఏరియాలో ఉన్నటువంటి కోల్ చాలా ఫైన్ క్వాలిటీ. సి గ్రేడ్ కోల్ వస్తుంది. మార్కెట్‌లో దానికి మంచి రేటు ఉంది. కొత్తగా డోర్లీ, శ్రావణపల్లి మైన్స్ రానున్నాయి. అంతే గాక కోల్ –82 ఓపెన్ కాస్ట్ బొగ్గు తెస్తున్నారు. మరి ఇవన్నీ మంచిగా ఉండగా అక్కడ ఉన్నటువంటి పవర్ హౌస్ 33, 19, 133 లో స్టార్ట్ చేసిన పవర్ హౌస్. నాలుగు బాయిలర్స్ నడుస్తున్నాయి. 5 మెగావాట్ల యూనిట్స్ పవర్ జనరేట్ అవుతున్నది. నాలుగు బాయిలర్స్‌లో రెండు బాయిలర్స్ రీప్లేస్ చేయవలసిన అవసరం ఉంది. ఒక బాయిలర్ ఆల్‌రెడీ మెటీరియల్ తెచ్చి ఉంది. ఇంకో బాయిలర్‌కు రు.40 లక్షలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇంకో పది సంవత్సరాలు బాయిలర్స్ పని చేయవలసిన అవసరం ఉంది. అలాంటి పవర్ హౌస్ బంద్ చేయడానికి సింగరేణి కాలరీస్ వారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ పవర్ హౌస్ 33 లో స్టార్ట్ చేశారు. అదే కాలంలో కొత్తగూడెంలో ఉన్న పవర్ హౌస్ స్టార్ట్ అయింది.

మేడమ్ స్పీకర్:– ఇది జీరో అవర్.

శ్రీ కె. సుబ్బారాయుడు:– మేడమ్ గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. వాటి పైన తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ పి. బాబు మోహన్(ఆంధోల్):– అధ్యక్షా, వర్ధమాన నటి ప్రత్యూష దారుణ హత్య గురించి మనం పేపర్లలో చూస్తున్నాము. టివిలో, పేపర్లలో ఆ తల్లి పడే ఆవేదన చూస్తున్నాము. ఆ అమ్మాయి తెలుగులో చాలా చిత్రాలలో చేసింది. మొదట రాయుడు సినిమాలో చేసింది. అందులో నేను కూడా నటించాను. చాలా ఇన్నోసెంట్ గర్ల్. ఆమె ప్రియుడికి అతని తలిదండ్రులకు ఏదో గొడవ వచ్చి మందు తాగి చనిపోయారన్నారు. తరువాత గొంతు మీద ఏవో గుర్తులున్నాయి, గాట్లు ఉన్నాయి అన్నారు. పోస్ట్‌మార్టమ్ జరిపిన తరువాత రిపోర్టులో ఖచ్చితంగా హత్య అన్నారు. గ్యాంగ్ రేప్ అన్నారు. ఇంత దారుణమైన హత్యను నేను మా సినీ నటులు అందరమూ ఖండిస్తున్నాము. ఈ విషయంలో ఖచ్చితమైన కఠినమైన చర్య తీసుకోవాలి. వేరే ఎవరైనా ఇలాంటి చర్యకు తలపడకుండా భయపడే విధంగా అంత కఠినమైన చర్య దోషులపైన తీసుకోవాలని మంత్రి గారని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి:– సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

మేడమ్ స్పీకర్:– స్పెషల్ మెన్షన్ బై దుర్గా ప్రసాద్.

శ్రీ బి. దుర్గా ప్రసాద్ రావు(గూడూరు):– అధ్యక్షా, ఇది సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారికి సంబంధించినది. నా నియోజక వర్గం కోట మండలంలో నిన్న సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో వెంకటేశ్వర రావు, జనార్ధన రావు అన్న ఇద్దరు విద్యార్థులు విషం తీసుకుని చనిపోయారని ఈ రోజు పేపర్లో చూడడం జరిగింది. అయితే అక్కడ స్థానికంగా కొంతమంది వ్యక్తులు తెలియజేయడం అక్కడున్న ప్రిన్సిపాల్ 9 సంవత్సరాల నుంచి ఉంటున్నాడు. గతంలో కూడా ఎంతోమంది ని వేధింపులకు గురి చేశాడని తెలియజేస్తున్నారు. మంత్రి గారు సమగ్రంగా విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు:- సంఘటన తెలిసిన వెంటనే జిల్లా కలక్టర్‌గారి నుంచి నివేదిక తెప్పించుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. జనార్ధన్ (చిన్నూరు):- అధ్యక్షా, 25 వ తేదీ అర్ధ రాత్రి 2.00 గంటలకు సింగరేణీ బొగ్గు గని మందమర్రి లో కెకె -2 డివిజన్ మైన్స్‌లో పని చేస్తున్న సమయంలో పై కప్పు కూలి నలుగురు మనుషులు చనిపోవడం ఒక మనిషి తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మంత్రి గారికి నా విన్నపం ఏమంటే చనిపోయిన నాలుగు కుటుంబాల వారి సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించవలసినదిగా కోరుతున్నాను. చికిత్స పొందుతున్న వ్యక్తికి నిమ్స్‌లో ట్రీట్‌మెంట్ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. చనిపోయిన వారి కుటుంబాలకు రు.5.00 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇప్పించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. అంతే కాకుండా దీనికి బాధ్యులైన వారిపైన కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఏదైతే పని స్థలంలో ఆఫీసర్స్ సక్రమంగా ఇన్స్‌ఫ్క్ట్ చేయనందువల్ల పై కప్పు కూలి కార్మికులు చనిపోతున్నారు. అలాంటి పని స్థలాన్ని ఇన్స్‌ఫ్క్ట్ చేసి సంబంధిత అధికారి పై కఠిన చర్య తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- గౌరవ సభ్యులు చెప్పినట్లు సింగరేణీ కాలరీస్ మందమర్రి ఏరియాలో 25 వ తేదీన తెల్లవారుజాము న ప్రమాదం జరిగింది. ఆ సమయంలో 458 మంది కార్మికులు పని చేస్తున్నారు. ప్రమాదంలో 8 మంది చిక్కుకున్నారు. అందులో నలుగురు మరణించారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయం కాని, మిగతా విషయాలు కాని ఆలోచించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. జి కుతూహలమ్మ:- అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి సంఘాల వారు ఇచ్చిన అర్జీ. 1995 నుంచి వారికి ఉద్యోగాలలో ప్రమోషన్స్ లేవని చెబుతున్నారు. గత డిసెంబరులో పార్లమెంటులో ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల కు ప్రమోషన్ ఇవ్వాలని చెప్పి బిల్ కూడా పాస్ చేశారు. అది అమలుపరచాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ.10.30

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : - అధ్యక్షా, ఈవేళ మనం వార్తా పత్రికల ద్వారా చూస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను డిస్‌బ్యాండ్ చేసే ఆలోచనలో ఉంది. అలా ఎఫ్‌సిఐని డిస్‌బ్యాండ్ చేస్తే ఆల్టరేనేటివ్ సిస్టం ఎవాల్వ్ కాలేదు. ఎవాల్వ్ కాని పరిస్థితులలో ఎఫ్‌సిఐ డిస్‌బ్యాండ్ అని చెబితే రైతాంగం మినిమం సపోర్టు ప్రైస్ విషయంలో తీవ్రమైన కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి ఈ హౌసులో యూనానిమస్‌గా ఒక రిజల్యూషనును పాస్ చేసి కేంద్ర ప్రభుత్వం పైన రాష్ట్ర ప్రభుత్వం నుంచి వత్తిడి తీసుకు వస్తే బాగుంటుంది. కారణం ఏమిటంటే, మంత్రి వర్గంలో ఎట్టి పరిస్థితులలో మేము దీనిని అడ్డుకుంటామని, కానివ్వమని అంటున్నారు కానీ కేంద్రంలో శాంతకుమార్ గారు రెండు మూడు సార్లు దీన్ని గురించి మాట్లాడేరు. ప్రభుత్వం ఒప్పుకుంటే, "This House unanimously resolves to appeal to the Government of India not to disband the Food Corporation of India, keeping in view…."

డా. కోడెల శివప్రసాదరావు ః– అధ్యక్షా, పిటిషన్సులో రిజల్యూషను అనేది సాంప్రదాయం కాదు. సభలో ఇంతకు ముందు దీన్ని గురించి మాట్లాడటం జరిగింది. దీనిని వ్యతిరేకించాము. ప్రస్తుతం ఆ సమస్య లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, గౌ.ప్రతిపక్ష నాయకులు ఇంపార్టెంట్ ఇష్యూ రెయిజ్ చేశారు. అందుచేత నేను రిక్వెస్టు చేసేది, వాళ్లు ఈ సబ్జెక్టు మీద డిస్కస్ చేయాలంటే హౌస్ దానిని నిర్ణయించవచ్చు. ఇప్పుడు రిజల్యూషను అంటే సందర్భం కాదు. ఒకవేళ ఇష్యూ ఇంపార్టెంటు కాబట్టి తమరు పోస్టు చేయండి, డిస్కస్ చేద్దాము. హౌసు రిజల్యూషను కావాలంటే డిస్కస్ చేద్దాము.

MADAM SPEAKER: I will fix a meeting of Floor Leaders. ఫ్లోర్ లీడర్సుని నా ఛాంబరుకు పిలుస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య : – అధ్యక్షా ..

మేడమ్ స్పీకర్ః– నర్సింహయ్య గారూ, స్పెషల్ మెన్షన్‌కి పర్మిషను తీసుకోకుండా ఎట్లా మాట్లాడతారు? పర్మిషను తీసుకోలేదు మీరు. కొన్ని పద్ధతులున్నాయి. "I want to speak " అంటే ఎట్లా?

( శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

MADAM SPEAKER: Rajasekhara Reddy Garu has taken permission from me. Chief Whip has taken permission from me. You have to take similar permission.

## అర్జీ సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య ః– అధ్యక్షా, ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రేడ్ 2 తెలుగు పండితుల గురించిన సమస్య.

( మేడమ్ స్పీకరుకు అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: Tea break for ten minutes.

(The House then adjourned at 10.34 a.m. for tea break)

( సమావేశం తిరిగి 10 . 53 ని. లకు సమావేశమైంది )
( శ్రీ ఎం వి కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

CHAIRMAN: All papers are deemed to have been laid on the Table.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

1. A Copy of the 24th Annual Report of Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 1998-99, as required under Section 619-A of Indian Companies Act, 1956.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## (1) వరంగల్ జిల్లాలోని కొన్ని దేవాలయాల పునరుద్ధరణకు సంబంధించి

శ్రీ డి. శివరామరాజుః

వరంగల్లు జిల్లాలోని కొన్ని దేవాలయాల పునరుద్ధరణ విషయంలో ఇచ్చిన పై నోటీసుకు ఈ క్రింది సమాచారాన్ని సమకూర్చడమైంది .

1 . **శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం, పలిమిడి గ్రామం, పాలకుర్తి మండలం .**

దేవాలయ పునరుద్ధరణకు సహాయంగా సర్వ శ్రేయోనిధి నుండి రు 10,400/- ల మొత్తాన్ని మంజూరు చేయడం జరిగింది . ఈ మొత్తాన్ని 1986వ సంవత్సరంలో విడుదల చేయడం కూడా జరిగింది . ఈ దేవాలయ పునరుద్ధరణకు సర్వశ్రేయో నిధి నుండి సహాయం కొరకు 1986 నుండి ఈ రోజు వరకు తదుపరి ప్రతిపాదన అందలేదు .

2. **<u>శ్రీ సోమేశ్వర, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, పాలకుర్తి గ్రామం, మండలం .</u>**

ఈ దేవాలయ పునరుద్ధరణకు సహాయంగా సర్వశ్రేయో నిధినుండి 1980వ సంవత్సరంలో, రు 41,100 /- ల మొత్తాన్ని మంజూరుచేయడం జరిగింది . ఆ మొత్తాన్ని విడుదల చేయడం కూడా జరిగింది . ఈ దేవాలయ పునరుద్ధరణకు సహాయంగా 1986వ సంవత్సరంలో సర్వశ్రేయో నిధినుండి రు 88,000/- ల మొత్తాన్ని కూడా మంజూరు చేయడం జరిగింది . ఈ మొత్తం విడుదలకు ప్రతిపాదనలు అందనందున ఈ మొత్తం రద్దు అయింది . ఈ దేవాలయ పునరుద్ధరణకు సర్వశ్రేయో నిధి నుండి సహాయం కోసం 1986 తరువాత ప్రతిపాదనలేవీ అందలేదు .

3 . **<u>శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, నరసింహులు పేట గ్రామం, మండలం .</u>**

1974 లో ఈ దేవాలయ పునరుద్ధరణ కోసం సర్వశ్రేయో నిధి నుండి రు 10,000/- ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది . మరల 11980 సంవత్సరంలో , ఈ దేవాలయ పునరుద్ధరణ కోసం సర్వశ్రేయోనిధి నుండి రు 1,24,500/-ల మొత్తాని మంజూరు చేయడమయింది . సదరు మొత్తంలో, రు 49,500/-ల మొత్తాన్ని ఇదివరకే విడుదల చేయడమయింది . మరల 1986 సంవత్సరంలో, సర్వశ్రేయోనిధి నుండి రు 1,00,000/-ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది . సదరు మొత్తాన్ని కూడా విడుదల చేయడమయింది . సర్వశ్రేయోనిధి మంజూరు కోసం తదుపరి ప్రతిపాదనలేవీ 1986 సంవత్సరం తర్వాత అందలేదు .

4 . <u>శ్రీ బమ్మెర పోతన దేవాలయం, పాలకుర్తి గ్రామం, వరంగల్లు జిల్లా .</u>

ఈ దేవాలయ పునరుద్ధరణ కోసం సర్వశ్రేయో నిధి నుండి పైకం మంజూరు నిమిత్తం ఎట్టి ప్రతిపాదనలు అందలేదు .

5 . **<u>శ్రీ భద్రకాళి దేవాలయం, హన్మకొండ పట్టణం, వరంగల్లు జిల్లా .</u>**

ఈ దేవాలయ పునరుద్ధరణ కోసం 1982 సంవత్సరంలో సర్వశ్రేయో నిధి నుండి రు 15,000/-ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది . సదరు మొత్తాన్ని కూడా విడుదల చేయడమయింది . మరల 1980 సంవత్సరంలో సర్వశ్రేయో నిధి నుండి రు 1,78,500/-ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది . ఈ మొత్తాన్ని విడుదల చేయడం కూడా జరిగింది .

ఈ దేవాలయానికి రాజగోపురం నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేయవలసిందిగా హన్మకొండ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ ఎం ధర్మారావుగారు కోరారు . ఈ విషయంలో వరంగల్లులోని దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు నుండి ప్రతిపాదనలు అందవలసి ఉంది .

కరీంనగరులోని దేవాదాయ శాఖ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుండి ప్రతిపాదనలు అందినమీదట, రు 25,30,000/–ల ఖర్చుతో రాజగోపురం నిర్మాణం కోసం అంచనాను 15 .01 . 2001 తేదిగల కమీషనరు ఆర్ సి నెం ఎస్ 4/66081/2001తో, తాత్కాలికంగా ఆమోదించడమయింది .

శ్రీ బి రాజయ్య : అధ్యక్షా, వరంగల్ జిల్లాలో దరిదాపు 200 పైన దేవాలయాలు ఉన్నాయి . కాకతీయుల కాలంలో నిర్మించిన దేవాలయాలు . మంత్రిగారు కేవలం ఒక 5 దేవాలయాలకు మాత్రమే సిజిఎఫ్ నిధులు మంజూరుచేయడం జరిగింది . అయినా చాలా సంతోషం . జిల్లాలో ఆనాడు కాకాతీయులు నిర్మాణం చేసిన దేవాలయాలలో కొన్ని పునరుద్ధరణలో ఉన్నాయి . అట్టి దేవాలయాలను చూచిన పాపాన పోకుండా శిధిలావస్థలో వున్న దేవాలయాలన్నింటికి సిజిఎఫ్ నిధులు మంజూరుచేసి పునరుద్ధరించాలని మనివిచేస్తున్నాను . ముఖ్యంగా, నా నియోజకవర్గంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ప్రతినిత్యం భక్తులు పూజలుచేస్తూ, మొక్కులు చెల్లించుకున్న పరిస్థితి ఉంది . ఆ దేవాలయం చాలా ప్రతిష్టాత్మకమైన దేవాలయం . దానికి సిజిఎఫ్ నిధులు మంజూరుచేసి వైభవంగా తీర్చిదిద్దాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను .

కుంకుమేశ్వర స్వామి దేవాలయం పరకాల పట్టణంలో ఉంది . ఇది కూడా రోజూ భక్తులు వచ్చి రద్దీగా ఉంటూ పూజలు చేసే పరిస్థితి ఉంది కాబట్టి దీనికి కూడా నిధులు మంజూరు చేయాలని మనవిచేస్తున్నాను . వెలిశాల గ్రామంలో కాకతీయుల కాలంలో కట్టిన శివాలయం చాలా చక్కగా ఉన్న దేవాలయం . దీనికి సంబంధించి మంత్రిగారికి ఇంతకుముందే రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది . దీని పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను . ఉ.11.00

అదే విధంగా శివాలయం, పరకాల పట్టణంలో చాలా చక్కటి దేవాలయం. అక్కడ భవనం, గుళ్లు వున్నాయి. వాటిని పునరుద్ధరణ చేయాలని మనవి చేస్తున్నాను. బుగులోని వెంకటేశ్వర స్వామి దేవాలయం తిరుమలగిరి లోని రేగుంట మండలంలో వుంది. దానిని యాత్రిక స్థలంగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఎస్టిమేషన్ వేసి, సర్వే చేయించడం కూడా జరిగింది. దానికి కూడా నిధులను మంజూరు చేసి ఒక మంచి యాత్రిక స్థలంగా తయారు చేయాలని మనవి చేస్తున్నాను.

రామప్ప గుడి దగ్గర శివాలయం వుంది. దానిని కాకతీయుల కాలంలో చెరువుతో పాటు నిర్మాణం చేసారు. దానికి కూడా నిధులను మంజూరు చేసి పూర్వపు వైభవాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లిలో ఒక శివాలయం వుంది. దానికి కూడా సి.జి.ఎఫ్. నిధులను ఇవ్వాలని కోరుతున్నాను. వేణుగోపాల స్వామి దేవాలయం రేగుంట గ్రామంలో వుంది. అదే విధంగా జూకల్లు గ్రామంలో శివాలయం వుంది. ప్రజలు కొంత నిధిని తయారు చేసి దానిని నిర్మించడం జరిగింది. మేము చెప్పినప్పటికీ కూడా అక్కడ వున్న అధికారులు ఏ విధంగానూ నిధులు మంజూరు చేసి ఇవ్వాలనే ఆలోచలో లేకుండా వున్నటువంటి వాటిని తప్పకుండా పరిశీలించాలని కోరుతున్నాను.

ఈ రోజు నాగరికత పెరిగిన కొలదీ ప్రజలలో దైవభక్తి పెరుగుతోంది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని వరంగల్లు జిల్లాలో శిధిలావస్థలో వున్న దేవాలయాలనన్నిటినీ కూడా సర్వే చేయించి నిధులు మంజూరు చేయించి వాటిని పునరుద్ధరించాలని కోరుతున్నాను. అలాగే, రెండు సంవత్సరాలుగా నా నియోజక వర్గంలోని వీకర్ సెక్షన్స్ కాలనీలలో దేవాలయాల నిర్మాణం తీసుకోవాలి. వాటికి నిధులను మంజూరు చేస్తామనే ప్రతిపాదనలకు అనుగుణంగా నేను రిప్రజంటేషన్ ఇచ్చి, ల్యాండ్ కూడా సేకరించి తీర్మానం ద్వారా పంపించడం జరిగింది. 15 వీకర్ సెక్షన్స్ కాలనీలలో ఆ దేవాలయాల నిర్మాణాన్ని చేయడానికి తక్షణమే మంత్రిగారు నిధులను మంజూరు చేసి, భక్తుల యొక్క కోరికలను మన్నించవలసిన అవసరం వుంది కాబట్టి మంత్రిగారు వెంటనే

నిర్ణయం తీసుకొని, వాటికి అన్నిటికీ సమాధానాలు చెప్పి, జిల్లాలో వున్న అన్ని దేవాలయాలను పునరుద్ధరించడానికి నిధులను మంజూరు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. ఎన్.సుధాకర రావు (చెన్నూరు): అధ్యక్షా, ఎండోమెంట్స్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, ప్రత్యేకంగా సి.జి.ఎఫ్. ప్రతిపాదనలు లేవని అంటున్నారు. ఒలిమిడి సీతారామస్వామి దేవాలయానికి ఒక ప్రత్యేకత వుంది. ఇప్పటికీ సీతారామ స్వామి వారి దేవాలయానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు రావడం జరుగుతోంది. ఇది చెన్నూరు నియోజక వర్గంలో ముఖ్యమైన దేవాలయంగా అందరూ భావిస్తున్నారు. కాని దానిని ఇంతవరకూ ఎవరూ పట్టించుకోవడం లేదు. దానికి సి.జి.ఎఫ్. నిధులను మంజూరు చేయించాలని కోరుతున్నాను. దానికి 15 ఎకరాల తడి, 45 ఎకరాల డ్రై భూమి కూడా వుంది. ఇప్పటి వరకు దాని మీద రు.2,400/- ఇన్‌కమ్ మాత్రమే వస్తోంది. డెప్యూటీ కమీషనర్ ఒకరి చేత ప్రత్యేకంగా దాని మీద, ఇంకా నా నియోజక వర్గంలో ఇతర టెంపుల్స్ మీద ఎంక్వైరీ చేయించవలసిందిగా కోరుతున్నాను.

అలాగే వరంగల్‌కు డెప్యూటీ కమీషనర్ పోస్ట్ శాంక్షన్ అయింది. వారు లేక ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. ఆ విషయంలో కూడా వెంటనే చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. పాలకుర్తిలో శివాలయం ఒకటుంది. బమ్మెర పోతన వలె సోమనాధుడు కూడా కవి. సోమనాధుని పేరు మీద ఒక శివాలయం వుంది. వైశ్యులకు అది పవిత్రమైన దేవాలయం. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు అక్కడకు రావడం జరుగుతోంది. అక్కడకు ప్రతి శివరాత్రికి 2 నుంచి 3 లక్షల మంది భక్తులు రావడం జరుగుతోంది. దానికి ఇంతవరకూ ఇచ్చే కామన్ గుడ్ ఫండ్సే కాకుండా ప్రత్యేకంగా నిధులను ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. శివరాత్రికి అక్కడకు వచ్చి ఉత్సవాలను చూడవలసిందిగా మంత్రిగారిని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

దానికి ఆదాయం రు.13.00 లక్షల వరకు వస్తుంది. కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇంకా నిధులను ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఒక టూరిస్ట్ సెంటర్‌గా దానిని అభివృద్ధి చేసేందుకు టూరిజం మంత్రిగారు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారు. బమ్మెర పోతన స్మారక మందిరం నిర్మాణానికి సంబంధించి గత ఎండోమెంట్ మినిస్టర్‌గారు, మా తండ్రిగారు యతిరాజారావు గారు వున్నపుడు, విజిట్ చేసారు, మందిర నిర్మాణాన్ని చేపట్టడానికి జిల్లా కలెక్టర్ ఒక ప్రాజక్ట్ రిపోర్ట్ తయారు చేసారు. ఏమీ లేదని మంత్రిగారు అన్నారు. మంత్రిగారు అది క్లారిఫై చేయాలి. అప్పుడు తయారు చేసిన ఫైల్ వుంది. బమ్మెర పోతన స్మారక మందిరాన్ని నిర్మించి, పోతన గౌరవాన్ని కాపాడడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

నరసింహులు పేటలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం నియోజక వర్గంలోని ముఖ్యమైన దేవస్థానం. లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం దీనికి ప్రక్కనే సెపరేట్‌గా వుంది. అయితే లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానకి ఒక ట్రస్ట్ లేదు. దానికి కూడా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి భూమి కూడా వుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే జన్మభూమి వచ్చిన సందర్భంగా నరసింహులు పేటకు టి.టి.డి. వారు కళ్యాణ మండపాన్ని శాంక్షన్ చేసారు. దానికి టి.టి.డి. కార్యవర్గం కూడా అనుమతినిచ్చింది. అందుకు గాను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అదే విధంగా టి.టి.డి. చౌల్ట్రీ ఒక ప్రక్కకు పూర్తిగా ఒరిగిపోయింది. ఎస్.ఇ., సి.ఇ., లకు చెప్పినప్పటకీ, వారు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. అది నిరుపయోగంగా వుంది. దానిని వెంటనే టి.టి.డి. ఇ.ఒ. గారికి తెలియజేయాలని కోరుతున్నాను. తరువాత చెన్నూరులోని వీరప్ప టెంపుల్‌కు రు.1,78,000 ఇచ్చారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా మహిళలు కడుతున్న టెంపుల్‌కు ముఖ్యమంత్రిగారు రు.2.00 లక్షలు ఇచ్చారు, 22-5-2000 నాడు ఆర్డర్ ఇస్తూ దాదాపు రు.10.00 లక్షలు శాంక్షన్ చేయమని డిపార్ట్‌మెంట్ వారికి చెప్పగా, వారు ఇంతవరకూ ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. కనుక ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ, తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇది సేవా రంగంలో ఎంతో ఉపయోగపడుతుంది. టెంపుల్స్ రినోవేషన్ ప్రతిపాదనలు చేస్తే సరిపోదు, మీ ఆఫీసర్స్ కూడా పని చేయాలి, అందుచేత వారు సరిగా పనిచేసేలా చూడమని మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే మా సొంత గ్రామం వటపర్తిపల్లిలో శివాలయం, రామాలయాల గురించి అడగడం జరిగింది, దానికి కూడా చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ ఎం.ధర్మారావు (హనుమకొండ): అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ఆనాడు కాకతీయుల కాలం నాడు నిర్మించిన దేవాలయాలు వుండగా, ఆధునికంగా ఈ మధ్య కట్టిన దేవాలయాలు మరికొన్ని వచ్చాయి. కాని అనేక వందల సంవత్సరాల క్రిందట అంటే సుమారు 700 సంవత్సరాల క్రిందట నిర్మించబడిన రామప్ప దేవాలయం కాని, భద్రకాళి దేవాలయం కాని ప్రపంచ వ్యాప్తంగా విశిష్టత పొందిన వేయి స్తంభాల గుడి కాని ఈనాడు నిరాదరణకు గురవుతున్నాయి. ఈ మధ్య కాలంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు వాటి పునరుద్ధరణకు కొన్ని కార్యక్రమాలను చేపట్టడం చాలా సంతోషదాయకం. ముఖ్యంగా రామప్ప గుడి పరిసర ప్రాంతాలను చూసినట్లయితే అవి ఎంతో అధ్వాన్నంగా వున్నాయి. రామప్ప తటాకాన్ని ఆనుకునే వున్న రామప్ప దేవాలయం కృంగిపోయి, ప్రమాదకరమైన పరిస్థితులలో వుంది. రేపు రాబోయే శివరాత్రికి అక్కడ పునఃప్రతిష్ట కార్యక్రమం కొనసాగుతోంది కాబట్టి, ఆ కార్యక్రమాలలో భాగంగా అక్కడి పరిసర ప్రాంతాలను మెరుగుపరచేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేకంగా నిధులను కేటాయించి, శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే విశిష్టత కలిగిన తల్లి భద్రకాళి దేవాలయ ప్రాముఖ్యతను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన వుంది. రాష్ట్ర ప్రభుత్వానికి గత 2 సంవత్సరాల క్రిందట గోపురాన్ని నిర్మాణం చేయడం కోసం ప్రతిపాదనలు పంపిస్తే, మంత్రిగారు దానికి స్వయంగా రు.25.00 లక్షల మేరకు ఆమోదించామని చెబుతున్నారు, కాని ఇంత వరకు అవి ఆమోదించబడినట్లుగా ఏ విధంగాను మాకు ఉత్తర్వులు అందలేదు. ప్రభుత్వం నిర్దిష్టంగా ఆమోదించినట్లయితే, కామన్ గుడ్ ఫండ్ నుంచి రు.20.00 లక్షలు ఇచ్చినట్లయితే, రు.5.00 లక్షలు లోకల్ ప్రజల నుంచి సేకరించి నిర్మాణం చేయడానికి ఏ రకమైన ఇబ్బందులూ లేవు.

అదే విధంగా వేయి స్తంభాల గుడి చాలా విశిష్టమైన గుడి, ప్రత్యేకంగా పేరున్న గుడి. ఈ మధ్య టూరిస్టులు విపరీతంగా వస్తున్నారు కాబట్టి ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు ఏవైతే సర్వే చేసారో, దానికి కావలసిన భూ సేకరణ చేయడానికి గాను, రీ సెటిల్‌మెంట్‌కు గాను పేమెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేసినట్లయితే, ఆక్రమించబడిన భూ భాగాన్ని ఖాళీ చేయించేందుకు వెసులుబాటు కలుగుతుంది.
ఉ.11.10

ఈ రెండిటితోబాటు హనుమకొండ పట్టణంలోఉన్న సిద్ధేశ్వరాలయం పురాతన కాలంనాటి కాకతీయులది. 22 ఎకరాల పైచిలుకు ఆలయ భూమి అన్యాక్రాంతం అయింది. ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. మంత్రిగారు వెంటనే స్పందించి ఆ భూమిని అన్యాక్రాంతం కాకుండా కోట్లాది రూపాయల ప్రాపర్టీని రక్షించారు. ఆ భూమి చుట్టూ పెద్ద కాంపౌండ్‌వాల్ వేసి ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడంకోసం సంబంధిత పూజారులు ఈ కోట్లాది రూపాయల భూమిని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి తక్షణమే ఈ విషయాన్ని పరిశీలించడం కోసం ఒక ఉన్నతాధికారిని హైదరాబాదు నుండి డెప్యూట్ చేసి ఆ వాస్తవ పరిస్థితులను పరిశీలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రాష్ట్రంలో డెప్యూటి కమీషనర్ కార్యాలయాలను అన్ని చోట్ల ఉండే విధంగా రాష్ట్రప్రభుత్వం ఈ మధ్యనే చర్యలు తీసుకోవడం జరిగింది. అనేక సంవత్సరాలుగా వరంగల్ జోనల్ హెడ్‌క్వార్టర్‌గా ఉన్నప్పటికీ డెప్యూటీ కమీషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయకపోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేయడం జరిగింది. క్రితం సంవత్సరం అక్టోబరు నుండి ఇప్పుడు ఫిబ్రవరినెల అంటే దాదాపు ఐదారు నెలలయినా ఈ డెప్యూటీ కమీషనర్ కార్యాలయాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు. ఈ కార్యాలయం ఏర్పాటు చేస్తే అక్కడ వచ్చే ఇబ్బందులు ఏమిటి? ఎవరినయినా ఒకర్ని డిజిగ్నేట్ చేస్తే బాగుంటుంది. ఎల్లయ్య అయినా, పుల్లయ్య అయినా ఎవరయినాసరే. రేపటికి రేపు డెప్యూటీ కమీషనర్ కార్యాలయాన్ని ఇనాగ్యురేట్ చేసి దానికి ఒక ఇన్‌ఛార్జ్ ఆఫీసర్‌ని ఏర్పాటు చేసి తక్షణమే ఆ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారా, లేదా తెలియచేయమనండి. కాకతీయ రాజులు కట్టిన కట్టడాలను పరిరక్షించడంతోబాటు ఆధునికంగా ఏర్పాటు చేసిన దేవాలయాలను పునరుద్ధరించడం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా డెప్యూటీ కమీషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, రేపటికి రేపు ఆ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు గైకొనాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు: వరంగల్ జిల్లాలో వారి వారి ప్రాంతాలలోని సుప్రసిద్ధ దేవాలయాల పునరుపద్ధరణ గురించి ఇ ముగ్గురుశాసనసభ్యులు మాట్లాడడం జరిగింది. ప్రత్యేకంగా వరంగల్ జిల్లాకి 1995 నుండి 22.12.2001 వరకూ రెన్యువేషన్ 42 దేవాలయాలకు చేయడం జరిగింది. దానికిగాను ఎస్టిమెటెడ్ కాస్ట్ రు.1,65,54,700 అయితే, రు.1,02,525 రిలీజు చేయడం జరిగింది. ఇంకా రు.65,52,175 విడుదల కానుంది. ఇదంతా వరంగల్ జిల్లాలోని దేవాలయాల రెన్యువేషన్‌కి మాత్రమే. వరంగల్ జిల్లాలో వీకర్ సెక్షన్ రామాలయాలు 1995 నుండి 22.12.2000 వరకూ 26 శాంక్షన్ అయినాయి. దాని ఖరీదు రు.7,80,000. ఆల్‌రెడి రు.3,75,000 రిలీజు చేశారు. రు.4,05,000 రిలీజు చేయబోతున్నాము. ఈ దేవాదాయశాఖ మొత్తం నిధుల నుండి మూడు శాతం మాత్రమే ఈ శ్రేయో నిధికి జమ చేయాలి. నిబంధనల ప్రకారంగా ఈ రెన్యువేషన్‌కి భక్తులు, అక్కడున్న విఐపిలు కృషి చేసి పబ్లిక్ కాంట్రిబ్యూషన్ 40 శాతం వారు భరాయిస్తే శ్రేయో నిధి నుండి 60 శాతం ఇవ్వడానికి చట్టరీత్యా అధికారం ఉంది.

కాబట్టి ఈ డెవలప్ చేసే దేవాలయాలు అన్నీ కూడా శ్రేయో నిధి నుండి మాత్రమే డెవలప్ చేయగలము. ప్రభుత్వ పరంగా కాదు. శ్రేయో నిధి కూడా భక్తుల నుండి వచ్చిన ఆదాయం. పురాతన కాలం నాటి నుండి ఆ మహారాజులు ఆ దేవాలయాలను నిర్మించి, వాటి మెయిన్‌టెనెన్స్ కోసం కోట్లాది రూపాయల ఆస్తులు వాటికి వ్రాసినా, దేవాలయాల నుంచి వచ్చిన ఆదాయాలను ఈ మూడు శాతంలో తీసుకొని దాని ప్రకారంగా ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న దేవాలయాలు, చౌల్ట్రీలు, ఇతరత్రా మాన్యుమెంట్స్ మెయిన్‌టైన్ కాబడుతున్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గం, నల్లపల్లిలో రు.7,12,000 సిజిఎఫ్‌కి వచ్చి ఉంది. గోవిందరావుపేటకి రు.4,67,200కి ప్రతిపాదనలు వచ్చాయి. దాదాపు ఇంకా ఆరు దేవాలయాలు ఘనాపూర్ రు.3,89,000, గీసుకొండ రు.4,70,000, సోమవరం రు.8,40,000, హనుమకొండ నర్సంపేట రు.2,64,000, జంగంపల్లి రు.7,42,000, ఆరెపల్లి రు.4,13,000 ఈ విధంగా ఇంకా చాలా దేవాలయాలకు వరంగల్ జిల్లాలో ప్రతిపాదనలు రాబోతున్నాయి.

ఇవే కాకుండా, వరంగల్ జిల్లాలో ఆస్తిపాస్తులు ఈ విధంగా ఉన్నాయి. వెట్ ల్యాండ్ 1,643 ఎకరాలు, డ్రై ల్యాండ్ 2,467 ఎకరాలు, ఫారెస్ట్ 139 ఎకరాలు, గార్డెన్స్ 4 ఎకరాలు, సైట్స్ 30 ఎకరాల 34 సెంట్లు మొత్తం 4,291 ఎకరాలు వరంగల్ జిల్లాలోదేవస్థానానికి సంబంధించి ఉంది. దీనిలో అన్యాక్రాంతం అయింది 524 ఎకరాలు. ఈ విధంగా చూసినట్లయితే, వచ్చే ఆదాయం బహుముఖంగా చూసినట్లయితే చాలా తక్కువ. ఈ మధ్యనే సుప్రీంకోర్ట్ జడ్జిమెంట్ ప్రకారంగా ఈ భూముల మీద లీజు పెంచడానికి హక్కు, దేవాదాయ శాఖకు అనుమతి తీసుకురావడం జరిగింది. దాని వల్ల బహుముఖంగా ఈ ఆదాయం

పెరగడానికి అవకాశం ఉంది. ఆంధ్రలో బమ్మెర పోతన గారి గురించి తెలియనివారు లేరు. రాజయ్యగారు చెప్పారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం,పరకాల, తిరుమలగిరి రామప్ప శివాలయం, వేణుగోపాలస్వామి మందిరం మొత్తం దేవాలయాలన్నీ అభివృద్ధి చెందవలసి ఉందని వారు చెప్పారు. ఈ ఆదాయాన్ని పెంచడానికి ఈ ముగ్గురు శాసనసభ్యులే కాకుండా, ఇతర శాసనసభ్యులు కూడా కలిసివచ్చి అక్కడున్న లీజ్ ల్యాండ్సఅన్నీ ఓపెన్ లీజుకి పెట్టినప్పుడు, సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుకి అనుగుణంగా సహకరించవలసిందిగా కోరుతూ, ఆ ప్రకారంగా వచ్చే నిధుల నుండి వారు చెప్పినవన్నీ అక్షరసత్యాల్లాగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

సుధాకరరావుగారు కూడా చెప్పారు. వల్లిమూడి పోతన స్మారక మందిరం, బమ్మెర పోతనగారిది వారు చెప్పారు. వారి తండ్రిగారు కీ.శే., ఆనాడు దేవాదాయ శాఖామాత్యులు అప్పుడు కొన్ని చర్యలు తీసుకొని, వాటి పునరుద్ధరణ కోసం ప్రయత్నం చేశారు. తప్పకుండా వారి జ్ఞాపకార్థం వాటి పునరుద్ధరణను చేపడతాము. ప్రస్తుతం వారి కుమారులు గౌరవ శాసనసభ్యులు సుధాకరరావుగారు ఇందుకు తప్పకుండా సహకరించవలసిందిగా ఈ సభాముఖంగా వారిని కోరుతున్నాను. పెద్దలు ధర్మారావుగారు చెప్పారు. వారికి తమద్వారా మనవిచేసేదేమంటే, వరంగల్లు ప్రాంతానికి 10 జిల్లాలకు ఒకే డెప్యూటీ కమీషనర్ ఉండేవారు. ఆంధ్ర ప్రాంతానికి కాకినాడలో ఒక డెప్యూటీ కమీషనర్, గుంటూరులో ఒక డెప్యూటీ కమీషనర్ ఉండేవారు. గుంటూరు డెప్యూటీ కమీషనర్ మూడు జిల్లాలకు ఉండేవారు.

ఉ. 11.20

కాకినాడలో ఉన్న డెప్యూటీ కమీషనర్కి ఆరు జిల్లాలు, అలాగే కర్నూలు జిల్లాలో ఉన్న డెప్యూటీ కమీషనర్కి రాయలసీమ జిల్లాలు నాలుగు, ఆధీనములో ఉన్నాయి. కానీ, తెలంగాణా ప్రాంతంలోని 10 జిల్లాల్లో 8 మంది అసిస్టెంటు కమీషనర్స్ మాత్రమే ఉన్నారు. జంటనగరాలలో కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్థులు ఉన్నాయి. గజం ఆరేడు వేల రూపాయల విలువ చేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని, జంటనగరాలను రెండుగా విభజించాలని అనుకొటున్నాము. వరంగల్ జిల్లా వారు ఎప్పటి నుండో కంటున్న కలల విషయమై నేను ముఖ్యమంత్రి గార్కి చెపితే, వారు ఆమోదించారు. దేవాదాయ శాఖ తరఫున వరంగల్ లో రెండు డెప్యూటీ కమీషనర్ పోస్టులను క్రొత్తగా క్రియేట్ చేసి, ముడు అసిస్టెంటు కమిషనర్ పోస్టులు, తెలంగాణా ప్రాంతములో పది జిల్లాలకు గాను 8 మంది అసిస్టెంట్ కమీషనర్స్ ఉన్నారు. మరో ఇద్దర్ని మిగిలిన జిల్లాలకు సాంక్షన్ చేస్తు, హైదరాబాద్ని రెండు జిల్లాలుగా విభజించి ఒక అసిస్టెంట్ కమీషనర్ హైదరాబాద్కి, మరో అసిస్టెంట్ కమీషనర్ సికింద్రాబాద్కి వేస్తూ, సర్కారు జిల్లాలో క్రొత్తగా ఒక డెప్యూటీ కమీషనర్ని విశాఖపట్టణంకి సాంక్షన్ చేసి, శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్టణం గా విడదీసి చేస్తున్నాము. ఈ డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్ పెడితేనేగానీ దేవాదాయ ఆస్థులు రక్షించబడడం లేదు. ఏదైనా ఈ జూరిసిడిక్షన్స్ని, ఇ.ఓ.లకు బదులు, పర్సన్ ఇన్ మేనేజ్మెంట్ లను వేసి సిబ్బందిని పెంచి, హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తప్పనిసరిగా ఆదాయం పెంచి వారు చెప్పిన ఈ ప్రాంతాలన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీమతి కె. సురేఖ(శాయంపేట):- అధ్యక్షా, ప్రతి గ్రామానికి బడి-గుడి ముఖ్యమైనవి. కొత్తగా గుళ్లను కట్టే పరిస్థితుల్లో లేము. గతంలో కట్టిన గుళ్లనైనా కాపాడాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలన్ని శిధిలావస్థలో ఉన్నాయి. వీటి రిపేర్స్ నిమిత్తం ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదు. వరంగల్ జిల్లాలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అగ్రంపాడు జాతర, సమక్క సారాలమ్మ జాతరలకు పెద్ద ఎత్తున రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రజలు తరలి వస్తారు. గత నాలుగు సంవత్సరాల క్రితం, సమక్క సారాలమ్మ జాతరలను స్టేట్ ఫెస్టివల్‌గా ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదు. నా నియోజకవర్గంలో, రెండు సంవత్సరాలకు ఒక పర్యాయం అగ్రంపాడు జాతర జరుగుతుంది. ప్రతిసారి అక్కడ జతార సందర్భంగా వచ్చిన ఇన్‌కం నుండి, 20 శాతం చొప్పున ప్రభుత్వం కాంట్రిబ్యూషన్‌ని వసూలు చేసుకొంటోంది. కానీ, ఆ జాతరకు ప్రభుత్వం సహాయం క్రింద ఐదు పైసలైనా ఇప్పటి వరకు ఇవ్వలేదు. పోయిన సంవత్సరం 60 వేల రూపాయలు కాంట్రిబ్యూషన్ క్రింద పే చేశాము. రోడ్ల మరమ్మత్తుగానీ, విద్యుచ్ఛక్తి, నీటి సదుపాయాల కోసం మీరు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. మొన్న ముఖ్యమంత్రి గారు వచ్చి కోటిన్నర రూపాయలను సమక్క-సారాలమ్మ జాతరకు అనౌన్స్ చేశారు. మా ప్రాంతంలో జరిగే జాతరకు ఏమీ చేయడం లేదు. అక్కడ పర్మనెంట్ స్ట్రక్చర్స్ కోసం, ఈసారి జరగబోయే జాతరకి సహాయ సహకారాలు అందించాలని గౌరవ మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకరరావు(వర్ధన్నపేట):- అధ్యక్షా, వర్ధన్నపేట మండలం లోని శివాలయం గురించి ప్రపోజల్స్ వచ్చాయని మంత్రిగారు చెప్పారు. కానీ ఎప్పటి వరకు మంజూరు చేస్తారో చెప్పలేదు. చెప్పాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలొని ప్రజలు ఎవరైతే ముందుకు వచ్చి డబ్బు కట్టారో అక్కడ చాలా దేవాలయాలకు మంజూరు చేశారు. అందుకు ముఖ్యమంత్రి గార్కి, మంత్రి గార్కి ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు :- అధ్యక్షా, కాలింగ్ అటెన్షన్ ఇచ్చిన వారిలో వీరి పేర్లు లేవు. సభ్యులు చెప్పినట్లు సమ్మక్క-సారాలమ్మ జాతరకు అద్భుతమైన హామీలను ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. ఒక కోటి రూపాయలను మేము సి.జి.ఎఫ్. నుండి ఇవ్వడం జరిగింది. 50 లక్షల రూపాయల ఖర్చుతో టి.టి.డి. దేవస్థానం నిర్మించడం, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు హామీ ఇచ్చారు. అవి తప్పకుండా చేపడతాము. మీరు సభ దృష్టికి తెచ్చిన అంశమై ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. మీరు వేరే ప్రశ్న వేస్తే నేను మొత్తం సమాచారం తెప్పించుకొని తెలియజేసేవాడిని. ఏదేమైనా మీరు సభ దృష్టికి తెచ్చారు. కాబట్టి దీని విషయం కూడా తప్పకుండా పరిశీలించబడుతుందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ విప్ గారు చెప్పినట్లు, వారి ప్రాంతానికి చాలా చాలా ఇచ్చాము. ఇప్పుడొక డిమాండ్ చేశారు. ఇది కూడా ప్రయారిటి ప్రకారంగా నిధులు మంజూరు చేస్తున్నాము. ఎందుకంటే, ఇప్పుడు 24కోట్ల రూపాయల వరకు డిమాండ్ మేము ఇవ్వాల్సి ఉంది. మాకు రావాల్సినది 8 కోట్ల రూపాయలు. అది ఇస్తూ, ఇయర్ బై ఇయర్ ఆ కట్టడాలను నిర్మించడానికి త్వరలో ప్రయత్నం చేస్తాము. మీరు ఈ శాఖతో సహకరించాలి. ఇది ప్రభుత్వ డబ్బు అని అంటున్నారు. అది ఎంత మాత్రం కాదు. భక్తులు ఇచ్చిన డబ్బు. కబట్టి భక్తులు ఇచ్చిన డబ్బుతో దేవాలయాలను అభివృద్ధి చేస్తాము.

ఛైర్మన్ :- హోం మంత్రి గారు.

## 2. హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలలోని మసీదులను పోలీసు సిబ్బంది తనిఖీ చేయడం గురించి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌ః-ఆంధ్రప్రదేశ్‌, ఇతర రాష్ట్రాలలోని వివిధ ప్రార్ధనా స్థలాలలో మే-జూన్‌ 2000లో దీన్‌దార్‌ అంజుమన్‌ సంస్థ (జాతివ్యతిరేక కార్యకలాపాలను పాల్పడుతున్నందుకు ఈ సంస్థను నిషేధించడమైనది. బాంబు ప్రేలుళ్లకు పాల్పడినందున గణేష్‌, బోనాలు, మొహరం వంటి పండుగల సందర్భంగా అనేక మంది ప్రజలు గుమిగూడే మార్గాలు, ప్రార్ధనా స్థలాలలో ముందు జాగ్రత్త చర్యగా కుట్రను భగ్నంచేసేందుకు పోలీసులు తనిఖీలను నిర్వహిస్తున్నారు.

అట్టి చర్యలలో భాగంగా, బక్రీదు పండుగను పురస్కరించుకొని భద్రతాపరంగా ఆ ప్రాంతాన్ని పటిష్టంగా వుంచేందుకు, అట్టి సందర్భాలలో పెద్ద సంఖ్యలో గుమిగూడే ప్రజలకు భద్రత కల్పించేందుకు 22-2-2002, 23-2-2002 తేదీలలో కొన్ని ముఖ్యమైన ప్రార్ధనా స్థలాలు, మార్గాలలో కుట్రను భగ్నం చేసేందుకు హైదరాబాద్‌ నగర భద్రతా విభాగం తనిఖీలను నిర్వహించింది. అట్టి పరిపాటి చర్యలో భాగంగా వారు మసీదు కమిటి సభ్యుల సహకారంతో వారి సమక్షంలోనే చౌక్‌ మసీదు, ఇతర ప్రార్ధనా స్థలాలను తనిఖీచేశారు. అయినప్పటికీ, తనిఖీ బృందాలు ప్రజల నమ్మకాలను గౌరవిస్తూ ప్రార్ధనా స్థలాలలోకి ప్రవేశించేటపుడు కుక్కలను తీసుకువెళ్లలేదు. చెప్పులు వేసుకొని వెళ్లలేదు.

గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని, అట్టి సంఘటనలు పునరావృతం కాకుండా గణేష్‌, బోనాలు, మొహరం వంటి భారీ ఊరేగింపుల సందర్భంగా, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, గణేష్‌ మండపాలు, విగ్రహాలు, తరలించే వాహనాలు వంటి వాటిని తనిఖీ చేయడం జరుగుతుంది.

ఉ.11.30

SRI ASADUDDIN OWAISI (Charminar): Chairman Sir, I had given an Adjournment Motion on this issue. At the same time this was raised in Zero Hour and the Hon'ble Speaker was kind enough to allow Calling Attention Motion on this.

In Hyderabad and Secunderabad it has become a routine habit. It is not only during religious festivals like Ganesh or Bonalu or Moharrum or Bakrid. For the last one year, these so-called routine checks are regularly taking place. Moreover in the Indian Constitution there are certain Fundamental Rights. One of them is to promote and propagate religion. Under the guise of checking illegal activities to ensure that any sabotage activities do not take place, they are harassing minorities.

The Hon'ble Home Minister has mentioned about Masjid-e-Chowk in his own answer that they also checked the Chowk Mosque and other places of worship in co-operation with and in the presence of the Mosque Committee Members. I would like to know from the Hon'ble Home Minister - how many Mosque Committees' Members or Managing Committee Members are there in Masjid-e-Chowk - 6, 7 or 8. Please at least let him tell me one name. Their officers are sitting in the Box. Let them ask those officers. It is totally false.

Secondly, 15 days ago, the Assistant Commissioner of Police, Mirchowk called a meeting of all the Managing Committees of the Mosque. I would like to know from the Hon'ble Home Minister as to why only one particular place of worship or one particular religion or their places of worship are being identified and these so-called meetings are being called. Did they call the same meeting with all other religious places or religious people believing in other religions. He told them in a very strong language, 'you must ensure that nobody sits in the mosque after the prayers are over.' He has very categorically asked as to who are the tenants occupying the properties of the Mosque. What is their source of income? Who are the people living in the mulgies of mosque or in the properties of the mosque? Are these the questions which are necessary to curb any sabotage activities? We are all one as far as curbing any sabotage activities. But why is only for the last one year these checks have gone up not only in Hyderabad and Secunderabad but through-out Andhra Pradesh also. Why are they only targeting one religion? Why are they only targeting one place of worship?

Another important point is that such checks were conducted during the last procession. He has mentioned all these things here. Let the Hon'ble Home Minister be very specific. Where is the necessity for them to go there in the early morning - 4' O clock in the morning? 23rd was Bakrid. 22nd was Friday. Immediately after Friday prayers, their so-called City Security Wing headed by very brave people had gone inside Masjid-e-Chowk. If they have to do something, let them do using their wisdom. 5,000 or 6,000 people were there. They were coming for Friday prayers. Every time 5,000 people will be there. They take their police dogs. They take their Hyderabad City Security Wing. They go inside the mosque. They called the Mouzan and Khateeb. They go inside all the rooms and ask them to remove the books the religious books in the mosques. Why do they say that they are just checking only. Why is there a need to go for search in such an hour? Moreover what right they have to call all Masjid Committees? They don't like strangers to come in the mosque. What about other places? I might be branded as being indulged in communal talking. What about other places? Why only a sterio-type image on Muslim is being created? Why is a muslim with a beard was being suspected as Osama Bin Laden by the Intelligence department or SB Department or so-called Hyderabad City Security Wing? Any muslim who wore kurta and pyjama as a terrorist? Why such suspicioun is there? Why don't their Intelligence Department instill confidence in us? The basic question is that they don't have confidence in us. They always say, 'your old city - your old city'. What about new city? What about other parts of the city? In Old city, 75% are muslims and the remaining 25% belong to other communities. Hindus are there. Christians are there. Sikhs are also there. What about my old city?

Moreover, I want to know from the Hon'ble Home Minister. They have gone to Mazjid-e-Meeraz in my Constituency. It is situated in Nawab Sab Kunta. Their Hyderabad City Security people have gone there. Their Task Force people have gone there and asked those people that they should leave the mosque immediately. They should leave mulgies immediately. The say, 'We don't like you. We don't like your faces. We suspect you. You are some-one-else.' Why do they have to go and tell. You want to run the mosque also now. The Police Department has infiltrated in every activity in Andhra Pradesh including elections and winning of candidates also. But now they are coming and telling us that even in our mosque. If this sort of high-handed behaviour continues, the day is not far-off that I will have to get a pass to go to mosque from Hon'ble Home Minister that I am going to this mosque and that this is the list I am giving who are accompanying me.

After this incident was high-lighted, I have given a Press Statement. Immediately the next day the Law and Order police have gone on record and given statement in the local Urdu News papers that they had not done this investigation that they had not gone to this mosque and that they were in no way concerned. I would like to know from the Hon'ble Home Minister. Why they are conducting such raids, such so-called searches when their own local police do not know about it. They are hurting the sentiments of Muslims here. They are hurting our religious sentiments. They are committing an act of sacrilegious by bringing dogs inside the mosque. He said that the dogs were not taken inside. The people who were there had seen the dogs inside the mosque. What right they have got? Yes. There is no doubt about that as far as our Party is concerned. We believe that this is the communal Government which is propagating to ensure that the Hindu ideology is pressed into this great Nation. At least let them follow the Constitution. Let them allow us to enjoy the basic Fundamental Rights which are given to us, not by them, but by the Constitution. Who gives them the right to go inside the mosque?

Chairman Sir, an incident took place in Nizamabad. One person was caught. He was living in Afzal Gunj. But does he terrorise anybody? I request the Hon'ble Home Minister to answer the question that I have put to him. Let him be very categorical and specific in his reply. Our sentiments have been hurt. For a Muslim the place of worship is mosque. The mosque is most important thing in his life. That is a place to a Muslim to go every day - five times a day. That is a place we congregate every day for prayers. On 22nd September what happened? In October 2001 what happened? The dame Police Department have gone inside the Macca Masjid wearing shoes and firing tear-gas and hitting rubber bullets over there. If I had not gone over there - these are not my words - these are the words uttered by the then Commissioner of Police. He thanked me, but the way of thanking me is different. On that particular day he said - but for Asaduddin, more than fifteen people would have been killed over here. What is happening? Where is the Police Force going? The Hon'ble Home Minister in

his private conversation he said, 'I cannot control them.' If he is a Home Minister and he gives this statement - it shows his weakness. We want him to be a Home Minister. Let him control his own department first. We request him to speak as a Home Minister not as a Telugu Desam Proxy or as a Police Department Spokes-person. Let him speak on merits of the question which we have put to him.

جناب اکبرالدین اویسی۔ چیرمین صاحب سب سے پہلے میں یہ کہنا چاہتا ہوں کہ ہوم منسٹر صاحب نے جو بیان دیئے ہیں انمیں یہ کہا گیا کہ ہر مذاہب کے عیدو تہوار کے وقت اور جلوسوں کے وقت حسب معمول تلاشیاں لی جاتی ہیں' یہ بھی انتظام کی ایک کڑی تھی۔ میں سب سے پہلے چیرمن صاحب آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتاہوں کہ مسلمان اس کے خلاف نہیں ہیں لیکن ایسے لوگ جو کسی دشمن ممالک کے agent کا کام کرتے ہیں شہر حیدر آباد کی پر امن فضاء کو خراب کرناچاہتے ہیں- لیکن اس کا مطلب یہ نہیں ہے کہ چند لوگوں کی وجہہ سے سارے مسلمانوں پر الزام لگایا جائے۔اگر چندلوگ کسی کے ایجنٹ بن کر کام کرتے ہیں اور وہ لوگ ملک کی فضاء کو خرب کرناچاہتے ہیں تو کیا اُن چندلوگوں کی وجہہ سے سارے مسلمانوں کوشک کے دائرہ میں لاناچاہتے ہیں؟ اس حقیقت سے انکار نہیں کیا جاسکتا کہ ایک سال پہلے نظام آباد میں ایک دینی مدرسہ میں علی الصبح پولیس داخل ہوتی ہے اس دینی مدرسہ کے accounts پیش کرنے کیلئے کہتی ہے۔ اور اسکی تفصیلات لیناچاہتی ہے کہ کتنے بچے یہاں پر پڑھنے کیلئے آتے ہیں اور کہاں کہاں سے آتے ہیں۔ اسی طریقہ سے اترپردیش میں بی۔جے۔پی۔ حکومت دینی مدرسہ ندوۃ میں رات کی تاریکی میں پولیس داخل ہو کر تلاشی لی۔ سیکولرازم کی بات تلگودیشم کرتی ہے۔ سیکولرازم کے نام پر مسلمانوں کے دینی مدرسوں میں پولیس کو گھساتی ہے اور تفصیلات جمع کرتی ہے۔ سیکولرازم کے نام پر مساجد میں پولیس والوں کو جوتوں کے ساتھ گھساتی ہے۔ چیف منسٹر صاحب کا ایک بیان میں اخبار میں پڑھا جسمیں یہ کہا گیا کہ" **مکہ مسجد ایک دہشت گردی کا اڈہ بن گئی ہے**"۔ سیکولرازم کی بات کرتے ہیں مرکزی وزیر نے اخبارات میں ایک بیان دیا جسمیں کہا گیا کہ "**پرانے شہر کے لوگ اور مجلس کے لوگ طالبان ہیں**" ۔ آپ کونسی سیکولرازم کی بات کرتے ہیں اور مساجد میں داخل ہوتے ہیں۔ اکتوبر کے مہینہ میں مکہ مسجد میں پولیس جوتوں کے ساتھ داخل ہوتی ہوئی سارے دنیا کے لوگ اور خود شہر حیدر آباد کے لوگ ٹی۔وی۔ پر دیکھے۔ کیا ہوم منسٹر صاحب کو اس کا علم نہیں ہے؟ کیا گڑبڑی ہونے والی ہے کہہ کر Intelligence کی رپورٹ آپ کے پاس نہیں تھی؟ آپ نے اس تعلق سے Precautionary measure کیوں نہیں لیا۔ اس کا مطلب ہے کہ آپ کا اڈمنسٹریشن فیل ہوچکاہے۔ یہ اخلاقی ذمہ داری ہے کہ اس نااہلی کو قبول کریں۔ ایک طرف معصوم لوگوں پر الزامات لگاکر ان پر مقدمات ڈال دیتے ہیں۔ میں ہوم منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ جو ویڈیو گرافی ہوئی ہے اس کو دیکھیں اور جو پولیس والے جوتوں کے ساتھ مسجد چوک میں داخل ہوئے تھے ان کے خلاف کاروائی کریں۔گلبورمیں مسجد عثمان ' کدری میں مسجد عمر، کڑپہ کی مسجد اور عادل آباد کی مسجد میں پولیس وہاں کے انتظامی کمیٹیوں کے پاس سے تفصیلات زبردستی حاصل کررہی ہے۔ سارے آندھرا پردیش میں اس طریقہ کی کاروائی کی جارہی ہے۔ میں کہنا چاہتا ہوں کہ ہمارے اسلاف نے اس ملک کو سجایا تھا ' سنوارا تھا اور اپنی عزمت کی نشانیاں ایک ہزار برس کی چھوڑی ہیں۔ چندلوگوں کی وجہہ سے سارے مسلمانوں کی اس ملک سے وفاداری پر الزام نہیں لگایاجاسکتا۔ اس حقیقت سے انکار نہیں کیا جاسکتا کہ تابوتوں اور یہ کفن چوروں کی فہرستوں میں کسی مسلمان کا نام نہیں ہے۔ بلکہ کے انکشافات پر جتنے بھی نام ہیں انمیں ایک بھی مسلمان کا نام نہیں ہے۔ ملک کو ڈیفنس کے نام پر بیچنے والے مسلمان نہیں تھے۔ آپ کی تائیدی جماعت کے لوگوں کا نام ہے' مسلمان کا نام نہیں ہے۔ مسلمان اس ملک کا وفادار ہے اور

وفادار رہیگا- مسلمان اس ملک کو سجایا تھا ' سجایا ہے اور سجاتے اور سنوارتے رہینگے۔ سیکولرازم کی بات مت کیجئے۔ میں بحیثیت اس ایوان کا مسلم رکن ہونے کے، حکومت سے یہ واضح طور پر کہنا چاہتا ہوں کہ مسلمان لٹتی ہوئی آبرو دیکھ سکتا ہے' اپنے بچوں کو یتیم ہوتے ہوئے دیکھ سکتا ہے' اپنے گھروں کو جلتے ہوئے دیکھ سکتا ہے' اپنے خون کو بہتا ہوا دیکھ سکتا ہے لیکن خدا کا قسم مسلمان اپنی مساجد کی بے حرمتی کو برداشت نہیں کرسکتا اور نہ ہی مجلس کریگی۔ اگر ہم کو ہمارے مساجد کی حفاظت کیلئے خون بھی بہانا پڑے اور اپنی جان کی بازی بھی لگانا پڑے تو ہم ہماری جان کی بازی بھی لگا دینگے اور اپنی مساجد کی حفاظت کرینگے۔ سیکولرازم کی بات صرف باتوں سے نہیں' عمل کرنے کی ضرورت ہے۔ دنیا دیکھے گی 15 مارچ کے دن سیکولرازم آپ کا کہاں رہیگا اور کیسا رہیگا وہ سب کے سامنے آجائیگا۔ کیونکہ جو سب سے زیادہ فرقہ پرست جماعت آندھراپردیش میں ہے تو وہ آج تلگودیشم بن کر آئی ہے۔ مسلمانوں کے مساجد اور دینی مدرسوں کے تفصیلات لے رہی ہے۔ کل ہی کے ایک اخبار میں آیا کہ ایک معصوم بچے کو یوسف گوڑہ میں وہاں کی متعلقہ پولس نے پکڑا اور پولیس اسٹیشن میں ایک اقرار نامہ پر کہ وہ " **آئی۔ایس۔آئی۔ کا ایجنٹ** " کہہ کر زبردستی دستخط لے لی۔ آندھراپردیش میں سب سے بڑے دہشت پسند کون ہے۔ میں کہونگا کہ سب سے بڑی دہشت گرد اور دہشت پسند آندھراپردیش میں تلگودیشم حکومت بن گئی ہے۔ ایسی دہشت گردی مچاتے ہوئے آج مجبور کررہی ہے اور مسلمانوں سے وفاداری کا ثبوت مانگ رہی ہے۔ آپ کون ہم سے وفاداری کا ثبوت مانگنے والے ؟ ہم وفادار ہیں اور وفادار رہینگے۔ اور مسلمان اس چیز کو قطعی برداشت نہیں کرینگے۔ حکومت واضح بیان دے کہ آپ کی پولیس چوک کی مسجد میں گئی ہے یا نہیں؟ ہوم منسٹر صاحب کہتے ہیں کہ پولیس گئی اور کمشنر پولیس کہتے ہیں کہ پولیس چوک کی مسجد میں نہیں گئی۔ کمشنر پولیس کا بیان سچا ہے یا ہوم منسٹر صاحب کا بیان سچا ہے' یا یہ پھر بتائیں کہ آپ کا بیان جھوٹا ہے یا کمشنر پولیس کا بیان جھوٹا ہے۔ آج آپ کس طریقہ سے مسلمانوں کو پریشان کرنے کی کوشش کررہے ہیں۔ ویشوا ہندو پریشد اور بجرنگ دل کے تمام لوگ کیا چاہتے ہیں۔ ان کیلئے سب سے بڑا چراہ گاہ اگر بنا ہوا ہے تو آندھراپردیش ہے پھر کہتے ہیں کہ ہم سیکولر ہیں۔ سیکولرازم کا نام لینگے مساجد میں جائینگے، سیکولرازم کا نام لینگے دینی مدرسوں کے تفصیلات جمع کرینگے، سیکولرازم کا نام لینگے آئی۔ ایس۔ آئی ۔ کا ایجنٹ ہے کہہ کر زبردستی اقرارنامہ پر دستخط لینگے، سیکولرازم کا نام لینگے مساجد میں کتوں کو گھسائینگے، سیکولرازم کا نام لینگے پولیس کو جوتوں کے ساتھ مسجد میں گھسائینگے' ایسے جھوٹے سیکولرازم کو چھوڑیئے۔ آپ کا چہرہ بے نقاب ہوچکا آپ فرقہ پرست ہیں۔ آندھراپردیش کی تمام سیکولر جماعتیں اس فرقہ پرست جماعت کا مقابلہ کرینگیں اور مسلمانوں پر ظلم کے خلاف آواز اٹھائینگے ۔ میں کہونگا کہ آج صرف مساجد میں نہیں بلکہ تمام آشرموں میں بھی جائیں' تمام منادروں میں بھی جائیں سادھوؤں اور سنتوں کو بھی دیکھیں دہشت گرد سادھوؤں کے بھیس میں بھی آ سکتے ہے۔ ماتھے پر تلک لگا کر جئے شری رام کا نعرہ لگا کر تہلکہ انکشافات کر کے ملک کا سودا کردیئے۔ ماتربھومی کہہ کر یہ لوگوں کو پیسے لیتے ہوئے دنیا دیکھ رہی ہے۔ پھر یہ ملک کے وفادار ہیں آپ بتایئے' تابوت لائے مرنے والوں کیلئے ۔ کفنوں کو بیچنے والا ایک بھی مسلمان نہیں ہے۔ آپ جانتے ہیں سب کچھ صاف ہے میں حکومت سے یہ کہونگا کہ ان چیزوں کو روکیئے اور مسلمانوں کو پریشان کرنا ختم کریں۔

ఉ.11.50

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఒక సమస్య లేకుండా సమస్యను ఎట్లా చేయాలనే దానికి ఇదొక క్లాసికల్ ఎగ్జాంపుల్. తమ ప్రాంతంలో ఉన్న మసీదుల్లో, ప్రార్ధనా స్థలాల్లోకి వచ్చి చెక్‌చేస్తున్నారనే దానిపై రూల్.74లో సమస్యను లేవనెత్తారు. అవును, చెక్‌చేశారని ఒప్పుకోవటం జరిగింది. పండుగలప్పుడు జనం ఎక్కువగా గుమిగూడే స్థలాల్లో యాంటీ సోషల్ ఎలిమెంట్స్ బాంబ్స్ పెట్టటం చేస్తారు. గణేష్ ఉత్సవాలు, క్రిస్‌మస్, బక్రీద్, మొహర్రం మొదలైన పండుగలప్పుడు చ ర్చ్‌లలో కానీయండి, గురుద్వారాలలో కానీయండి మరెక్కడైనా పోలీసులు చెక్‌చేస్తారు. లాస్ట్ 2 ఇయర్స్‌లో గుంటూరులో దీన్‌దార్ అంజుమాన్ అనే సంస్థ ఎన్నో బాంబులను పేల్చారు. ఒక మసీదువద్ద బాంబుపెడితే అక్కడ బాంబు పేలి బస్సులు పాడైన సందర్భంగా టెన్షన్స్ క్రియేట్ అయ్యాయి. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడతాయనే ఉద్దేశ్యంతో ప్రికాషనరీ మెజర్‌గా పోలీసులు రొటీన్‌గా చెక్‌చేస్తుంటారు. ఈ రొటీన్ చెక్‌కు వీరు ఇంత పెద్ద ఉపన్యాసం ఇస్తున్నారు. I am leaving it to their wisdom. అసలు వారు ఏ ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నారో నాకు తెలియదు. పోలీసులకు వేరొక ఇంటెన్షన్ లేదు. They are doing routine check-up in the best interest of the people. ఈ చెకింగ్‌కు కూడా రకరకాల కథలు అల్లి ప్రపంచయుద్ధంలాగా సృష్టిస్తున్నారు. ముస్లింలు అందరికీ అన్యాయం జరుగుతుందని, ముస్లింలు అందరికీ ఏదో చేశామని అంటున్నారు. ఇక్కడున్న ప్రతిఒక్కరు మాత్రమే కాదు భారతదేశంలోని వారందరూ నూటికి నూరుపాళ్లు సెక్యులరిజంను నమ్ముకుంటారు. All people are secular. అయితే ప్రతిచోట ఒకరో, ఇద్దరో కాంప్లికేట్ చేసే వారు ఉంటారు.

جناب اسدالدین اویسی - دونوں کو چھوڑ کر سب سیکولر ہیں -

SRI T. DEVENDER GOUD: Who is secular and who is not secular? Nobody can carry a certificate with them. Nobody is there to give a secular certificate. It depends upon the people. The people will give certificate who is secular and who is not secular. Everybody knows it.

اس کیلئے سرٹیفکیٹ کی ضرورت نہیں ہے -

We very well act in the interest of the people. For the safety of the people we are doing it and in their interest. Nobody will have objection about it except one or two Hon'ble Members. I do not know what type of information they are having. Majority of the people are happy. They take the co-operation of the people. The people call the Police every time when there are festivals. The police call all the people. They take their co-operation. You have this type of mike and that - the Police tell. It is the normal duty of the Police. At the same time, during Bakrid or any other festival they seek the co-operation of the people. It is a routine thing. This is nothing extraordinary. దీనికి ఒక పెద్ద కథ అల్లి చెబుతున్నారు.

سیکولرازم چلتے رہیگا اور آگے بھی چلیگا -

We all represent Muslims also. I do not like to go into deviation. Do not create confusion among the people. We are all secular. If you have any specific objection or specific incident you kindly tell me and I will take care of it. జనరలైజ్ చేసి ఈవిధంగా చెప్పటం మంచిది కాదు.

ఛైర్మన్: చెప్పులు వేసుకుని పోలీసులు లోనికి వెళ్లారని చెబుతున్నారు.

SRI T. DEVENDER GOUD: I told very clearly. పోలీసులుకూడా మనుష్యులే కదా. దైవభక్తి, దైవప్రీతి వారికి కూడా ఉంటుంది కదా. ప్రార్థనా స్థలాల్లోకి వెళ్లేప్పుడు వారికి కూడా ఏవేవి పాటించాలో తెలుసు కదా. హైదరాబాదు సరౌండింగ్స్‌లో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో హిందులు, ముస్లింలు కలసి దర్గాలకు వెళుతుంటారు. ఎన్నింటిలోనో వారే ముందుంటారు. హిందువులకు కూడా నమ్మకం ఉంటుంది. అటువంటివారికి కూడా ఆ స్థలాల పవిత్రతగురించి ఆర్డర్ ఇవ్వాలా? అవసరం లేదు. మక్కా మసీదులో మొన్న ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఎలా జరిగింది. How can you expect i? వారు లోపలనుండి రాళ్లు రువ్వుతుంటే లోపలకు ఎంటర్ అయ్యారు. We are thankful to Owaisi. He, himself, took a lot of initiative.He took a lot of pains. They have taken a lot of pains. He averted so much incident. He has done very well. We are appreciating him. The samething you kindly co-operate. In future, you kindly co-operate in this House and outside the House also.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: బేసిక్‌గా ఈ ఇస్యూ కొంచెం సెన్సిటివ్ ఇస్యూ, సెంటిమెంట్‌లకు సంబంధించిన ఇస్యూ. రాజ్యాంగం మనకు మతపరమైన స్వేచ్ఛను పూర్తిగా ఇస్తున్నది. ఆవిధమైన స్వేచ్ఛ ఉన్నప్పుడు ఇజ్బాఛ్చిట౯జ ఠొటఒజిజీఇలోకి ఏవిధమైన ఎర్లియర్ ఇన్ఫర్మేషన్ లేకుండా, సెర్చ్‌వారెంట్ లేకుండా వెళ్లే అధికారం పోలీసు అధికారులకు ఉన్నదా? రాజ్యాంగపరమైన స్వేచ్ఛ, మతపరమైన స్వేచ్ఛ ఉన్నప్పుడు ఇటువంటి కార్యక్రమాలు ఎందుకు చేస్తున్నారు? చెప్పులతో వెళ్లటం, కుక్కలను తీసుకునివెళ్లటం వంటి కార్యక్రమాలు చేసి వారి ఫీలింగ్స్‌ను హర్ట్‌చేయవలసిన అవసరం ఏముంది? ఫర్‌దర్‌గా వారిని ఎలియనేట్ చేసే ప్రక్రియ కాదా ఇది? కేవలం రాజకీయం చేయాలనో, మరొకటనో కాదు. మీరు చేసే కార్యక్రమాలద్వారా నెగెటివ్ సిగ్నల్స్‌ను పంపించవద్దు. మీరు కేంద్రంలో బి.జె.పి.కి మద్దతు ఇస్తున్నారు కాబట్టి మైనారిటీలలో ఒక అభద్రతాభావం ఉన్నది. దానిని పంపించే కార్యక్రమం మీరు ఎందుకు చేస్తున్నారు? ఇటువంటి కార్యక్రమాలు చేయకుండా రెసిస్ట్ చేయాలి. అనవసరంగా మతపరమైన ఫీలింగ్స్‌ను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయవద్దని కోరుతున్నాను.

మ.12.00

Sri Premsingh Rathore:-Chairman Sir,

(ఎమ్.ఐ.ఎమ్. సభ్యుల నుండి అభ్యంతరాలు)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మైకు ఎందుకు కట్ చేశారు సర్? వారు (కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి) సెంట్రల్ గవర్నమెంటు గురించి మాట్లాడవచ్చు. మమ్మల్ని కూడా మాట్లాడనివ్వండి. బ్లూస్టార్ ఆపరేషన్ విషయం ఏమయింది? ఆ ఇస్యూను ప్రారంభంలోనే అణచి వేయనందువల్లే ఒక భూతం లాగా తయారయింది. ఇటువంటి వాటిని మొగ్గలోనే తుంచివేయవలసిన అవసరముంది. లేకపోతే భవిష్యత్తులో అవి ప్రమాదకారిగా మారిపోవచ్చు.

CHAIRMAN: we are not going to discuss all these things. My request is let us not generalise each and every issue.Let us confine to the subject. We are not going to discuss each and every issue. The Home Minister has given a total reply. Please do not create any problems. Mr. Rathode, please conclude.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ః మైకు ఇవ్వండి అధ్యక్షా......

మొత్తం ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వాన్ని, ఇండియా ప్రభుత్వాన్ని అప్రీషియేట్ చేస్తున్నారు. కావాలంటే మొత్తం భారతదేశమంతా వెళ్లి చూడండి.

(అంతరాయం)

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా, జాతివ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు వాళ్లు ఏ వర్గమైనా ఏ మతమైనా, ముస్లిమ్‌లైనా, హిందువులైనా, క్రిష్టియన్‌లైనా ఎవరైనా సరే వాళ్ల మీద తప్పకుండా చర్య తీసుకోవలసిందే. దాని నెవరూ తప్పుపట్టరు. కాని ఆ పేరుతో వాళ్లను బాధించడం, అభద్రతాభావానికి గురి చేయడం లాంటివి చేయడం మాత్రం సమంజసం కాదు. మంత్రి గారు స్పెసిఫిక్‌ఇన్సిడెంట్ గురించి నా దృష్టికి తీసుకువస్తే తగిన చర్య తీసుకుంటామన్నారు కాబట్టి ఈ విషయం చెబుతున్నాను. కరీంనగర్ జిల్లాలోని జగిత్యాలలో బక్రీద్ పండుగకు కొన్నిరోజుల ముందు కాశ్మీర్‌లోని జామియా నుండి కొంతమంది ముస్లిమ్‌లు ఏదో పొట్టకూటి కోసం ఇక్కడికి వస్తే పోలీసులు కనీసం ప్రాథమిక విచారణైనా చేయకుండా వాళ్లు ముస్లిమ్‌లు కాబట్టి కాశ్మీర్ మిలిటెంట్లు అన్న ఉద్దేశంతో అత్యుత్సాహం ప్రదర్శించి వారిని అరెస్ట్ చేస్తే అది మరుసటి రోజు పేపర్లలో కాశ్మీర్ మిలిటెంట్ల అరెస్ట్ అని హెడ్‌లైన్స్‌లో ప్రకటించారు. దానితో ముస్లిమ్ వర్గాల ప్రజలు అభద్రతాభావానికి గురై తీవ్రమైన ఆందోళనకు గురై అల్లకల్లోలం చెందారు. తరువాత విచారణ చేస్తే వాళ్లకు కాశ్మీర్ మిలిటెంట్లకు ఏవిధమైన సంబంధం లేదని వాళ్లు ఏదో కేవలం పొట్టకూటి కోసం భిక్షాటన చేసుకోవడానికి ఇక్కడకు వచ్చినట్లు తేలింది. ఈవిధంగా వాళ్లు కనీసం ఎందుకొచ్చారన్న ప్రాథమిక విచారణ కూడా చేయకుండా ముస్లిమ్‌లు కాశ్మీర్ నుండి వచ్చారు కాబట్టి వాళ్లు మిలిటెంట్లన్న దృష్టితో తప్ప వేరే ఆలోచన కూడా లేకుండా అరెస్ట్ చేసెయ్యడం ఇవన్నీ ప్రజల్లో పోలీసుల పట్ల వ్యతిరేక భావాన్ని కలిగిస్తాయి. కాబట్టి ఇటువంటి వాటిని తప్ప కుండా వెంటనే కంట్రోల్ చేసి కొన్ని వర్గాలకు చెందిన ప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా పోలీసులు వ్యవహరించకుండా చూడవలసిన అవసరముందని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

CHAIRMAN: No. Do not go into controversial issues.

SRI T. JEEVAN REDDY: I am not going into controversy.

CHAIRMAN: Please conclude.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, మీరు ఏవిధమైన విచారణ చేయకుండానే వాళ్లు కాశ్మీర్ మిలిటెంట్లని పేపర్లలో పెద్ద అక్షరాలతో ఇచ్చారు. నేను స్పెసిఫిక్ ఇన్సిడెంట్ గురించి చెబుతున్నాను. మరి వాళ్ల మీద ఏమి చర్య తీసుకుంటారు? ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూలలో పోలీసులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. వారికి అటువంటి కార్యకలాపాలతో సంబంధం ఉంటే వారిని అరెస్ట్ చేయండి. అందులో ఎవరికీ అభ్యంతరముండదు. కాని ఈ విషయంలో పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం చివరికి దేనికి దారి తీసిందంటే ఒక వర్గానికి చెందిన ప్రజల్లో అభద్రతా భావం నెలకొనేలా చేసి ఆ వర్గం ప్రజలకు నాలుగైదు రోజుల పాటు నిద్ర లేకుండా చేసింది. ఈ సంఘటనలో పోలీసులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. మన భారత దేశం లౌకిక భావాలను అమలు పరచే దేశం. అటువంటి దేశంలో కొన్ని వర్గాల ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. అన్ని వర్గాల, మతాల ప్రజలకు చెందిన మత విశ్వాసాలను కాని, భావాలను కాని గౌరవించవలసిన బాధ్యత ప్రభుత్వంపైనా ప్రభుత్వాధికారుల పైనా ఉంటుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను.

(అంతరాయం)

CHAIRMAN: Let him reply. Please resume your seats.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ప్రభుత్వానికి కొంత బాధ్యత ఉంటుంది. ఎక్కడైనా మత కల్లోల సంఘటనలు జరగకుండా యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఎటువంటి ప్రాబ్లమ్స్ క్రియేట్ చేయకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తతో వ్యవహరించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సామరస్యభావంతో జీవనం కొనసాగించేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. అటువంటి బాధ్యతలో భాగంగానే పోలీసులు తమ విధి నిర్వహణలో ఎవరిపైనా అనుమానం వస్తే తనిఖీ చేస్తారు విచారిస్తారు. ఇటువంటివన్నీ సామాన్యమైన విషయాలు. ఇలాంటి వాటికి మతపరమైన రంగు పులిమి ప్రతి దానిని అదే దృష్టితో చూస్తే అది మంచి పద్ధతి కాదు. అందులోనూ ఒకప్రక్క ఐ.ఎస్.ఐ. ఏజెంట్లు, కాశ్మీర్ మిలిటెంట్లు మరోప్రక్క అంతర్జాతీయ టెర్రరిస్టులు ఇలా మన దేశంలో అల్లకల్లోలం సృష్టించి అస్థిరత పాలు చేయాలని చూస్తున్న నేపథ్యంలో దేశంలోని ప్రతి రాష్ట్రంలోను నిఘా పెంచి ఇలాంటి కార్యక్రమాలను కఠినంగా అణచి

మ.12.10

కనుక మత సామరస్యాన్ని కాపాడడంలో అందరికీ బాధ్యత ఉంది. దురదృష్టం ఇప్పుడే ఒక వార్త వచ్చింది. ట్రెయిన్‌లో పోతుంటే గుజరాత్‌లో 25 మంది ట్రెయిన్ కాలి చనిపోయారని వచ్చింది. When they were coming back from Ayodhya in Gujarat the train in which they were travelling was burnt and twenty five people died. దేశంలోనే మత కలహాల ఇష్యూస్ వస్తున్నాయి. ఇంకా వాటిని లేవనెత్తకుండా చూడాలి. కొన్ని ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. సెన్సిటివ్ ఇష్యూస్ ఉన్నాయి. ఆ సంస్థలకు దేశం గురించి పట్టదు. ఏదో ఒక సమస్య తేవాలి అనుకుంటాయి. అటువంటి సంస్థలతో, వ్యక్తులతో అందరం జాగ్రత్తగా ఉండాలి. అటువంటి వ్యక్తులు వస్తే వారిని కఠినంగా ఆపాలి. దానకి యాడ్ చెయ్యకూడదు. స్మాల్ పొలిటికల్ గెయిన్ కోసం పెద్ద పెద్ద ఉపన్యాసాల ఇచ్చి, అనవసరమైన వాతావరణం, అనవసరమైన సందేశాలు బయటకు పోతే లేని పోని సమస్యలు వస్తాయి. ఆ రకంగా కంట్రిబ్యూట్ చెయ్యరాదు. వాటిని తగ్గించే ప్రయత్నం చెయ్యాలి. వి.హెచ్.పి వారు కొన్ని కార్యక్రమాలు పెట్టుకుంటామంటే, మేము చెప్పాము, చెయ్యడానికి వీలు లేదని అన్నాము. కటౌట్స్ తీసివేయాలని బ్యారన్స్ పెడతామంటే వద్దనీ చెప్పాము. We never allowed it. పెద్దయెత్తున పోతున్నారంటే we said "Nothing doing."

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, ఆ పని వారు అందరికీ చెయ్యలేరు. మిగతా వారివి కూడా చెయ్యండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: లేదు లేదు. ఎవరు చేసినా ఏ పార్టీ అయినా వదిలి పెట్టము. మత సామరస్యాన్ని కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. కేవలం ప్రభుత్వానిదే కాదు, ప్రజలందరికీ ఉంది. బాధ్యత కలిగిన పొలిటికల్ పార్టీస్‌కు ఉంది. ఇది మా అప్పీల్. అనవసరంగా లేనివి ఉన్నట్లు చూపి, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదు. ముస్లింలు, క్రిస్టియన్లు, హిందువులు అని మతపరమైన అంశాల మీద అనుమానాలు క్రియేట్ చేసి, లేని పోని సమస్యలు తెస్తే, ఇబ్బందులు వస్తాయి. ప్రశాంతంగా ఉందాము. మనకు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఉన్నాయి. వాటి మీద కాన్‌సెన్‌ట్రేట్ చేద్దాము. లేని పోని అంశాలను ఇక్కడ తెచ్చి, చర్చిస్తే, బయటకు పోయి, ముస్లింలు దేశ ద్రోహులు అనే రకంగా వస్తాయి. అటువంటిదేం కాదు. ముస్లింలు తమ ప్రాణాలు త్యాగం చేసి దేశం కోసం అనేక మంది పోరాడుతున్నారు. ఇప్పుడు కూడా ఆ రకంగా త్యాగాలు చేస్తున్న వారున్నారు. They are still fighting. They are contributing every blood of thier body for the sake of nation building. ఇది చర్చించే

అంశం కాదు. దీని గురించి ప్రత్యేకంగా చర్చించక్కర లేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. We are not representing here just a particular political party or a particular group of individuals or a particular religion. అందరినీ రిప్రజెంట్ చేస్తున్నాము. అదే విధంగా ఉండాలి. ఇటువంటి సిట్యుయేషన్లో వేరే కధనానికి పోకుండా, బయట వాతావరణం వేడెక్కకుండా చూడాలి. దానికి కంట్రిబ్యూట్ చెయ్యరాదు. పీస్ కోసం ఎవరి స్థాయిలో వారు ప్రయత్నం చెయ్యాలి. సిట్యుయేషన్ను అర్థం చేసుకోవాలని, సహకరించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, స్పెసిఫిక్ ఇన్సిడెంట్ చెప్పాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః వినండి జీవన్ రెడ్డిగారూ, ఏదో ఒక విధంగా చాలా ప్రాంతాలలో ఎవరి మీదయినా అనుమానం వస్తే, తీసుకుపోతారు. అడుగుతూ ఉంటారు. పంపుతూ ఉంటారు. ఇదేం స్పెసిఫిక్ ఇన్సిడెంట్?

శ్రీ టి. జీవన్ రెడ్డిః న్యూస్ పేపర్లో పబ్లిష్ చేశారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఉండచ్చు. మాకు అనుమానం వస్తే తీసుకుపోయి ఉండవచ్చు. అడిగి ఉండవచ్చు. తరువాత కాదని తెలిసి వదిలారు కదా? ఏదయినా అనుమానం వస్తే అడుగుతారు. అది కూడా చెయ్యరాదంటే ఎట్లా? కలలు వస్తాయా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః కాశ్మీర్ నుంచి బిక్షాటనకు వచ్చారని అనండి. ఇక్కడ నుంచి కాశ్మీర్కు పోయి చనిపోయారని అది కూడా పేపర్కు ఇవ్వండి.

SRI ASADUDDIN OWAISI: Sir, let me lodge my protest. The Hon'ble Minister for Home has failed to appreciate the gravity of the situation over here. As I heard from my elders if you cannot educate a person you can help increase his ignorance. You have to understand that as far as Muslims are concerned taking dogs inside the mosque is not allowed. Your Department has done it. Secodly your counter Intelligence Cell systematically targetting the minority community. As far as maintenance of law and order is cocerned, we are one. As far as any anti-social elements are concerned, we are one. I would like to tell the people who say that we should go to Kashmir, that you have an organised trained wing imparted lathi training and ask them to send that wing to sacrifice their lives over there first. I will then go personally.

Sir, another point I have raised is about the masjid. The Hon'ble Home Minister has failed even to give even the name of the committee which he has said was agreeable. Next thing is that Masjid Meraj, Ranjan colony, Nawab Saheb kunta and various mosques are there. Unfortunately the Hon'ble Home Minister is saying that it was done in the interest of society. Is it in the interest of society to take dogs inside the mosque? He may please tell the House. How can he stoop down to such a level? Chairman Sir, since the Hon'ble Home Minister has not replied specifically to the question which we have posed to him and since he has given a vague answer which did not satisfy the muslim community, our party is staging a walk out.

(Members belonging to M.I.M. Party staged a walk out)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, హోం మంత్రిగారు చెప్పారు. డెఫినిట్ ఇన్ఫర్మేషన్ ఉంటే, యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఎవరున్నా, ఏ కులానికి చెందిన వారున్నా, ప్రాపర్ డ్యూ లీగల్ ప్రాసెస్లో అప్రెహెండ్ చెయ్యవచ్చు, అరెస్ట్ చెయ్యవచ్చు, అన్ని చర్యలు

తీసుకోవచ్చు. అటువంటివేమీ లేనప్పుడు, సెంటిమెంట్స్‌ను హర్ట్ చెయ్యడానికి, ఇష్యూను సెన్సిటైజ్ చెయ్యడానికి పూనుకోవడం మంచిది కాదు. మేము చెప్పినా కూడా ప్రభుత్వానికి కొంచెం కూడా స్పందన లేదు. ఇటువంటి చర్యలు వద్దు అని మరొకసారి చెబుతూ ప్రొటెస్ట్ తెలయజేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, అసెంబ్లీని కూడా ప్లాట్‌ఫారమ్‌గా వాడుకుని, అవతలి వారికి ఇంకా ఉత్సాహం కలిగేలా ఉపన్యాసాలు చెయ్యడం, ఏదో విధంగా రాజకీయ లబ్ది పొందాలని, మాట మాటకు టిడిపి-బిజెపి అని చెప్పి, ప్రతిపక్ష నాయకులు చెప్పడం మంచిది కాదు. ఆ సందర్భంలో వారికి ఒకటి చెప్పదలచుకున్నాను. 1983-84లో గోల్డెన్ టెంపుల్‌లో బ్లూ స్టార్ ఆపరేషన్ చేస్తే, చిన్న దానిని కర్బ్ చెయ్యకపోతే పెద్దది ఏ విధంగా అవుతుందో, ఇంతకు ముందు కాంగ్రెస్ వారి నాయకత్వంలోనే తెలిసింది. ఎట్లా జరిగిందో వారు గుర్తు చేసుకోవాలి. హోం మంత్రిగారు మాట్లాడేటప్పుడు చెప్పారు. '' మేము విశ్వహిందూ పరిషత్ యాక్టివిటీస్‌ను చెయ్యనివ్వము, వారు ప్రోగ్రామ్స్ చెయ్యడానికి లేదు, బ్యానర్స్ తీసివేశాము, కటౌట్స్ తొలగించాము'' అనే పద్ధతిలో చెప్పారు. అది ఏకపక్షంగా ఒకే మతానికి సంబంధించి చెప్పినట్లున కనిపిస్తోంది. ఈ ఏరియాలో మిగతా మతాల వారు, వర్గాల వారు కటౌట్స్ పెట్టుకోవచ్చు, అర్ధరాత్రి రెండు గంటల వరకూ మైకులు పెట్టుకోవచ్చు, వారికి మాత్రం రోడ్స్ బ్లాక్ చెయ్యవచ్చు. వారిని ఎలవ్ చేస్తారు. ఇక్కడ మాత్రం చెయ్యము అనే రకంగా అంటున్నారు. ఇందులో అంతా సాధువులు, ఏమన్నా గమ్మున ఉంటారు, కనుక ఏమయినా చెయ్యవచ్చు అనే విధంగా నిర్ణయించడం సరైనది కాదు. వారి నిర్ణయానికి నిరసన తెలియచేసూ, కూర్చుంటున్నాను.

( అధికార పక్షం నుండి అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం.

(అంతరాయం)

బ్లూ స్టార్ ఆపరేషన్ గురించి ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడారు. నిజానికి బ్లూ స్టార్ ఆపరేషన్ చెయ్యడం వలనే ఈ దేశం ఈ రోజున అఖండ భారతదేశంగా ఉంది. బ్లూ స్టార్ ఆపరేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే ఉంది. అందులో ఏ మాత్రం ఇబ్బంది లేని పరిస్థితి. ఒకటి చెబుతున్నాను. బ్లూ స్టార్ ఆపరేషన్ చేసినప్పుడు, గోల్డెన్ టెంపుల్‌లోకి సైన్యం పోయినప్పుడు, డెఫినిట్ ఇన్ఫర్మేషన్ ఉంది. డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా ప్రకారమే పోవడం జరిగింది కానీ లా ఎస్టాబ్లిష్ కాకుండా మాత్రం పోలేదని మనవి చేస్తున్నాను.
మ.12.20

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, హోమ్ మినిస్టర్ గారు ఇచ్చిన రిప్లయ్ పరిశీలన చేస్తే మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యాంగం మనది. కానీ మెజారిటీగా ఉంది. మైనారిటీ వారికి సంబంధించిన హక్కులను ప్రొటెక్ట్ చేయడంలో మన బాధ్యత ఉంది. ప్రభుత్వ బాధ్యత ఉంది. ఒక విషయం క్లియర్ చేయదలచుకున్నాను. ఏమంటే మార్చి 15 న మా వైపు నుంచి త్రిశూలాలతో వస్తే ఏదో గొప్ప కార్యం చేయబోతున్నామని చెప్పి భారత సర్కారు తన వైపు నుంచి చెబుతూనే ఉంది. వాస్తవమో కాదో తెలియదు. కాని ఆంధ్ర దేశంలో కాని, భారత దేశంలో కాని మైనారిటీలకు అభద్రతా భావం ఏర్పడింది. దానికి సరయిన విధంగా భద్రతా భావం రూపొందించడానికి క్లియర్‌కట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్‌తో పోవాలి. దాని కోసం హోం మినిస్టర్ గారు సెక్యులర్‌కు సంబంధించో మరొక దానికి సంబంధించో కాదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. రోజా మసీదులలో కొత్త వారు వస్తారు. మన పోలీసు ఇంత ఇనెఫిషియంట్ పోలీసా? నేను అడిగేది ఒక్కటే. సందర్భం వచ్చింది. పోలీసులు ఎక్కడ ఏమి చేస్తున్నారో తెలియదు.

కుక్కలతో పోతున్నారు. చెప్పులతో పోతున్నారు. మసీదులను అపవిత్రం చేస్తున్నారు అంటే ఏ విధంగా హర్ట్ కాకుండా ఉండడం కోసం తగిన చర్యలు తీసుకోవడంలో తప్పు లేదు. దానికి ఇవ్వాళ వారు రాజకీయం చేస్తుంటే మీరు రాజకీయం చేయనట్లు ఉన్నారు కాబట్టి మీరు అభద్రతా భావం నుంచి బయట పడేయడం మీ బాధ్యత. మీకు ఉన్నటువంటి కలయిక ఏ కలయిక కలిసారో మీ పార్టీ ఆరోగ్యం ఎంత క్షీణించిపోతున్నదో ఏ పరిస్థితి ఉందో చూసుకోండి. మీ హెల్త్ ఖరాబు అయిందన్నది మీకే తెలుస్తుంది. అందుకని నిరశన తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– నర్సింహయ్య గారి ఆరోగ్యాన్ని బాగా చూసుకోమనండి. ఆయన కలయిక ఏమిటో? వారి ఆరోగ్యం ఎంత క్షీణించిందో వారిని ఒక సారి చూసుకోమనండి. మా ఆరోగ్యం మేము చూసుకుంటాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, దీనికి సంబంధించినంతవరకు లీడర్ ఆఫ్ అపోజిషన్ ఎలా అర్థం చేసుకున్నారో నాకు తెలియదు కాని – ఏదైనా మీరు చెకింగ్ చేయడానికి వెళ్లినప్పుడు తగిన ఇన్‌ఫర్మేషన్ ఉండాలి. వారెంటు ఉండాలి అని చెప్పారు. నేను ఇక్కడ చాలా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. ఇందులో ఎవరికీ ఎలాంటి అబ్జెక్షన్ ఉండడానికి వీలు లేదు. ఎందుకంటే అక్కడున్న జనం పెద్ద సంఖ్యలో గుమిగూడతారు. వారి క్షేమం కోసం చేస్తున్న కార్యక్రమం. దానిని ఎవరూ కాదనడం లేదు. ఎవరిదో ఏదో వ్యక్తిగత ఇస్యూ కాదు. ఏ రకమైన ఇస్యూలేక ఇది అడ్డు పెట్టుకుని అడగదలచుకున్నారు. ఏదో ఒకటి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారు ఎక్కడ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు. With best interest of the people – అక్కడ వేల మంది ప్రజలు మీటింగ్ పెడతారు. లేకపోతే మేము పెడతాము. లేకపోతే రెలిజియస్ గ్యాదరింగ్స్ జరుగుతాయి. అక్కడ ఎవరైనా ఏదైనా చిన్న బాంబు పెడతారు. సెక్యూరిటీ రొటీన్ చెక్ చేయడానికి అభ్యంతరం తెలియజేస్తే ఎలా? కుక్కలతో పోతున్నారు. కాళ్లకు చెప్పులతో పోతున్నారు. అంటే లోపలకు చెప్పులతో పోకుండా చూస్తాము. అటువంటివి జరగలేదని వారు చెబుతున్నారు. అటువంటివి జరగకుండా ఖచ్చితంగా చర్య తీసుకుంటాము. ఇది ఒక్కటే ఇస్యూ. మిగతా సమస్యలే లేవు. ఎవరో ఏదో ఒక మతానికి రిప్రజెంట్ చేస్తున్నట్లు, ఇంకొకరు ఇంకో మతానికి రిప్రజెంట్ చేస్తున్నట్లు చెప్పడం మాత్రం మంచి పద్ధతి కాదు. చాలా స్పష్టంగా చెప్పాలి. ఇంతకు ముందు ఒవైసీ గారు ఉన్నప్పుడు చెబుదామనుకున్నాను. అప్పుడు మర్చిపోయాను. వారు వచ్చిన తరువాత మళ్లీ చెబుతాను. హోం మినిస్టర్ గారికి పోలీసులు చెప్పరా అంటే ప్రతి విషయం నాకు చెప్పరు. పోలీసు ఎక్కడకు చెకింగ్ పోతున్నారో ఎవ్రీ టైమ్ హోం మినిస్టర్ కి చెప్పరు. నాకే కాదు ఏదీ ఏ మంత్రితో అన్నీ చెప్పరు. ప్రతి సారి వారు అంటుంటారు. మీ కన్సల్టింగ్ లేదని, మీ కంట్రోలు లేదని అనడం భావ్యం కాదు. ఆయన వచ్చి మళ్లీ మాట్లాడినప్పుడు చెబుతాను. అప్పుడే చెబుదామనుకుని మర్చిపోయాను. ఇది మళ్లీ ఒకసారి చెబుతున్నాను. దీనిలో ఎటువంటి సమస్యలు లేవు. ఎవరో సంఘ వ్యతిరేక శక్తులు కొంతమంది ఏదో రకమైన సమస్యలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తుంటే అలాంటి సంఘ వ్యతిరేక శక్తులను ఏ మతంలో ఉన్నా వారి పైన కఠిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఆ బాధ్యత అందరిదీ. అ విధంగా సెక్యులరిజం కాని అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రభుత్వం అనేక మసీదులు రిపేర్ చేయించింది. అనేక మసీదులు కట్టించింది. ముస్లిమ్ సోదరులకు, మైనారిటీలకు మేము చేసినంత ఎవరూ చేయలేదు. ఫిగర్స్‌లో ఉన్నాయి. చూడండి. చాలా స్పష్టంగా కనపడుతుంది. ఏదీ చేయక వట్టి ఉపన్యాసాలు ఇవ్వడం మంచిది కాదు. దయచేసి దానిని తప్పు అర్థం చేసుకోకుండా ఇది మంచి కార్యక్రమం. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని అందరూ సహాయ పడాలని కోరుతున్నాను.

ఛైర్మన్:– 304 లు అన్నీ పోస్ట్‌పోన్ చేసి ఇప్పుడు బడ్జెట్ డిస్కషన్ తీసుకుందాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– 304 ఒకటి తీసుకుంటామని చెప్పారు. ఒకటి తీసుకోండి.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో పట్టణ పేదలకోసం వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన అమలు గురించి

డా. కె. హరిబాబు(విశాఖపట్నం):- అధ్యక్షా, ఈ రోజున పట్టణాలలో నగరాలలో నివసిస్తున్న పేద ప్రజల సౌకర్యార్థం వారికి అన్ని వసతులతో కూడిని గృహనిర్మాణాన్ని అంద చేయాలనే ఆలోచనతో ప్రవేశ పెట్టిన వాల్మీకి అంబేద్కర్ ఆవాజ్ యోజన పథకం ఈ సంవత్సరంలోనే అమలు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. ఇవ్వాళ గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం పనులు దొరుకుతాయనే ఆలోచనతో అనేకమంది పేద ప్రజలు పట్టణాలకు వలస వస్తున్న విషయాన్ని మనవి చేస్తున్నాను. పని నిమత్తం పట్టణాలకు వచ్చిన తరువాత వారికి ఉండడానికి ఇల్లు లేక ఎక్కడ ఖాళీ స్థలం కనపడితే అక్కడ ఒక పూరిపాక వేసుకుని ఏ విధమైన కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితులలో ఆరోగ్యకరమైన పరిస్థితులు లేని ప్రాంతాలలో నివసిస్తూ కొంత కాలానికి మురికి వాడలుగా రూపు దిద్దుకోవడం మనం చూస్తున్నాము. ఈ మురికి వాడలు నగరంలో పట్టణాలలో రావడం రెండు పద్ధతులుగా జరుగుతున్నాయి. ఎక్కడైతే ప్రైవేటు ఖాళీ స్థలాలు ఖాళీగా ఉన్నాయో, యజమానుల అధీనంలో లేవో, ఆ స్థలాలు మురికి వాడలుగా వస్తున్నాయి. ఎక్కడైతే ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నాయో ప్రభుత్వ అధికార వ్యవస్థ యొక్క యాజమాన్యం వాటి గురించి ఆలోచించకుండా వదిలేసిందో అటువంటి ఖాళీ స్థలాలు మురికి వాడలుగా వెలుస్తున్నాయి. ప్రభుత్వ స్థలాల్లో వచ్చిన మురికి వాడలలో మనం పక్కా గృహనిర్మాణం చేపట్టడం పెద్ద సమస్య కాదు. ఎందుకంటే అది ప్రభుత్వ భూమి కాబట్టి ప్రభుత్వ భూముల్లో మనం గృహనిర్మాణం చేపట్టవచ్చు. కానీ విశాఖపట్నం, హైదరాబాద్, విజయవాడ లాంటి పెద్ద నగరాలలో చాలా చోట్ల ప్రైవేట్ స్థలాలు మురికి వాడలు వచ్చాయి. ఈ స్థలాల యజమానులు ఈ స్థలం యొక్క యాజమాన్య హక్కు మాది కాబట్టి ఈ స్థలం మాకు చెందాలనే ఆలోచనతో అనేక మురికి వాడల స్థలాలు హైకోర్టులో మిగతా కోర్టులలో కేసులు దాఖలు చేసుకున్నారు. ఎప్పుడైతే కోర్టులో కేసు దాఖలవుతుందో దాని మీద స్టాటిస్కో ఆర్డర్స్ ఇష్యూ అవుతాయి. స్థానిక సంస్థలు మునిసిపాలిటీలు కానీ, కార్పొరేషన్స్ కానీ అయ్యా ఈ మురికివాడలలో పేద ప్రజలు నివసిస్తున్నారు. వారికి కావలసిన కనీస సౌకర్యాలు కలుగజేయాలి, వీధి లైట్లు వేయాలి, మంచి నీటి సదుపాయాలు కలుగజేయాలి , రోడ్ సౌకర్యం కలుగజేయాలని అంటే హైకోర్టులో స్టాటిస్కో ఆర్డర్ ఉంది కాబట్టి మేము ఈ ప్రాంతంలో ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వీలు లేదన్న సమాధానం చాలా కేసులలో వస్తున్నది. అందువల్ల ఈ మౌలిక సదుపాయాలు ఎవరైతే పేద ప్రజలకు ఇవ్వలేకపోతున్నామో అటువంటి మురికివాడలలో నివసిస్తున్న వారికి శాశ్వత గృహనిర్మాణం చేపట్టాలనే ఆలోచనతో ఈ రోజున కేంద్ర ప్రభుత్వం బ్రహ్మాండమైన పథకాన్ని వాల్మీకి అంబేద్కర్ ఆవాజ్ యోజన అన్న దానిని ప్రవేశ పెట్టింది.

మ. 12.30

స్వాతంత్రం వచ్చిన తరువాత ఈ దేశంలో ఏ నాడు అమలు జరగనటువంటి ఇంతటి మంచి సంక్షేమ కార్యక్రమం ఇంటికి కావలసిన నిధులలో 50 శాతం సబ్సిడీగా ఇచ్చే పథకం అమలుకు మొట్టమొదటిసారిగా దేశంలో అటల్‌బిహార్ వాజ్‌పేయ్‌గారి నాయకత్వాన వున్న ఎన్.డి.ఎ. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి మంచి పథకాలు అమలులో వున్నప్పుడు 50 శాతం సబ్సిడీ పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నప్పుడు వారు ఎన్ని ఎక్కువ ఇళ్లు కట్టగలిగితే అంత ఎక్కువ సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం ద్వారా పొందవచ్చు. మనం ఎంతో ఉత్సాహంగా ఎక్కువ ఇళ్లు కట్టడానికి ప్రయత్నం చేస్తే అంత ఎక్కువ నిధులు

రాష్ట్రానికి వచ్చే అవకాశం వున్నది. పేద కుటుంబాలు, పట్టణ ప్రాంతాలలో నివశిస్తున్న కుటుంబాలు, ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం వుంటుంది. ఆ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం బాగా వినియోగించుకోవాలని, ఎక్కువగా కార్యక్రమాలను తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఈ పథకాల్లో భూమి విషయం లేదు. ఎక్కడైతే స్థలం వున్నదో అక్కడ కట్టాలనే విషయం కూడా ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తోంది. మిగతా 50 శాతం అప్పు రూపేణా లబ్ధిదారులకు అందజేస్తోంది. ఇంతటి మంచి పథకం అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు మనం తెచ్చుకుని, సబ్సిడీ వినియోగించుకోవాలంటే అక్కడ స్థల సమస్య వున్నప్పటికీ కూడా ఆ స్థల సమస్యను పరిష్కరించుకోవలసిన బాధ్యతను మనం తీసుకోవాలని, ఎక్కడైతే స్థలం లభ్యం కాదో అలాంటి పట్టణాలలో, నగరాలలో ఈ పథకాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించి మంచి టౌన్ షిప్‌ల నిర్మాణం కోసం చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈవేళ విశాఖపట్నం వంటి నగరాలలో ప్రత్యేకంగా నా నియోజకవర్గం అంటే పాతనగరంలో వెయ్యి, రెండు వేల ఇళ్లు కట్టాలంటే కావలసిన స్థలం లబ్ధిదారుల వద్ద వుండదు. నగరాలలో ఇలాంటి పథకాలను అమలు చేయడానికి లబ్ధి దారుల వద్ద స్థలం వుంటేనే ఈ పథకాన్ని అమలు చేస్తామంటే మనం ఏవిధమైన ప్రయోజనాన్ని పొందలేము. ఈ పథకం వల్ల ప్రయోజనం పొందాలంటే రాష్ట్ర ప్రభుత్వం నగరాలలో ప్రభుత్వ భూమిని గుర్తించి ఈ పథకం అమలు కోసం భూమిని కేటాయించవలసిన అవసరం వున్నది. ఈ పథకం అమలులో ప్రధానమైనది భూ సమస్య. ప్రభుత్వం ఆ భూ సమస్యను తీర్చాలి. మన ప్రభుత్వం ఏమీ ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. యాభై శాతం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. యాభై శాతం ఈరోజు హడ్కో కాని, మిగతా ఆర్థిక సంస్థల నుంచి మనవం అప్పుగా తీసుకునే అవకాశం వున్నది. ఒక మంచి టౌన్‌షిప్ నిర్మాణం కోసం కావలసిన స్థలాన్ని అందుబాటులో వుంచడమే మన రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కాబట్టి ఈ కనీస బాధ్యతను ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుందని, ఒక మంచి పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తుందని నేను భావిస్తున్నాను. మనం శాసనసభకు ఎన్నికై రెండున్నర సంవత్సరాలు పూర్తి అయింది. ఇంకా సగం కాలం మాత్రమే వున్నది. ఇంతవరకు పట్టణ ప్రాంతాలలో గృహ నిర్మాణ పథకం విషయంలో ఒక్క ఇంటిని కూడా వారికి మనం ఇచ్చే పరిస్థితుల్లో మనం లేకపోయాం . అదృష్టవశాత్తు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ద్వారా మనకు ఈ పథకం వచ్చింది. దీనిని ఇప్పటికైనా సమర్థవంతంగా అమలు చేస్తే ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చిన వాళ్లం అవుతాం, దీన్ని సీరియస్‌గా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అలాగే గతంలో కొన్ని సమస్యలను మనం ఎదుర్కొన్నాం . పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ విషయంలో యూనిట్ కాస్ట్ రూ. 25వేల కే తీసుకున్నాం . ఈరోజున ఏ నగరాలలో కూడా రూ.25వేలకు శాశ్వత గృహం వచ్చే అవకాశం లేదు కాబట్టి మిగతా ధనం లబ్ధిదారుడు పెట్టుకోవలసి వచ్చినపుడు అతను ఈ ధనాన్ని వెచ్చించే పరిస్థితులు లేనపుడు ఈ పథకం నత్తనడక నడుస్తున్నది. కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణం ఆలస్యమవుతుంది. పోతే గృహ నిర్మాణ పథకంలో, గృహ నిర్మాణం జరిగే ప్రాంతంలో మౌలిక సదుపాయలు కల్పించే అంశం కూడా లేదు. కాని అదృష్టవశాత్తు వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది. పెద్ద నగరాలలో యూనిట్ కాస్ట్ రూ. 80వేలకు, మధ్య తరగతి నగరాలలో రూ. 50వేలకు, చిన్న పట్టణాలలో రూ. 40లకు పెంచడం జరిగింది. మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం అయిదు శాతం నిధులు ఇవ్వడం జరిగింది. ఏవిధమైన అడ్డంకులు లేకుండా పథకాన్ని మనం సక్రమంగా అమలు చేయగలిగినట్లయితే అందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా గృహాలను ఇచ్చే అవకాశం కలుగుతుంది. అలాగే ఈ రోజు జి ప్లస్ త్రీ, జి ప్లస్ వన్ విధానంలో నిర్మాణం చేద్దామని అనుకుంటున్నామో దాని వల్ల తక్కువ స్థలంలో ఎక్కువ గృహాలను నిర్మించడానికి అవకాశం వున్నది. జన్మభూమి కార్యక్రమంలో మనం గ్రామాలకు వెళుతున్నపుడు అనేక మంది పేదలు, అయ్యా మేము పేదవాళ్లం, ఇళ్ల స్థలాలు ఇవ్వండి, పట్టాలు ఇప్పించండని అడుగుతున్నారు. ఈరోజున నగరాలలో నివశించే వారికి ఖాళీ స్థలం పట్టా రూపంలో ఇచ్చి ఆ స్థలం దగ్గరకు వాళ్లు వెళ్లి పాకలు వేసుకుని మరొక మురికి వాడను నిర్మాణం చేసుకునే బదులు ఈరోజు నిరుపేద కుటుంబాలు '' వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన'' పథకంలో ఇళ్లను కేటాయిస్తే రాబోయే రోజుల్లో మురికి వాడలు లేని స్వచ్ఛమైన, శుభ్రతరమైన నగరాలను తయారుచేసుకునే అవకాశం వుంటుంది కాబట్టి పేద ప్రజలకు ఇళ్ల పట్టాల బదులు గృహ వసతి కల్పిస్తే ఉపయోగం జరుగుతుందని, ఈ విషయాలను గౌరవ మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ స్కీము ద్వారా గ్రూప్ హౌసింగ్ ద్వారా టౌన్‌షిప్ రూపంలో క్లస్టర్ హౌసెస్ నిర్మాణం చేయాలనే ఆలోచన వున్నది. ఈరోజు పేద ప్రజలకు నగరాలలో ఎక్కడైతే సొంత

స్థలాలున్నాయో ఆ సొంత స్థలాలలో నివశిస్తూ, వాటిల్లోనే పక్కా గృహాలు కట్టుకునే అవకాశం వస్తుందో అలాంటి వారికి కూడా ఈ క్లస్టర్ హౌసింగ్ విధానం ద్వారా లబ్ధి చేకూర్చడం కోసం , గైడ్‌లైన్స్‌లో ఇబ్బందులున్నా కూడా మనం మార్పు చేసుకుని సహాయం చేయవలసిన అవసరం వున్నది. ఎస్.సి, ఎస్.టి . వర్గాలకు యాభై శాతం, ఇబిసి వర్గాలకు ముప్పై శాతం, ఫిజికల్లీ హ్యాండీకాప్డ్‌కు, ఇతర వెనకబడిన వారికి ఈరోజున ఈ స్కీము ద్వారా లబ్ధి చేకూర్చామో అందుకు చాలా సంతోషం . ఇప్పటివరకు పట్టణ ప్రాంతాలలో జనాభా పెరుగుతున్న విషయాన్ని మనం గమనిస్తున్నాం . కాని ఇటీవల వచ్చిన గణాంక వివరాలను పరిశీలిస్తే పట్టణాలకు వలసలు తగ్గిపోతున్నాయనే శుభ వార్తను విన్నాను. ఈ గృహ నిర్మాణం ద్వారా ఎక్కువ మందికి శాశ్వత గృహాలు ఇచ్చినట్లయితే రాబోయే రోజుల్లో ఈ వలసలు తగ్గి నగరాలలో మురికి వాడల సమస్యను మనం శాశ్వతంగా పరిష్కరించే అవకాశం వున్నది . ఈ గణాంక వివరాలు చూస్తే ఈరోజున రాష్ట్రంలో జనాభా 7.57కోట్లు వుంటే, పట్టణ ప్రాంత జనాభా 2.5కోట్లు, 5.2కోట్లు ఈ రోజున గ్రామీణ ప్రాంతంలో వున్నారు. 1991 సంవత్సరం వరకు పట్టణ ప్రాంతాలలో జనాభా పెరుగుదల రేటు 43.24 శాతం వుంటే, 2001 సంవత్సర గణాంక వివరాల ప్రకారం పట్టణ ప్రాంత జనాభా పెరుగుదల రేటు 14.63శాతం వున్నది. ఇది చాలా మంచి పరిణామం . గ్రామాలలోనే వుండండి, గ్రామీణ ప్రాంతాలలోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెబుతుంటే ఈరోజు పట్టణ ప్రాంతాలకు వలసలు తగ్గుముఖం పట్టాయి. కాబట్టి ఇప్పుడు ప్రభుత్వం చేతిలో వున్న ఈ వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన పథకాన్ని సక్రమంగా అమలు చేసినట్లయితే పట్టణ ప్రాంతాలలో ఇళ్ల సమస్యను తీర్చగలుగుతాం . 2000-2001 సంవత్సరానికి రూ. 9కోట్లకు పైగా సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వానికి అందుబాటులో వున్నది. ఇంకా మనకు సమావేశాలకు నెల రోజుల సమయమే వున్నది, మార్చి నెల వస్తోంది. ఈ ఈ రూ. 9కోట్ల సబ్సిడీని మార్చి లోపల వినియోగించుకోవడం కోసం గృహనిర్మాణ పథకాన్ని మంజూరు చేసి అమలు లోకి తీసుకోవాలి.

మ.12.40

వెంటనే అమలుచేయండి. గతంలో మన ప్రధానమంత్రి వాజ్‌పాయి గారు హైదరాబాదుకు వచ్చినప్పుడు మన రాష్ట్రానికి 25 వేల యిళ్లు మంజూరు చేస్తే , మన ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రానికి 50 వేల యిళ్లు కావాలని కోరగా , ఆ మేరకు మంజూరు చేయడం జరిగింది. ప్రధానమంత్రిగారు వాగ్దానం చేసిన 50 వేల యిళ్లను మీరు 2002- 2003 సంవత్సరంలో పూర్తి చేయండి. తరువాత సంవత్సరానికి మరొక 50 వేల ఇళ్లు కావాలని కోరదాము. పట్టణ ప్రాంత పేదల గృహనిర్మాణ సమస్యను వాల్మీకి అంబేద్కర్ గృహనిర్మాణ యోజన ద్వారా తీర్చడం కోసం సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ , అన్నిహంగులతో టౌన్‌షిప్ నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ , ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం కానీయండి, కేంద్రప్రభుత్వం కానీయండి, యిప్పుడున్న పథకాలకు అదనంగా ఏవైనా కొత్త పథకాలను, కార్యక్రమాలను తీసుకుంటే సంతోషపడతాము. ఈరోజు ఇందిరా వాల్మీకి ఆవాస్ యోజన పేరుతో గృహనిర్మాణ కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం చేపట్టింది.

ఒక గౌరవ సభ్యుడు:- ఇందిరా వాల్మీకి ఆవాస్ యోజన కాదు, వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన

శ్రీ టి. జీవన్‌రెడ్డి:-ఈ దేశంలో ఇళ్లు లేని పేదల కోసం గృహనిర్మాణం చేపట్టి అండగా నిలిచింది స్వర్గీయ ఇందిరాగాంధీగారే అని చెప్పకతప్పదు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పేదలు ముందుగా తలచుకునేది ఇందిరాగాంధి గారినే. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం పేద వారికి గృహవసతి కల్పించడం కోసం చేపట్టినందుకు చాలా

సంతోషం . ఈ రాష్ట్రంలో గతం నుండి అమలుచేస్తున్న పట్టణ గృహనిర్మాణ కార్యక్రమం ఈ రోజు వున్నదా, లేదా? ఉన్న కార్యక్రమానికి అదనంగా ఈయొక్క వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన కార్యక్రమాన్ని అమలు చేస్తే అది హర్షించదగ్గ విషయం . నాకు తెలిసినంతవరకు గడచిన దశాబ్ద కాలంగా పట్టణ గృహనిర్మాణ కార్యక్రమాన్ని పేద ప్రజలు పూర్తిగా మరచిపోయారు. ఆ కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయడం జరిగింది. ఎక్కడయినా ఆల్టర్‌నేటివ్ హౌసెస్ శాంక్షన్ చేసి వుండవచ్చు. కొత్త కార్యక్రమాన్ని ప్రకటించి అమలు చేస్తాము అన్నందుకు సంతోషం . ఈ కార్యక్రమాన్ని ఏమేరకు పేదప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నారు? 2001-02 ఆర్థిక సంవత్సరంలో యావత్ ఆంధ్రరాష్ట్రంలో మీరు నిర్మాణం చేయ తలపెట్టిన గృహాలు ఎన్ని అని అడిగితే కేవలం 4000 అని అంటున్నారు. ఆ నాలుగు వేల గృహాలు కూడా హైదరాబాదు నగరపాలకసంస్థకు ఎన్నికలు జరగబోతున్నాయి కనుక, అక్కడ ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తామని ఆర్భాటంగా , ప్రధానమంత్రిని పిలిచి శంఖుస్థాపన చేశారు. ఒక్క గృహనిర్మాణం కొరకు పునాది తీసినా నేను దేనికైనా సిద్ధమే. పథకాలనేవి ప్రకటనలకు, ప్రచారానికి పరిమితం కాకూడదని అంటున్నాను. హైదరాబాదు నగరంతోబాటు ఆంధ్ర రాష్ట్రంలో మధ్యతరహా, పెద్దతరహా మునిసిపాలిటీలు ఎన్నో వున్నాయి. అన్ని మునిసిపాలిటీలలో సమాన స్థాయిలో కార్యక్రమం అమలు చేసే విధానం మీరు చేపట్టండి. రాష్ట్రంలోని మునిసిపాలిటీలు అన్నింటిని పక్కకు పెట్టి , హైదరాబాదు నగరపాలకసంస్థకు ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి ఇక్కడ 4000 గృహాలు మంజూరు చేస్తామని ఆర్భాటంగా చెబుతున్నారు. హైదరాబాదు నగరంతోబాటు యితర మునిసిపాలిటీలలోని పేద ప్రజలు, గృహాలు కావలసిన వారు మీ దృష్టికి రాలేదా అని అడుగుతున్నాను. మీరు దయచేసి ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకండి. ప్రతి పట్టణంలో వున్న పేద వర్గాల వారికి ప్రయోజనం చేకూరే విధంగా చేయండి. ప్రతి మునిసిపాలిటీలో 4000 నుండి 10,000 వరకు పేద వర్గాల వారు ఇళ్లు మంజూరు కావాలని కోరుతూ దరఖాస్తులు చేసుకొని వున్నారు. వారి విషయమై ఆలోచన చేసి వెనువెంటనే చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించి రు. 20 వేలు సబ్సిడీ, రు. 20 వేలు రుణం అంటున్నారు, సంతోషం . ముందుగా పేదలు దరఖాస్తులు పెట్టుకోవాలి. రాష్ట్రప్రభుత్వం హడ్కోకు ప్రాసెస్ చేయాలి. హడ్కో కేంద్రప్రభుత్వానికి పంపించాలి. ఈ లాంగ్ ప్రాసెస్ వల్ల ఈ కార్యక్రమం కూడా బీడీ కార్మికులకు ప్రకటించిన కార్యక్రమం లాగా మిగిలిపోయే ప్రమాదం వుంది. విధానాన్ని సరళీకృతం చేయండి. మంజూరు కొరకు కేంద్రప్రభుత్వం వరకు పోయే అవసరం లేకుండా , జిల్లా లెవెల్‌లో కలెక్టర్స్ అనుమతి యిచ్చే విధానాన్ని అమలు చేయండి. ఏ మునిసిపాలిటీకి ఎన్ని గృహాలు మంజూరు చేస్తున్నారు? చిన్న మునిసిపాలిటీకి రెండు వేల గృహాలు, మధ్యతరహా మునిసిపాలిటీకి నాలుగువేల గృహాలు, పెద్దతరహా మునిసిపాలిటీకి 8 వేల గృహాలు యిస్తున్నాము. కార్పొరేషన్ స్థాయిలో 10 వేల గృహాలు యిస్తున్నాము. సంబంధిత జిల్లా కలెక్టర్ లేదా మునిసిపల్ కమిషనర్ లేదా డియం, హౌసింగ్ గృహనిర్మాణ కార్యక్రమానికి సంబంధించి యింతవరకు ప్రాసెస్ చేసేవారు. డియం, హౌసింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతి యిచ్చే అవకాశం వున్నట్లయితే ఈ పథకం చక్కగా అమలవుతుంది. ప్రస్తుత విధానంలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. జి ప్లస్ వన్, జి ప్లస్ త్రీ విధానం ప్రతిపాదించారు. స్థలాల కొరత వున్నట్లయితే ఫ్లాట్ సిస్టం ద్వారా గృహనిర్మాణం చేసుకోవడదానికి లబ్దిదారులు ముందుకు వస్తే సంతోషం . ఇండివిడ్యువల్‌గా ఇళ్లు కట్టుకోవడానికి పేదవారు ముందుకు వస్తే ఫ్లాట్ సిస్టం కొరకు యిన్‌సిస్ట్ చేయకుండా ఇండివిడ్యువల్‌గా ఇళ్లు కట్టుకోవడానికి అనుమతించినప్పుడు మనం పేదవర్గాలను ఆదుకున్న వారమవుతాము. పత్రికల్లో చూడడం తప్ప, ఈ కార్యక్రమం ఎక్కడా పట్టణాలలో అమలు కావడంలేదు. ప్రతి జిల్లాలో కనీసం 20 వేల గృహాలకు యిండికేషన్ యివ్వండి. ఇది గడచిన దశాబ్ద కాలంగా నిలిచిన కార్యక్రమం . కేంద్రం యొక్క వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన కార్యక్రమంతో సరిపెట్టకుండా రాష్ట్రంలో అమలు అవుతున్న పట్టణ గృహనిర్మాణ కార్యక్రమాన్ని కూడా యథాతథంగా అమలు చేస్తూ, బ్యాక్‌లాగ్ పోస్ట్‌లను భర్తీ చేస్తున్న విధానంలోనే గృహాలకు కూడా బ్యాక్‌లాగ్ శాంక్షన్స్ యిచ్చినట్లయితే పేదవర్గాలను ఆదుకున్నట్లవుతుంది అనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజన పథకం మన రాష్ట్రంలో ప్రారంభమైనది. హైదరాబాదు నగరంలోనే 4000 మందికి ఈ పథకం వర్తిస్తుందని నోట్‌లో చెప్పడం జరిగింది. ఎన్నికలకు ముందు ఈ లబ్దిదారులను

గుర్తించడం జరిగింది. రాష్ట్రంలో ఈనాడు 99 మునిసిపాలిటీలు, ఆరో ఏడో కార్పొరేషన్స్ వున్నాయి. హైదరాబాదు నగరంలోనే కాకుండా, అన్ని మునిసిపాలిటీలలోను , కార్పొరేషన్స్‌లోను అత్యంతపేదరికంలో వుండి, మురికికూపాలలో మగ్గిపోతున్న నిరుపేద యస్‌సి, యస్‌టి, బిసిలు వున్నారు. హైదరాబాదు నగరంలో వేలాదిమంది రిక్షా నడిపేవారు, ఆటో నడిపేవారు, తాపీ పనులు చేసేవారు, పాయిఖానా పనిచేసేవారు వేల సంఖ్యలో వున్నారు. వారందరికీ మీరు యిస్తున్నారా, లేదా? ఆదాయపరిమితి రు. 18 వేలు అన్నారు. హైదరాబాదు నగరంలోని ఒక్కొక్క బస్తీలో వెయ్యి నుండి 1500 మందిదాకా ఇటువంటి వారు వున్న పరిస్థితి వుంది. హైదరాబాదు నగరంలోనే కాకుండా ఇతర నగరాలలో, పట్టణాలలో కూడా ఈయొక్క గృహనిర్మాణం చేపడతారా?
మ.12.50

అట్లాగే, దీనిని ఎవరు మంజూరు చేయాలి? జిల్లా కలెక్టర్లు చేయాలా, లేకపోతే మంత్రులు చేయాలా, లేకపోతే ఎం .ఎల్.ఏ.లు, ఎం .పి. లు చేయాలా? ఎందుకంటే ఇది చాల అస్తవ్యస్థంగా, అస్పష్టంగా ఉంది. కేంద్రప్రభుత్వం చాల మంచి కార్యక్రమాన్ని ఈ రోజు తీసుకుని వచ్చింది. పెద్దలు హరిబాబుగారు చెప్పారు. కాని రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింప చేస్తారా? ఎందుకంటే, ఐ.ఏ.వై. హౌజింగ్ స్కీమ్‌ను కొన్ని జిల్లాల్లో పక్షపాత ధోరణితో అక్కడక్కడ అధికార పక్షం వారు తమ వారికే ఇచ్చుకొన్నారు. అట్లా కాకుండా, అధికార పక్షం అని కాకుండా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను ఈ స్కీమ్‌లో ఇన్‌వాల్వ్ చేసి పటిష్టంగా, పకడ్బందీగా వాల్మీకీ అంబేద్కర్ ఆవాస్ యోజన కార్యక్రమాన్ని అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ పథకం క్రింద 25 వేల గృహాలిస్తామని ప్రధానమంత్రిగారన్నారు. కాని మన ముఖ్యమంత్రిగారు 50 వేలు అడిగారు. అయితే రాష్ట్రంలోని పట్టణాల్లో నివశిస్తున్న మురికివాడల జనాభాను దృష్టిలో పెట్టుకుని రమారమి రెండున్నర లక్షల గృహాలు అయినా మంజూరు చేయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. దీని గురించి జిల్లా కలెక్టర్లతోనూ, స్థానిక ప్రజాప్రతినిధులతోనూ సంప్రదించి, ప్రతిపాదనలు రూపొందిస్తారా, లేక ఎట్లా చేస్తారు? ఇది కేవలం ఎన్నికల నినాదంగా కాకుండా, కార్యరూపంలోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాద్ నగరానికి సంబంధించి కేవలం నాలుగు వేల గృహాలు మాత్రమే మంజూరు అయినట్లుగా తెలుస్తున్నది. అవి ఏ మాత్రం సరిపోవు. కనీం 10, 15 వేల పై చిలుకు గృహాలను కేటాయించాలి. ఎందుకంటే, ఈ రోజున గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్న నేపథ్యంలో పొట్ట చేతపట్టుకుని వేలాది మంది పేద ప్రజలు హైదరాబాద్‌కు వచ్చి వివిధ మురికివాడల్లో స్థిరపడ్డారు. కాబట్టి ఆ విధంగా సెట్లర్స్‌కు కూడ ఈ వాల్మికీ అంబేద్కర్ ఆవాస్ పథకాన్ని అర్హులైన వారందరికీ వర్తింప చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.రామసుబ్బారెడ్డి:- అధ్యక్షా, వాల్మీకీ అంబేద్కర్ ఆవాస్ యోజన పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేక కనీస గృహ వసతి లేక మురికివాడల్లో నివశిస్తున్న పేద వారి కోసం ఉద్దేశించబడింది. దానిని ఈ ఆర్థిక సంవత్సరం నుండి అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ ప్రాంతాల్లో ఎక్కడయితే కనీస సౌకర్యాలు లేక, అనారోగ్యానికి దారితీసే వాతావరణ పరిస్థితులు, అసౌకర్యాలు గల మురికివాడలు ఉన్నాయో, అక్కడ నివశించే పేద వారందరికీ ఈ పథకం వర్తింపచేయడం జరుగుతుంది. ఈనాడు దేశంలో అన్ని పథకాల కంటే కూడ ఈ పథకంలోనే సబ్సిడీ కాంపోనెంట్ అధికంగా ఇవ్వడం జరుగుతున్నది. గతంలో మనం అమలు చేసిన హౌజింగ్ స్కీమ్ కంటె కూడ ఈ స్కీమ్‌లో ఎక్కువుగా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. పట్టణ స్థాయిని బట్టి యూనిట్ కాస్ట్ మరియు సబ్సిడీ కాంపోనెంట్ నిర్ణయించడం జరుగుతుంది. ఈ పథకాన్ని వర్తింపచేసే- దుకుగాను నగరాలను మూడు విభాగాలుగా వర్గీకరించడమయింది. మెగాసిటీ, మెట్రో సిటీ మరియు మున్సిపాల్టీలుగా చేయడమయింది. మెగాసిటీ క్రింద హైదరాబాద్ వస్తుంది. ఇక్కడ యూనిట్ కాస్ట్ 60 వేల రూ.లు, దీంట్లో ఇంద్ర ప్రభుత్వ సబ్సిడీ వచ్చి రు. 30 వేల అదే విధంగా మెట్రో సిటీ క్రింద విజయవాడ, విశాఖపట్టణం వస్తాయి. ఇక్కడ యూనిట్ కాస్ట్ వచ్చి రు.50 వేల కాగా, 50 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. 50 పర్సెంట్ లోన్‌గా తీసుకోవాలి. అట్లాగే,

మిగతా మున్సిపాల్టీల్లో యూనిట్ కాస్ట్ వచ్చి రూ.40 వేల కాగా, అందులో 50 శాతం కేంద్రం సబ్సిడీ ఇస్తుంది. 50 శాతం లోన్‌గా తీసుకోవాలి. ఈ స్కీమ్‌లో క్యాస్ట్ కాంపోనెంట్ కూడ ఉంది. ఎస్.సి., ఎస్.టి., ఇతర వీకర్ సెక్షన్స్‌ను కూడ చేర్చడమయింది. ఎస్.సి., ఎస్.టి. లకు 50 పర్సెంట్ తక్కువ కాకుండా, ఓ.బి.సి. లకు 15, పి.హెచ్.లకు 5 పర్సెంట్ ఇతరులకు 15 శాతం రిజర్వేషన్
కల్పించడమయింది.

గౌరవ సభ్యులు శాంక్షన్ విధానం గురించి అడిగారు. కేంద్ర ప్రభుత్వం నుండి ముందుగా మనకు అలాట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అయితే వారు ఇచ్చిన అలాట్‌మెంట్ కాకుండా, 50 వేల వరకు గృహాలు మంజూరు చేయవలసిందిగా మన ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారిని కన్విన్స్ చేయడం జరిగింది. ఈ స్కీమ్‌ను కేవలం పేపర్ల మీదనే చూస్తున్నాం, అసలు గ్రౌండ్ అయిందా లేదా అని అడిగారు. ఈ స్కీమ్‌ను కొత్తగా చేపట్టడం జరిగింది. ఇంకా గ్రౌండ్ కాలేదు. ఈ స్కీమ్ క్రింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ స్కీమ్ అమలు గురించి గాను స్టేట్ కమిటీలు, డిస్ట్రిక్ట్స్ కమిటీలు ఉంటాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆయా మున్సిపాల్టీల కమీషనర్లు హౌజింగ్ డి. ఎం . లకు బెనిఫిషరీస్‌ను గుర్తించి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం జరుగుతుంది. స్థానికంగా ఉన్న గ్రూప్స్ ఏవయితే ఉన్నాయో అవి నేబర్‌హుడ్ కమిటీలతో , లోకల్ బాడీస్‌తో సంప్రదించి, 1995 సంవత్సరానికి ముందు మురికివాడలుగా గుర్తించిన వాటిలో నివసించే అర్హులైన పేద వారిని గుర్తించి, ఆ మురికివాడకు ఒక పేరును పెట్టి , అట్టి సమాచారాన్నంతా స్టేట్ లెవల్‌లో ఉన్న హౌజింగ్ మేనేజింగ్ డైరక్టరుకు ఇవ్వడం జరుగుతుంది. ఈ స్కీమ్ క్రింద గృహ నిర్మాణం చేపట్టడమే కాకుండా, ఈ స్కీమ్ క్రింద వచ్చే మొత్తంలో అయిదు శాతం మొత్తాన్ని ఆ మురికివాడలను అన్ని రకాలుగా అభివృద్ధిపరచి, డ్రికింగ్ వాటర్, డ్రయినేజ్, రోడ్లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించి, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకుగాను ఖర్చు చేయడం జరుగుతుంది. ఒకవేళ ఆ అయిదు శాతం డబ్బు సరిపోకపోతే, ఇప్పటికే మురికివాడలు అభివృద్ధికి గాను చేపట్టిన డి.ఎఫ్.ఐ.డి., ఓ.ఇ.సి.ఎఫ్. వంటి స్కీమ్‌లకు కేటాయించిన మొత్తంలో నుండి కూడ నిధులు కేటాయించి వాల్మీకి-అంబేద్కర్ ఆవాస్ యోజన స్కీమ్‌ను అమలుచేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన సెట్లర్స్ అటు ప్రయివేట్ స్థలాల్లో గాని, ఇటు గవర్నమెంట్ స్థలాల్లో కాని ఎక్కడ పడితే అక్కడ నివాసం ఏర్పరచుకోవడం జరుగుతున్నది.
మ.1.00

ఇలాంటి పరిస్థితులలో గవర్నమెంటు ల్యాండ్సులో ఉన్న స్లమ్సును ఐడెంటిఫై చేసి వాటిలో ఇవ్వడం జరిగింది. కొన్ని ప్రైవేటు ల్యాండ్సులోనూ, కొన్ని కోర్టుల్లోనూ ఉన్నాయి. కొన్ని స్లమ్సు గవర్నమెంటు ల్యాండు కాకుండా కొన్ని నాలాలు, మురుగు కాల్వలలో ఉంటాయి. అలాంటి చోట్ల పట్టాలుండవు. అలాంటి చోట్ల పట్టాలివ్వడం కష్టమవుతుంది. ఎక్కడ గవర్నమెంటు పట్టాలు ఇచ్చి, ఐడెంటిఫై చేశారో అక్కడ ఈ స్కీము టేకప్ చేయవచ్చు. ఎక్కడ స్లమ్సుని ఐడెంటిఫై చేసి, టేకప్ చేస్తున్నామో అక్కడ అందరూ కోఆపరేట్ చేయాల్సివుంటుంది.

జీవన్‌రెడ్డి గారడిగారు, ఇండివిడ్యువల్ హౌసెస్ కట్టాలని. పట్టణాలలో స్లమ్సు ఉన్నచోట్ల, స్థలాలు తక్కువగా ఉన్నపుడు అక్కడ రోడ్సు, తదితర ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కల్పించాలంటే ఇబ్బంది అవుతుంది. స్థలం తక్కువగా వుంటే ఫ్లాట్సు, అపార్టుమెంట్సులాగా చేయాల్సి వుంటుంది. అప్పుడు బెనిఫిషరీస్ రీడెవలప్‌మెంటుకి ఒప్పుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ కడితే ఒక పద్ధతంటూ లేకుండా పోతుంది. కనీస సౌకర్యాలు కల్పించడానికి కూడా ఇబ్బందవుతుంది. రీడెవలప్‌మెంటు కింద యాక్టివిటీస్‌కి బెనిఫిషరీస్ అందరూ ఒక యూనిట్‌గా రావాలి. గౌరవ సభ్యులు తెలియజేసినట్లు ఈ స్కీము కింద ల్యాండు

లేనపుడు, ఎక్కడైతే మురికికాల్వలలో నివసిస్తున్నారో అటువంటిచోట్ల సాధ్యం కాదు. అక్కడ ల్యాండు ఎక్వయిర్ చేయాలి. వాళ్లను వేరే చోటకు తరలించి రీఎలాట్ చేయాలి. అప్పుడే ఈస్కీం టేకప్ చేయాలి. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్‌యోజన కింద ల్యాండు ఎక్వయిర్ చేయడానికి ప్రొవిజన్ లేదు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషను వారు ల్యాండు పర్చేజ్ చేసి ఇస్తే గైడ్‌లైన్సు ప్రకారం చేయవచ్చు. హైదరాబాదులో స్లమ్సు ఉన్న చోట ల్యాండు లేనపుడు, కాల్వలు, మురికికాల్వల పైన నివసిస్తున్న చోట, కుకట్‌పల్లి వంటి చోట్ల చేయాల్సి ఉంది. పట్టణాలలో అన్ని చోట్లా ఇటువంటి ల్యాండ్సు లేవు. ల్యాండు ఎక్వయిర్ చేసి స్కీము అమలు చేయాలంటే, సమస్యలున్నాయి.

ఇళ్ల విషయంలో ఎక్కువ సబ్సిడీ వస్తుంది. ప్రధానమంత్రి గారు వచ్చినపుడు ముఖ్యమంత్రి గారు కోరితే 50 వేల ఇళ్లు ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో అంటారని గౌరవ సభ్యులు అంటున్నారు. అలా ఏ మాత్రం కాదు. మనకు వచ్చిన ఈ స్కీమును త్వరగా ప్రారంభించాలని హైదరాబాదుని తీసుకున్నాం. ఇంకా తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ వంటి చాలా చోట్ల ప్రపోజల్సు తీసుకున్నాం. తిరుపతి ప్రాముఖ్యత కలిగిన పట్టణం అని అక్కడ ఈ స్కీమును పెట్టడం జరిగింది. ఎక్కడా స్లమ్సు లేని పట్టణాలుగా తీర్చిదిద్దాలనే ప్రపోజల్సు పెట్టాము. మొదటగా ఎక్కువ స్లమ్సు ఉన్న చోట్ల తీసుకురావాలని హైదరాబాదులో తీసుకున్నాము. ఇక్కడ 50 వేల ఇళ్లు ఎనౌన్సు చేయడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో దీనిని ఉపయోగించుకోవడానికి ప్రపోజల్సు తయారు చేస్తున్నాము.

ఇది కొత్త స్కీము. గైడ్‌లైన్సు ఇంటిమేట్ చేయడానికి, పంపించడానికి కొంత సమయం పడుతుంది. ఎలాట్‌మెంటుకు హైదరాబాదు నుంచి పంపించాము. గౌరవ సభ్యులు చెప్పినట్లు, కలెక్టర్సు ఛైర్‌మెన్‌గా ఉంటారు. మునిసిపల్ కమిషనరు మెంబరుగా, హౌసింగ్ జిఎం కన్వీనరుగా ఉంటారు. స్లమ్సును ఐడెంటిఫై చేసి, బెనిఫిషరీస్‌తో ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి, డిస్ట్రిక్ట్ కమిటీ నుంచి స్టేట్ కమిటీకి ఇవ్వడం జరుగుతుంది. స్టేట్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీ ఛైర్‌మన్‌గా ఉంటారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషను సెక్రటరీ మెంబరుగా; ఎండి, హౌసింగ్ కార్పొరేషను కన్వీనరుగా ఉంటారు. వారు హడ్కోకు పంపిస్తే, తర్వాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపితే అక్కడ శాంక్షనింగ్ కమిటీ ఉంటుంది. అక్కడకు వెళ్లాక వారు శాంక్షను ఇస్తారు. ఈ విధంగా హౌసెస్ ఎలాట్‌మెంట్ అవుతుంది. ప్రాసెస్ ఎక్కువ ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొత్తగా ఈ స్కీము పెట్టింది. దీని ద్వారా ఎక్కువ సంఖ్యలో ఇళ్లు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

కేవలం హైదరాబాదులోనే కాక మిగతా పట్టణాలలో కూడా ఎక్కువ సంఖ్యలో ఇళ్లు తీసుకురావడానికి ప్రపోజల్సు తీసుకువస్తున్నాము. ముందుగా 50 వేల ఇళ్లను ఉపయోగించుకోడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలూ తీసుకురావడం జరుగుతోంది.

ఇండివిడ్యువల్ హౌసెస్ కట్టడానికి ల్యాండ్ వంటి సమస్యలు వస్తాయి. స్కేటర్‌గా కాకుండా ఒక యూనిట్‌గా తీసుకుంటే కనస్ట్రక్షను, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కు ఈజీగా ఉంటుంది. దీనికి జీ ప్లస్ వన్ విధానం తీసుకోవచ్చు. ఈ విధంగా అర్బన్ హౌసింగ్ విధానం కొనసాగుతుంది. ఈ స్కీము వచ్చేక గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఎక్కువ సబ్సిడీ ఇస్తున్నారు. అందువల్ల ఎక్కువ మంది కావాలంటున్నారు. ఎక్కువ మెంబర్సు పేదవాళ్లు. ఎక్కువ మంది ఉన్నందువల్ల ఎక్కువ ఇంప్లిమెంటేషను కావాలి. ఈ విధంగా ఈ కార్యక్రమం ద్వారా వచ్చే అవకాశాన్ని తప్పకుండా ప్రభుత్వ పరం గా అన్ని విధాలుగా ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకోవడం జరుగుతుంది. ఈ స్కీముని ఏ స్టేట్ ఉపయోగించుకుంటే ఆ స్టేట్‌కే అవకాశం ఉంటుంది. త్వరగా టేకప్ చేయడానికి కూడా అవకాశం ఉంటుంది.

డా. కె. లక్ష్మణ్:– అధ్యక్షా, ఈ వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన రాష్ట్రంలో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ గారి ద్వారా రావడం జరిగింది. రాష్ట్రానికి 53 వేలకు ఇన్ ప్రిన్సిపల్ ఒప్పుకున్నాక 5 వేలకు ప్రపోజల్సు పంపితే 4 వేలకు శాంక్షను వచ్చిందని చెబుతున్నారు. 2010 సంవత్సరం వరకూ దేశం మొత్తంగా ఇంప్లిమెంటు చేసే యోజనగా ఇది కొనసాగుతోంది.

హైదరాబాదుకు సంబంధించి దీనికి కాంక్రీట్‌గా ఒక ప్రోగ్రాము ఏదైనా తయారు చేసిందా? 2010 నాటికి స్లమ్‌లెస్ సిటీగా చేయాలంటే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోందో మంత్రి గారు చెప్పాలి. హైదరాబాదు సిటీలో 20 ఏళ్ల కిందట నోటిఫై చేసిన స్లమ్సు 811 ఉండేవి. ఈ రోజు చూస్తే 2000 వరకూ హైదరాబాదులో ఉన్నాయి. గైడ్‌లైన్సు ప్రకారం నోటిఫై చేసిన వాటిలో టేకప్ చేస్తున్నామంటున్నారు. నోటిఫై చేయని మిగతా వాటిని వాటిలో ఇన్‌క్లూడ్ చేస్తారా? స్లమ్సుకు కటాఫ్ డేట్ అని ఒక తేదీని ప్రభుత్వం డిసైడ్ చేసిందా? 1995 వరకూ ఉన్న స్లమ్సుకు ఈ పథకాన్ని వర్తింప జేస్తుందా? 1995కు పూర్వం ఉన్న వాటికి వర్తింప జేస్తామని వాంబే గైడ్‌లైన్సు ఉన్నాయి. ఆ విధంగా కటాఫ్ డేట్ పెట్టుకుందా? 1995 వరకే దీనిని పరిమితం చేస్తున్నదా? గతంలో వరద తాకిడికి దెబ్బ తిన్న 350 ఇళ్లను వాంబే స్కీములో ఇన్‌క్లూడ్ చేసి హౌసింగ్ టేకప్ చేయాలని అనుకున్నారు. దీనికి ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందా?

శ్రీ పి. జగన్మోహనరావు (బొబ్బిలి):– అధ్యక్షా, మంత్రి గారు అర్బన్ హౌసింగ్ ఇంకా కొనసాగుతుందన్నారు. ఇందులో ఇచ్చే సబ్సిడీ తక్కువ. వాంబే స్కీములో ఎక్కువ అన్నారు. ఇందులో 50 : 50 శాతం సబ్సిడీ, లోన్ కాంపొనెంట్ అన్నారు. 50 శాతం హడ్కో నుంచి ఇస్తున్నారు. దీనికి గవర్నమెంటు కౌంటర్ గ్యారంటీ ఉందా? హడ్కో అధికారులతో మాట్లాడితే వారు స్పష్టంగా చెప్పారు అర్బన్ హౌసింగుకు ఇవ్వడం లేదని. హడ్కో నుంచి పెయ్యో రెండువేలో లోనుగా ఇచ్చేవారు.
మ . 1 . 10

అయినప్పుడు భారతప్రభుత్వం నుండి కాని, మన ప్రభుత్వం నుండి కానీ స్పష్టమైన గైడ్‌లైన్స్ నేషనల్ బ్యాంకులకు గాని, ఎవరయినా లోన్ తీసుకున్నప్పుడు ఇది ఖచ్చితంగా అవసరం . దీనికి కనీసం రు 20 వేలు అవుతుంది . మాది బొబ్బిలి మునిసిపాలిటి, మేము కూడా మా ప్రభుత్వం ఉన్నప్పుడు నేను రెవెన్యూ మంత్రిగా వున్నప్పుడు అక్కడ ఒక 1000 వరకు పట్టాలు ఇచ్చాము . స్లమ్ ఏరియాలలో 3, 4 కుటుంబాలు ఒకే ఇంట్లో వుంటే, రిలీఫ్ క్రింద ఇవ్వడం జరిగింది . అర్బన్ హౌసింగ్‌లో 1000 ఇచ్చేవారు . మునిసిపాలిటీలలో గ్రేడింగ్‌ను బట్టి కోటా ఇస్తున్నారా ? తెలియజేయాలి . 15 స్క్వేర్‌మీటర్స్ ఏరియాలో కట్టాలని స్పెసిఫిక్‌గా ఇచ్చారు . రెండవది మీ గైడ్‌లైన్స్ ప్రకారం నోటిఫైడ్ స్లమ్స్, రికగ్నైజ్డు స్లమ్స్, రోడ్‌సైడ్ డ్వెల్లర్స్ సిటీలో ఇండ్లు లేకుండా ఉన్నవాళ్లను తీసుకోవాలని చెప్పారు . ఇది కాక రోడ్ వైడెనింగ్‌లో చాలామందికి ఇండ్లు పోయాయి . చెట్ల క్రింద ఉన్నవారు కూడా ఉన్నారు . ఆ కుటుంబాలకు స్థలం ఇచ్చే ఏర్పాటు ఉందా? ఇది మంత్రిగారు స్పష్టం చేయాలి . మునిసిపాలిటీలలో చాలామంది ఇప్పటికే ఇండ్లు కావాలని అప్లికేషన్ పెట్టి ఉనారు . వారిని దృష్టిలో పెట్టుకుని ఇందులో శాంక్షన్ ఇచ్చే అవకాశం ఉందా ? బ్యాంకు గ్యారంటీతో 50 శాతం సబ్సిడి మీరు ఇస్తే బ్యాంకులు 50 శాతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు . ఇటువంటి వారందరికీ మీరు ఎలా చేస్తారు ? వీటికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ కె సత్యనారాయణ (సంగారెడ్డి): అధ్యక్షా, ఈ కార్యక్రమం ఇంతవరకు మునిసిపాలిటీలతో పాటు సెమి అర్బన్ పంచాయతీలలో కూడా అమలుచేయాలి . గతంలో అర్బన్ హౌసింగ్ ఇచ్చారు . జి ప్లస్ వన్, జి ప్లస్ 3 అంటున్నారు . ఆ రకమైన పరిస్థితి హైదరాబాదు లాంటి మహానగరాలలో అవసరం ఉంటుంది కానీ చిన్న మునిసిపాలిటీలలో, మేజర్ గ్రామపంచాయతీలలో ఈ రకమైన అవకాశం ఉండదు . అందువలన మంత్రిగారు ఈ విషయంలో గైడ్‌లైన్స్ మార్చడానికి

కేంద్రానికి సిఫారసు చేస్తారా ? 15 మీటర్లలో కట్టడం అనేది ఇబ్బందికరంగా ఉంది . కాబట్టి గైడ్‌లైన్స్ మార్చి కాలనీ టైప్‌లో ఇండివిడ్యుయల్ హౌసింగ్‌కు అవకాశం ఇస్తారా ? తెలపాలని కోరుతున్నాను .

శ్రీ జి రామకృష్ణా రెడ్డి ః అధ్యక్షా, ఈ మధ్యకాలంలో హౌసింగ్‌కు సంబంధించి జిల్లాకు 10 మోడరన్ కాలనీలు, ఒక్కొక్క కాలనీకి 40 ఇండ్లు తగ్గకుండా ఇస్తామని హౌసింగ్ మంత్రిగారి దగ్గర నుండి జిల్లా కలక్టర్లకు లేఖ అందింది . దానికనుగుణంగా కొన్ని ప్రతిపాదనలు ఇచ్చాము . దానిని క్యాన్సిల్‌చేసి ఐ ఎ వైగా మార్చినట్లు ఈ మధ్య చెబుతున్నారు . దీనిపై వివరణ ఇవ్వాలి . రెండవది రోడ్ వైడెనింగ్ క్రింద ఇండ్లుపోయినవారికి ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందా లేదా ? రోడ్ వైడెనింగ్ కొరకు అనేక గ్రామాలలో నాబార్డు, వరల్డ్ బ్యాంకు ల ద్వారా వేసిన రోడ్ల సందర్భంగా ఇండ్లు పోయినవారికి ఐ ఎవై గానీ మరొక కార్యక్రమం ద్వారా గానీ తీసుకుంటారా ? మా వద్ద రూరల్ హౌసింగ్ ప్రోగ్రాంకు కట్టే ఇండ్లకు సంబంధించి అక్కడ కోతులు విపరీతంగా ఉండి ఇబ్బంది కలుగజేస్తుననందున గోడలు వేయకుండా షీట్స్ వేస్తున్నారు . అందువలన బిల్స్ ఇవ్వడంలేదు . కాబట్టి బిల్స్ ఇప్పించేదానికి చర్యలు తీసుకుంటారా ?

**డా జి కుతూహలమ్మ (వేపంజేరి)ః అధ్యక్షా, వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజన పథకం క్రింద రాష్ట్రానికి 53 వేల ఇండ్లు మంజూరయ్యాయని తెలుస్తున్నది . అందులో హైదరాబాదు నగరానికి 4 వేల ఇండ్లు ఇచ్చారని చెబుతున్నారు . మిగతా ఇండ్ల కేటాయింపు జరిగేప్పుడు ప్రత్యేకించి మహిళలకు కేటాయిస్తారా? రాష్ట్రంలో ఏది తీసుకున్నా ఆడపడుచులకు అగ్రతాంబూలం అంటున్నారు . 4 వేల పైన ప్రాంతాలలో హైద్రాబాదులో నిర్మించే నిర్మాణాలలో మహిళలకు ఎంత శాతం కేటాయిస్తున్నారు తెలపాలి . అదేవిధంగా మమ్ములను చాలామంది అడుగుతున్నారు . రాజ్యాంగబద్ధంగా స్థానికసంస్థలలో చాలామంది మహిళలు మండల ప్రెసెడెంట్లుగానూ, సర్పంచ్‌లుగా, జడ్‌పిటిసి సభ్యులుగా వచ్చివున్నారు . వారిలో చాలామంది పేదవర్గాలకు చెందినవారు ఉన్నారు . పట్టణప్రాంతాలలో కౌన్సిలర్స్ ఉన్నారు . వారికి ఇండ్లు లేవని చెబుతున్నారు . ఇందులో వారికి కూడా కేటాయింపు చేసేదానికి అవకాశం కలిగిస్తారా ?

శ్రీ టి జీవన్ రెడ్డి ః అధ్యక్షా, వి ఎ ఎ వై కార్యక్రమం రాష్ట్రంలో ఎంతవరకు అమలవుతోంది . దీనికి అర్బన్ హౌసింగ్ స్కీముకు ఎటువంటి సంబంధం లేదనీ, అది యధావిధంగా కొనసాగుతుందని అన్నారు . గడచిన 5 సంవత్సరాలలో రాష్ట్ర అర్బన్ హౌసింగ్ స్కీము క్రింద మీరు మంజూరుచేసిన ఇండ్లు ఎన్ని ? దయచేసి ఆ వివరాలు చెప్పాలి . ఈ జి ప్లస్ వన్, జి ప్లస్ త్రీ విషయం బెనిఫిరీస్‌కే నిర్ణయం వదిలివేయండి . ఒకవేళ మీరు అన్నట్లుగా మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది . ఫ్లాట్ సిస్టం ప్రిఫర్ చేస్తానంటే చేయనివ్వండి . 2001 -2002 కు సంబంధించి 4 వేల ఇండ్లు మంజూరయ్యాయనీ, ఈ కార్యక్రమం ఇంకా ప్రారంభం కాలేదని మీరు అంటున్నారు . ఇప్పుడు మనం మార్చి నెలకు చేరుతున్నాము . ఇది గడిచిపోతే ఫైనాన్షియల్ సంవత్సరం గడిచిపోతుంది . ఈ కార్యక్రమం ఇంకా ప్రారంభం కాలేదని అంటున్నారు కాబట్టి వెంటనే అమలుచేయడానికి చర్యలు తీసుకుంటారా ? ఈ కార్యక్రమం పూర్తిగా పంచాయతీలకు పరిమితం చేయకుండా పట్టణాలలో నిరుపేదలు ఇండ్లు లేనివారు పేదవారు అందరికీ వర్తించేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను .

శ్రీమతి పి . వరలక్ష్మిః అధ్యక్షా, వి ఎ ఎ వై చాలా మంచి కార్యక్రమం . ఇంతకుముందు హరిబాబు గారు చెప్పారు . విశాఖలో స్లమ్స్, రైల్వేస్థలాల్లో ఉన్న స్లమ్స్ చాలా ఉన్నాయి . వాటి గురించి ప్రభుత్వం 1340 మందికి హౌసింగుస్కీము శాంక్షన్ చేయడం జరిగింది . కాని ఇవి ఇప్పటివరకు గ్రౌండ్ కాలేదు . వాటిని ఈ స్కీ్కము క్రిందకు కన్వర్ట్ చేస్తారా ? ఇది ఎంతవరకు వస్తుందో తెలపాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

---

** As asterisk before the nmae indicates conformation by the Member

శ్రీ జె రత్నాకర రావు : అధ్యక్షా, మా కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలంలో గత 7 సంవత్సరాల నుండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు . కనీసం ఈ స్కీము క్రింద అయినా ఇస్తారా ? మునిసిపాలిటీ కమిటీలు అన్నారు . దానికి కలక్టరు ఛైర్మన్ అన్నారు . ఇక్కడ కూడా శాసనసభ్యుల పేరు ప్రస్తావనకు తేలేదు . మునిసిపాలిటీలలో మాకు వోట్లు వేశారు . మంత్రిగారు ఎంఎల్ఏ అయిన తరువాతనే మంత్రి అయ్యారు కాబట్టి ఎంఎల్ఏలను మర్చిపోవద్దు .ఫ్లాట్ సిస్టంగానీ, ఇండివిడ్యుయల్ సిస్టంగానీ, ఆ నిర్ణయం లబ్ధిదారులకు వదిలిపెట్టమనండి . ల్యాండ్ ఎక్విజిషన్ కమిటీ నుండి కూడా బెనిఫిషరీస్‌కు ఇస్తే వారు స్వంత ఇండ్లు కట్టుకునే అవకాశం ఉంది .

మ.1.20

లాండ్ అక్విజిషన్ లేకపోతే ఇళ్లే కట్టుకోరు, ఈ స్కీమే నడవదు. అందుకని ముందుగా లాండ్ అక్విజిషన్ వుండాలి. భూమి లేకుండా ఇళ్లు కట్టుకునే ప్రశ్న ఎక్కడ వస్తుంది? దీనిపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN (Khammam): Speaker Sir, I understand that under this Scheme, 17,000 houses have been sanctioned. I would like to know as to what is the basis for sanctions because in Khammam town, Grade-I Municipality not even a single exercise was done. And moreover, as per the Statutory Regulations, 10% should be reserved for minorities. Let the Hon'ble clarify on the above points.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి (ప్రొద్దుటూరు): స్పీకర్ సర్, మునిసిపాలిటీలలో 170 చ.అ. ప్లింత్ ఏరియా వుండాలని, మొత్తం 210 అడుగుల విస్తీర్ణం వుండాలని చెబుతున్నారు. అయితే చాలా మునిసిపాలిటీలలో ఈ స్కీమ్ వర్తించే అవకాశం లేదు. స్లమ్ ఏరియాలలో, గైడ్ లైన్స్ ప్రకారం, కావలసినంత స్థలం వుండదు. అక్కడ చాలా మందికి ఇళ్లు మంజూరు అయినప్పటికీ, స్లమ్ ఏరియాలలో ఈ విధంగా కట్టుకోడానికి వీలుండదు. ఈ కండిషన్స్‌ను సడలిస్తే తప్ప మునిసిపాలిటీలలో ఇంప్లిమెంట్ చేయలేము. ఎందుకంటే ఈ గైడ్‌లైన్స్ ప్రకారం 170 చ.అ. ప్లింత్ ఏరియా వుండాలని, 40 చ.అ. సర్క్యులేషన్ స్పేస్ వుండాలని అన్నారు.

స్లమ్ ఏరియాలలో నివసించేవారు చిన్న చిన్న గుడిసెలలో వుంటారు. ఈ గైడ్‌లైన్స్‌ను కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి సడలించాలి. లేకపోతే ఇంప్లిమెంటేషన్‌కు అవకాశమే లేదు. గత సంవత్సరం అర్బన్ హౌజింగ్ శాంక్షన్ చేయలేదు. పోయిన బడ్జెట్‌లో ఎలాట్ అయితే చేసాము. కాని గవర్నమెంట్ శాంక్షన్ చేయలేదు. ఈ సంవత్సరంలో అర్బన్ హౌజెస్ ఇవ్వడానికి అవకాశం వుంది. ఒక సంవత్సరం, అంటే పోయిన సంవత్సరం ఆల్‌రెడీ ముంచేసారు. ఇంతవరకూ లేదు. ఈ సంవత్సరమైనా అర్బన్ హౌజింగ్ ఇస్తున్నారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలని తమద్వారా కోరుతున్నాను.

డా. ఎం.తిప్పేస్వామి : అధ్యక్షా, చిత్తూరు జిల్లా పలమనేరులో పోయిన సంవత్సరం అర్బన్ హౌజింగ్ క్రింద 1000 ఇళ్లు శాంక్షన్ అయ్యాయి. అవి మళ్లీ క్యాన్సిల్ అయ్యాయి. ఇప్పటికి పలమనేరు జనాభా 60,000 దాటింది. కాని ఇప్పటిదాకా అది మునిసిపాలిటీ కాలేదు. ఆ ఫైల్ మంత్రిగారి దగ్గర పెండింగ్‌లో వుంది. దానిని క్లియర్ చేసి ఈ స్కీమ్ క్రింద పలమనేరును ఇన్‌క్లూడ్ చేయమని, పలమనేరులోని బీద వారికి ఇళ్లు శాంక్షన్ చేయమని కోరుతున్నాను.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ (పాలకొల్లు): అధ్యక్షా, మునిసిపల్ ఏరియాలో కొత్తగా పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్లు ఇస్తున్నాము. స్లమ్ ఏరియాలలోఈ మధ్యన పట్టాలు ఇచ్చినవి సుమారు 2,000 వరకు వున్నాయి. అలా కాకుండా, లోకల్‌గా సొంత స్థలాలలో ఇళ్లు వున్న వారు కూడా అప్లికేషన్స్ పెట్టుకోవడం జరిగింది. వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.రామ సుబ్బారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు జగన్మోహన్ రావు గారు మాట్లాడుతూ, సబ్సిడీ ఎక్కువ ఇస్తున్నారు కాబట్టి బెనిఫిషియరీలకు లోన్ కంపోనెంట్ క్రింద ఏమైనా తీసుకోవచ్చా అన్నారు. బెనిఫిషియరీస్ లోన్ కంపోనెంట్ క్రింద గవర్నమెంట్ నుంచి కాని, హడ్కో నుంచి కాని, బ్యాంకుల నుంచి కాని, ఏ విధంగానైనా లోన్ తీసుకునే ప్రొవిజన్స్ పెట్టడం జరిగింది. అందుచేత ఏ విధంగానైనా తీసుకోవచ్చు. బెనిఫిషియరీలు ముందుకు వస్తే, ఆ విధంగా కన్‌సిడర్ చేయవచ్చు. అదే విధంగా 15 స్క్వేర్ మీటర్లకు తక్కువ లేకుండా వుండాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. మనం 210 స్క్వేర్ ఫీట్ వుండే విధంగా ఈ ప్లాన్స్‌లో డిజైన్ చేయడం జరిగింది.

170 స్క్వేర్ ఫీట్ ప్లింత్ ఏరియా. అందులో 40 శాతం సర్క్యులేషన్ ఏరియాగా పెట్టడం జరిగింది. కన్‌స్ట్రక్షన్ కాస్ట్, సబ్సిడీ ప్లస్ యూనిట్ కాస్ట్‌నుబట్టి దానిని డిజైన్ చేయడం జరిగింది. జీవన్ రెడ్డిగారు బెనిఫిషియరీలకు అనుకూలంగా వుండే విధంగా కట్టమని చెప్పారు. బెనిఫిషియరీలను సంప్రతించి, వారి సౌకర్యాలకు అనుగుణంగా చేసే విధంగా వుంది కనుక వారిని కూడా సంప్రతించి చేయడం జరుగుతుంది. వీలైనంతవరకు వారికి అనుకూలంగా వుండే విధంగా చేయడం జరుగుతుంది.

వరదరాజుల రెడ్డి గారు మాట్లాడుతూ మునిసిపాలిటీలలో, స్లమ్స్‌లో వుండే సమస్యలను గురించి చెప్పారు. 170 అడుగుల ప్లాట్ ఏరియాలో కామన్ ఏరియా 40 స్క్వేర్ ఫీట్ వుండే విధంగా పెట్టడం జరిగింది. లాండ్ ఎక్కడైతే తక్కువ వుంటుందో, అంటే ముఖ్యంగా స్లమ్స్‌లో వుండే వారికి ఫ్లాట్స్ టైప్‌లో ఇస్తున్నాము. జి ప్లస్ 1, జి ప్లస్ 3 లో చేస్తున్నాము కాబట్టి లాండ్ తక్కువ వున్నా, ఆ విధంగా కన్‌స్ట్రక్షన్ చేసి డవలప్ చేయవచ్చు.

అదే విధంగా అర్బన్ ఏరియాలలో ఎన్‌క్రోచ్‌మెంట్స్ అంటున్నారు. యాక్చువల్‌గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఐడెంటిఫై చేయబడిన స్లమ్స్‌లో వుండే వారికి ఇంప్లిమెంట్ చేయమని ఉత్తర్వులు వచ్చాయి. ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కు వేరే పథకం వుంది, ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు దానికి ప్రిఫరెన్స్ ఇచ్చి కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

అదే విధంగా మరి కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కమిటీ ఏదేదో చెబుతోందని అంటున్నారు. ఈ కమిటీలో స్థానికంగా మునిసిపాలిటీలలో వుండే గ్రూప్స్ వున్నాయి, నైబర్‌హుడ్ గ్రూప్స్ కాని, నైబర్‌హుడ్ కమిటీలు కాని అదే విధంగా కమ్యూనిటీ డవలప్‌మెంట్ సొసైటీలు కాని వున్నాయి. లోకల్‌గా ఎలక్ట్ అయిన వారిని సంప్రతించి చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి గైడ్‌లైన్స్ రావడం జరిగింది. కమిటీలలో జిల్లా కలెక్టర్, జనరల్ మేనేజర్ కూడా వుంటారు. అలాగే అర్బన్‌లో టేకప్ చేసారు, దీనిని కన్‌వర్ట్ చేస్తారా అని అడుగుతున్నారు, దానిని పరిశీలిస్తాము.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

యాక్చువల్‌గా ఈ స్కీమ్‌లో లోకల్ ఎలక్టెడ్ రిప్రజంటేటివ్స్‌ను సంప్రతించి చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెప్పడం జరిగింది. ఆ విధంగా మునిసిపాలిటీ పరిధిలో వుండే వారిని పెట్టడం జరిగింది. వారిని సంప్రతించి చేయడం జరుగుతుంది.

(ప్రతిపక్ష సభ్యులచే తిరిగి అంతరాయం)

అధ్యక్షా, గౌరవ సభ్యులు అడుగుతున్నదానికి ఇంతకు ముందే చెప్పాను, స్థానికంగా ఎలక్ట్ అయిన వారిని సంప్రతించి చేయడం జరుగుతుంది. వారు ఎం.ఎల్.ఎ.ల గురించి అడుగుతున్నారు. మునిసిపాలిటీ పరిధిలో వుండే కమిటీలను, లోకల్‌గా

ఎలక్ట్ అయిన వారిని సంప్రతించి చేయమని  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి నుంచి ఆదేశాలు వచ్చాయి.  ఆ విధంగా వారి ద్వారానే బెనిఫిషియరీలను సెలక్ట్ చేయాలి.

డా.  కె.లక్ష్మణ్ :  అధ్యక్షా, మేము అడిగిన వాటికి ఒక్కదానికీ సమాధానం చెప్పలేదు మంత్రిగారు.

శ్రీ పి.రామ సుబ్బారెడ్డి :  అధ్యక్షా, లోకల్‌గా ఎలక్ట్ అయిన లీడర్స్‌ను కన్‌సల్ట్ చేయమని వుంది.  కాబట్టి ఆ విధంగా ఈ స్కీమ్‌ను ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకోవడానికి ప్రయత్నిద్దాము.  గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో వుంచుకుని, ఈ స్కీమ్‌ను ఎక్కువ సంఖ్యలో తీసుకోవడం జరుగుతుంది.

డా.  కె.లక్ష్మణ్ :  అధ్యక్షా, మేము అడిగిన దానికి దేనికీ జవాబు లేదు.

(అంతరాయం)

మ.1.30

శ్రీ కె. విజయరామారావు:  గైడ్‌లైన్స్ ప్రకారంగా మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు.  లోకల్ కమిటీస్, ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌అని అన్నారు. ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఇంక్లూడ్స్ ఎంఎల్ఏస్.

డా.కె. లక్ష్మణ్:  మేము నాలుగు ప్రశ్నలు అడిగాము.  ఒక్కటేమో హైదరాబాద్ నోటిఫైడ్ స్లమ్స్ గురించి అడిగాము.  దాని గురించి చెప్పలేదు. ఫ్లడ్ ఎఫెక్టెడ్ విక్టిమ్స్‌గురించి అడిగాను, దాని గురించి చెప్పలేదు.  అసలేమీ చెప్పలేదు.  టోటల్ అవాయిడ్ చేశారు.  వారు అసలు నోట్ చేసుకున్నారా, లేదా?

శ్రీ  పి. రామసుబ్బారెడ్డి:  ఫ్లడ్‌లో ఎఫెక్ట్ అయిన వారికి , నాలా మీద ఉన్న వారి గురించి అడుగుతున్నారు.  వారినీ టేకప్ చేయడం జరిగింది.  వారికి ల్యాండ్ లేకపోతే కుకట్‌పల్లిలో తీసుకొనే ప్రతిపాదన ఉంది. ఫ్లడ్‌లో నాలాలో ఎఫెక్ట్ అయిన వారిని తీసుకోవడం జరుగుతుంది.

డా.కె. లక్ష్మణ్:  అన్‌నోటిఫైడ్ స్లమ్స్ గురించి చెప్పమనండి.  దానికి ఏదయినా కటాఫ్ డేట్ ఉందా?  దాని గురించి వారు చెప్పలేదు.  స్లమ్స్ ఐడెంటిఫై చేయడానికి హైదరాబాదులో ఇప్పటికి 811 స్లమ్స్ నోటిఫైడ్ ఉన్నాయి.  కాని ఈనాడు 2,000లకు పైగా ఉన్నాయి.  నోటిఫైడ్ స్లమ్స్ కోసం కటాఫ్ డేట్ ఉందా?  అన్ నోటిఫైడ్ స్లమ్స్‌ని పరిగణనలోకి తీసుకుంటున్నారా, లేదా?

శ్రీ పి . రామసుబ్బారెడ్డి:  కటాఫ్ డేట్ గురించి ముందే చెప్పాను.  1995 వరకూ కటాఫ్ డేట్ ఇచ్చారు.  ఆ డేట్‌లో మిగతా స్లమ్స్‌ని తీసుకోమని చెప్పడం జరిగింది.  మిగతావి ఇవ్వమని చెప్పి క్లారిఫికేషన్ వ్రాసి  గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని అడుగుతాము.  1995 వరకూ తీసుకోమని చెప్పి అడగడం జరిగింది.తరువాత ఫర్‌దర్‌గా ఇంకా ఎక్కువ సంఖ్యలో తీసుకోమని చెప్పడానికి ప్రయత్నం చేద్దాము.  మైనారిటీస్ గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన గైడ్‌లైన్స్ గురించి అందరికి చెప్పాను.  రిజర్వేషన్ క్రింద ఎకనామికలీ బ్యాక్‌వర్డ్ క్రింద  ఇచ్చారు.  కాబట్టి దానిలో మైనారిటీస్‌ని కవర్ చేయవచ్చు.  రిజర్వేషన్‌కి సంబంధించి

ఎస్.సి,ఎస్.టికి 50 శాతం, ఓబిసికి 15 శాతం, అదర్స్‌కి 30 శాతం, పి.హెచ్‌కి 5 శాతం ఉంది. అదర్స్‌లో కవర్ చేయవచ్చు. గైడ్‌లైన్స్‌లో క్లియర్‌గా రిజర్వేషన్ ఉంది. ఆ విధంగా ఇంప్లిమెంట్ చేస్తాము.

శ్రీ శ్రీరాంభద్రయ్య(మహబూబాబాద్)ః అధ్యక్షా, మహబూబాబాద్‌కి అర్బన్ హౌజింగ్ స్కీమ్ క్రింద ఇస్తున్నారు. కానీ ఇప్పుడు వాల్మీకి ఆవాస యోజన క్రింద మా గ్రామం రాదంటున్నారు. మంత్రిగారు క్లారిఫికేషన్ చెప్పాలి. మున్సిపాలిటి కాదు. కానీ అర్బన్ హౌజింగ్ క్రింద ఉంది. మైపాదు పట్టణం అర్బన్ హౌజింగ్ స్కీమ్ క్రింద ఉంది. అర్బన్ హౌజింగ్ ఇస్తున్నారు. కానీ దీని క్రింద రాదంటున్నారు. ఈ స్కీమ్‌లో డోర్నకల్లు, మహబూబాబాద్ ఈ రెండూ రావాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డిః మంత్రిగారు ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ అంటున్నారు. ఇందులో మున్సిపాలిటీలలోవారు, కౌన్సిల్స్, కార్పొరేటర్స్, మేయర్స్, ఛైర్‌పర్సన్స్‌వరకూ వారు పెట్టుకున్నారు. వారుచెప్పిన విధంగా, ఎంఎల్‌ఏలను కన్‌సల్ట్ చేయడం లేదు. నేను కోరేదేమంటే స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమనండి. మున్సిపల్ కౌన్సిల్స్, ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ అంటే ఎంఎల్‌ఏస్, ఎంపిస్ ఉన్నారనేభావం వారికి కల్పించాలి. ఇంతవరకూ వారు ఇచ్చిన స్కీమ్‌లో ఒక్క మున్సిపాలిటీలో కూడా కన్‌సల్ట్ చేయలేదు. కాబట్టి మున్సిపాలిటీలలో ఎంఎల్‌ఏలను ఈ ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌ని ఈ స్కీమ్ క్రింద ఐడెంటిఫై చేయడంలో ఈ ఎంఎల్‌ఏల పేర్లు కూడా రావాలి. మైనారిటీలకు స్పెసిఫిక్‌గా రిజర్వేషన్ కేటాయించకపోతే ఓబిసిలోవి ఈబిసిలో తీసుకుంటామని చెప్పడం సరయినది కాదు. మైనారిటీకి స్పెసిఫిక్‌గా రిజర్వేషన్ కల్పించాలని చెప్పమనండి. ఈ విషయంలో మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ పి. రామసుబ్బారెడ్డిః ఇంతకుముందు గౌరవసభ్యులు శ్రీమతి కుతూహలమ్మగారు మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. దీనిలోఅన్నీ పెట్టారు. ఈ స్కీమ్‌లో అన్నీ కూడా మహిళల పేర్లమీదనే ఇవ్వడం జరుగుతుంది.దీనిలో కటాఫ్ డేట్ గురించి గౌరవసభ్యులకు మొదటే చెప్పాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 1995 వరకూ తీసుకోమని చెప్పారు. మొదటే చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. 1995 వరకూ ఉంది. కాని దాని గైడ్‌లైన్స్ రిల్యాక్స్ చేసి మిగతా స్లమ్స్ రికవర్ చేయడానికి అడుగుతున్నారు. దాని గురించి క్లారిఫికేషన్ అడిగి ప్రయత్నం చేయడం జరుగుతుంది.మిగతా స్లమ్స్ గురించి అడిగారు. నోటిఫైడ్ ఏరియాలో అర్బన్ క్రింద ఉన్నవి ఈ స్కిమ్స్‌కి వర్తించేవిధంగా కావాలన్నారు. దానిలో క్లియర్‌గా మున్సిపాలిటీస్ మాత్రమే టేకప్ చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చింది. ఆ విధంగా చేసే ఆస్కారం దీనిలో లేదు. సెమీ అర్బన్, అర్బన్ నోటి ఫైడ్ ఏరియాస్ ఇందులో లేవు. మున్సిపాలిటీలకు మాత్రమే ఈ స్కీమ్ ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ఇచ్చింది. దాని ప్రకారంగా టేకప్ చేయాలి. ఈ స్కీమ్ లోకల్‌బాడీ మున్సిపాలిటీలలో ఉన్న అందరిని సంప్రదించి చేయడం జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER: The remaining matters posted under Rule 304 are postponed. Now, the House is adjourned to meet again at 8.30 a.m., tomorrow.

**(Then the House adjourned at 1.37 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Thursday, the 28th February, 2002.)**